తెలుగుదేశం పిలుస్తోంది...

రా... కదలి రా..!

# చైతన్యరథం







తెలుగుజాతి ఆత్మగౌరవ పతాకం
పసుపు జెండా నీడన కదంతొక్కిన మహా సమూహం మహానాడు!
కోట్లాది తెలుగు గుండెల కలయిక..
ప్రజాసేవ ధ్యేయంగా సాగే ఒక పవిత్ర యజ్ఞం ఈ మహానాడు!
భూగోళంపై ఏ మూలనున్నా..
డిజిటల్ తరంగాలపై ఒకే వేదికగా ఒక్కటైన చారిత్రక సమ్మేళనం మహానాడు!
ఎన్టీఆర్ ఆశయాల వెలుగులో, చంద్రబాబు దార్శనికతతో,
లోకేష్ నవ స్ఫూర్తితో సాగే అప్రతిహత ప్రయాణం.. మహానాడు!!
కార్యకర్తలే ఈ కోటకు ప్రాకారం.
వారి చెమట చుక్కలే ఈ ప్రగతి రథానికి ఇంధనం.
ఇది కేవలం రాజకీయ సదస్సు కాదు,
జాతి భవితను లిఖించే దిక్సూచి.
ఎన్టీఆర్ శతజయంతి స్మృతులలో
ఆయన చూపిన బాటలో నడవడమే
మనం అర్పించే నిజమైన నివాళి.
కలిసికట్టుగా కదలివచ్చి..
తెలుగుజాతి గళాన్ని విశ్వవ్యాప్తం చేసే సంకల్ప వేదిక ఇది.
తెలుగుతల్లి ముద్దుబిడ్డలంతా ఒకే తాటిపై నిలిచి..
నవశకానికి నాంది పలికే సమయమిది.
మనమే సైన్యం! మనదే ధైర్యం!!
మన మహానాడు.. తెలుగుజాతి గర్వకారణం!!!

బుధవారం 27 మే 2026 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల**

**99.30 శాతం మంది ఉత్తీర్ణత**

**మంత్రి లోకేష్ అభినందనలు**

- వివరాలు 6 లో.

## స్త్రీశక్తి థీమ్‌తో మహానాడు

- పార్టీకి అది ఒక భావోద్వేగం
- ప్రత్యేక పరిస్థితుల్లోనే వర్చువల్ విధానం
- తెలుగువారు ఆసక్తిగా చూసే కార్యక్రమం
- రాష్ట్రాభివృద్ధికి పునరంకితమయ్యేలా నిర్వహిద్దాం
- పార్టీని తిరుగులేని శక్తిగా నిలబెడదాం
- కార్యకర్తల ఎదుగుదలకు క్లస్టర్ విధానం మేలు
- టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు

3

తెలుగువారు ఆసక్తిగా ఎదురుచూసే కార్యక్రమం మహానాడు.. పార్టీకి అది ఒక భావోద్వేగం.. ఇంత పెద్దఎత్తున వర్చువల్ రూపంలో మహానాడు నిర్వహించడం ఇదే తొలిసారి. పార్టీ ఎదుగుదలకు, కార్యకర్తలు నాయకులుగా ఎదగడానికి క్లస్టర్ విధానం ఉపయోగపడుతుంది. ఈసారి 'స్త్రీశక్తి' థీమ్‌తో మహానాడు నిర్వహిస్తున్నామని టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మహానాడు నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక దిశానిర్దేశం చేశారు. ఎన్టీఆర్‌కు ఘన నివాళు లర్పించడంతో పాటు రాష్ట్రాభి వృద్ధికి పునరంకితమయ్యేలా మహానాడును నిర్వహించుకుందా మని పిలుపునిచ్చారు.







# పసుపు పండుగకు వేళాయె!

- స్త్రీ శక్తిని చాటేలా మహానాడు-2026
- 2029 ఎన్నికలకు మహానాడులో రోడ్ మ్యాప్
- కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్న అధినేత చంద్రబాబు
- వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో మహానాడుకు లోకేష్
- ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా హైబ్రిడ్ మహానాడు
- పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కార్యవర్గాలు
- క్లస్టర్లవారీగా వర్చువల్ మహానాడులో పాల్గొననున్న శ్రేణులు
- వివిధ అంశాలపై వీడియోలు ప్రదర్శన...
- క్షేత్రస్థాయి కార్యకర్తలతో సీఎం ఇంట్రాక్షన్
- రెండు రోజుల మహానాడుకు ఏర్పాట్లు పూర్తి

4

పసుపుపండుగ మహానాడుకు సర్వం సిద్ధమైంది. ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో గతానికి భిన్నంగా నిర్వహిస్తున్న హైబ్రిడ్ మహానాడుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో తొలిసారి లోకేష్ పాల్గొనబోతున్నారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులతో పాటు జాతీయ, రాష్ట్ర కార్యవర్గాలకు చెందిన సభ్యులు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఫిజికల్‌గా మహానాడులో పాల్గొంటారు. తొలిరోజు 20 తీర్మానాలు ప్రవేశపెట్టనున్నారు. రాష్ట్రాభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై పార్టీ అధినేత చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

### హైబ్రిడ్ మహానాడు ప్రత్యేకతలు

- పొదుపు చర్యల్లో భాగంగా ప్రత్యేక పరిస్థితుల్లో గతానికి భిన్నంగా వర్చువల్‌గా హైబ్రిడ్ విధానంలో మహానాడు జరగనుంది.
- పార్టీ కేంద్రకార్యాలయం నుంచి క్యాడర్, నాయకులు హైబ్రిడ్ మహానాడును క్లస్టర్ల వారీగా వర్చువల్‌గా వీక్షించనున్నారు.
- లోకేష్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యత లు తీసుకున్న తర్వాత జరుగుతోన్న తొలి మహానాడు.
- తొలిరోజు రాష్ట్ర అభివృద్ధి, వివిధ అంశాలపై 20 తీర్మానాలు ప్రవేశపెట్టనున్నారు.
- స్త్రీ శక్తి థీమ్‌తో నిర్వహిస్తున్న మహానాడులో మహిళా శక్తి చాటేలా ప్రసంగాలు ఉండనున్నాయి.
- తొలిరోజు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్ర మం సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది.

## 'అప్నాపన్' పుస్తకావిష్కరణలో లోకేష్

**ఢిల్లీ సీఎం సహా ప్రముఖుల హాజరు**

**పాల్గొన్న దేవెగౌడ, వెంకయ్యనాయుడు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకు ఉన్న అనుబంధంపై కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ రచించిన "అప్నాపన్: మై ఎక్స్ పీరియెన్సెస్ విత్ నరేంద్ర మోదీ" పుస్తకావిష్కరణ ఢిల్లీలో జరిగింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కార్యక్రమానికి హాజర య్యారు. మాజీ ప్రధాని దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంక య్యనాయుడు, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, పలువురు ప్రము ఖులు పాల్గొన్నారు.

3



# ఫార్మ్ టు హోమ్ విధానం



2

- వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌పై కొత్త వ్యూహం
- దేవరపల్లి మండలం యడవోలు వద్ద కోకో సిటీ
- జూలైలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన
- పులివెందులలో ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ పూర్తికి నిధులు
- కొత్త ఆక్వా కనెక్షన్లకూ విద్యుత్ సబ్సిడీ వర్తింపు
- మత్స్యకారులకు మెకనైజ్డ్ బోట్ల కొనుగోలుకు ఆమోదం
- ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు
- 90 నియోజకవర్గాల్లో రైతుబజార్ల ఏర్పాటుకు చర్యలు
- వ్యవసాయ అనుబంధ రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులు నేరుగా వినియోగ దారుల ఇళ్లకు చేర్చేలా ఫార్మ్ టూ హోమ్ విధానం అమలు చేసేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రత్యేకించి కూరగాయలు, పండ్ల ఉత్పత్తులు నేరుగా వినియోగదారుకు చేర్చేలా ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. తక్కువ వ్యయంతో ఇంటి వద్దకే చేరేలా ఈ కొత్త వ్యూహం ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు.

## 'లేపాక్షి' ఉద్యోగులకు తీపి కబురు



- జీతాల పెంపునకు మంత్రి సవిత పచ్చ జెండా
- మూల వేతనంపై 10 శాతానికిపైగా పెంపు
- అమ్మకాలు పెరిగిన నేపథ్యంలో ఉద్యోగులకు బొనాంజా

9

## తన ప్రెస్ మీట్‌తో రాజకీయ భస్మాసుర హస్తం పెట్టుకున్న జగన్

- జగన్ రాజకీయ పరిస్థితి "కుడితితో పడ్డ ఎలుకలా" ఉంది
- చిన్ననాటి నుంచే అరాచకాలకు అలవాటుపడ్డ వ్యక్తి జగన్
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజం



13




# రాష్ట్రంలో ఫార్మ్ టు హోమ్ విధానం

- వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌పై కొత్త వ్యూహం
- దేవరపల్లి మండలం యడవోలు వద్ద కోకో సిటీ
- జూలైలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన
- పులివెందులలో ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ పూర్తికి నిధుల విడుదల
- కొత్త ఆక్వా కనెక్షన్లకూ విద్యుత్ సబ్సిడీ వర్తింపు
- మత్స్యకారులకు మెకనైజ్డ్ బోట్ల కొనుగోలుకు ఆమోదం
- ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు
- 90 నియోజకవర్గాల్లో రైతుబజార్ల ఏర్పాటుకు చర్యలు
- వ్యవసాయ అనుబంధ రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి(చైతన్యరథం): రైతులు పండించిన ఉత్పత్తులు నేరు గా వినియోగదారుల ఇళ్లకు చేర్చేలా ఫార్మ్ టూ హోమ్ విధానం అమలు చేసేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రత్యేకించి కూరగాయలు, పండ్ల ఉత్పత్తు లు నేరుగా వినియోగదారుకు చేర్చేలా ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సహా తక్కువ వ్యయంతో ఇంటి వద్దకే చేరేలా ఈ కొత్త వ్యూహం ఉపయోగపడుతుందని పేర్కొ న్నారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం వ్యవసాయం, ఇత ర అనుబంధ శాఖలు, ప్రాథమిక రంగంలో 6 మిషన్లపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈసారి రాష్ట్రంపై ఎల్‌నినో చూపుతున్న ప్రభావాలను అంచనా వేస్తూ ప్రాంతాల వారీగా పంట ల సాగు అంచనా జరగాలని, దానికి అనుగుణంగానే చర్యలు ఉండాలని స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాల్లో ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో పీఎండీఎస్- హాఫ్ మూన్ విధానాల్లో సేద్యం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్‌నినో కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల ప్రభావం ఉన్నప్పటికీ రాష్ట్రంలోని రైతులు నష్టపోకుండా పంటలకు కనీస మద్ధతు ధర లభించేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ విషయంలో కేంద్ర సహకారం కూడా తీసుకుని ఏపీలో చేపడుతున్న ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం కల్పించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ సాగుతో విజయవంతమైన రైతుల సేవలు కూడా వినియోగించుకోవాలని సూచించారు. కరవు ప్రాంతాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వేర్వేరు చోట్ల పశువుల దాణా పండించేలా చూడా లన్నారు. వ్యవసాయ యాంత్రీకరణతో పాటు ఆధునికీకరణ చేపట్టే లా చర్యలు తీసుకోవాలన్నారు. భూసార పరీక్షలు చేసి ఏ పంటకు భూములు అనువుగా ఉన్నాయన్నది రైతులకు తెలియచేయాల న్నారు. భూసార పరీక్షలు చేసి వాటి వివరాలను రైతులు పొందేలా ఆన్‌లైన్‌లోనూ అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రకృతి సేద్యం సహా ఎన్‌ఎంఎన్‌ఎఫ్ పథకం అమలు కోసం కేంద్రానికి లేఖలు రాయాలని నిర్దేశించారు. రైతు బజార్లు, ప్రైవేటు మార్కెట్ల లో ప్రకృతి సేద్యం ద్వారా పండిన ఉత్పత్తులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### అరటికి కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం

కృష్ణా, గోదావరి డెల్టా సహా వివిధ ప్రాంతాల్లో పంటలకు సాగునీటిపై దృష్టి పెట్టాలని సూచించారు. పంట తెగుళ్లను నియంత్రించేలా పురుగుమందుల వినియోగం ఏ మేరకు రాష్ట్రం లో తగ్గించగలిగామో అంచనా వేయాలని సీఎం స్పష్టం చేశారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గించి మైక్రో న్యూట్రియంట్లను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. యుద్ధ ప్రభా వం నేపథ్యంలో రసాయన ఎరువుల లభ్యతపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని.. ఈ నేపథ్యంలో ప్రకృతి సేద్యం వైపుగా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. నేచురల్ ఫార్మింగ్‌పై వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రొఫెసర్లు, విద్యార్థులు కూడా క్షేత్రస్థాయికి వెళ్లి అధ్యయనం చేసేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అధికారులకు సీఎం నిర్దేశించారు. వ్యవసాయ యాంత్రీకరణ పై క్లస్టర్ల వారీగా ప్రణాళికలు చేపట్టటంతో పాటు రైతు సాధికార సంస్థ ద్వారా హార్వెస్టర్లు, విత్తన యంత్రాలు, ఇతర పరికరాలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఫార్మర్ యాప్ ద్వారా అన్ని అంశాలనూ ఇంటిగ్రేట్ చేయాలని డ్రోన్లు, ఫార్మింగ్ యం త్రాల వినియోగం మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యాన హబ్‌గా మార్చేందుకు రూ.40 వేల కోట్లతో పూర్వోదయ పథకం అమలులో భాగంగా సాగునీటి ప్రాజెక్టులు, రహదారుల కనెక్టివిటీ, గోదాములు సహా మౌలిక సదుపాయాల నిర్మాణంతో పాటు రూ.60 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులతో అభివృద్ధి చేయనున్నట్టు వివరించారు. తూర్పుగోదా వరి జిల్లా దేవరాపల్లి సమీపంలో యడవోలు వద్ద కోకో సిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించా రు. జూలై నాటికి మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కు శంకుస్థాపన చేయనున్నట్టు వెల్లడించారు. పశు దాణాతో పాటు సైలేజ్‌ను తక్కువ వ్యయానికే అందుబాటులోకి తేవటంతో పాటు తీవ్ర ఉష్ణోగ్రత కారణంగా పౌల్ట్రీలో కోళ్లు చనిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాయలసీమలో అరటికి కోల్డ్ స్టోరేజి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.

### బ్లూ ఎకానమీగా ఆక్వారంగం అభివృద్ధి

పులివెందులలో సెంట్రల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబొరేటరీని పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. దీనికి అవసరమైన రూ.3 కోట్లను తక్షణమే విడుదల చేసి కార్యకలాపాలు ప్రారంభిం చాలని నిర్దేశించారు. ఆక్వా జోన్లలో ఆక్వా సాగు చేసే రైతులకు ఇచ్చే విద్యుత్ సబ్సిడీ అంశంపైనా కీలకమైన ఆదేశాలు జారీ చేశా రు. ప్రస్తుతం ఆక్వా రంగానికి యూనిట్‌కు రూ.1.50 చొప్పున విద్యుత్ విద్యుత్ సబ్సీడి ఇస్తున్నామని అన్నారు. ఇప్పటికే ఇచ్చిన 50 వేల కనెక్షన్లతో పాటు కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకున్న 12,680 ఆక్వా కనెక్షన్లకూ ఈ సబ్సిడీ వర్తింప చేయాలని ఆదేశించారు. ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,100 కోట్ల ఇస్తోందని తెలిపారు. కొత్తగా ఇచ్చే కనెక్షన్లకు కూడా రూ.188 కోట్ల అదనపు సబ్సిడీని ప్రభుత్వం భరిస్తుందని వివరిం చారు. రాష్ట్రంలో సాగవుతున్న 4 లక్షల ఎకరాలు ఆక్వా జోన్ పరిధిలోకి రావాలని స్పష్టం చేశారు. ఆక్వా రంగంలో క్వాలిటీ సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ తీసుకురావాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని నీటి వనరుల్లోనూ చేపల పెంపకం ద్వారా స్థానిక మత్స్యకారుల ఆదాయం పెరిగేలా చూడాలన్నారు. అలా గే సముద్ర తీరంలో మత్స్యకారులకు 200 మెకనైజ్డ్ బోట్లను అందుబాటులోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. దీని కోసం రూ.240కోట్ల మేర వ్యయం అవుతుందని అధికారులు సీఎంకు వివరించారు. బ్లూ ఎకానమీ దిశగా ఆక్వా రంగాన్ని ప్రోత్సహిస్తామని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతు బజార్లను ఆధునికంగా మార్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశా రు. రాష్ట్రంలో 90 నియోజకవర్గాల్లో రైతు బజార్లను ఏర్పాటు చేసేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. డిజి రైతుబజార్ యాప్‌ను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, సీఎస్ సాయిప్రసాద్, వ్యవసాయ, ఉద్యాన, మత్స్యశాఖ, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖల అధికారులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు హాజరయ్యారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక మహానాడు

- కార్యకర్తే అధినేత అని ప్రపంచానికి చాటి చెప్పే మహావేదిక
- స్త్రీశక్తి నినాదంతో నవశకానికి నాంది పలికే మహానాడు
- రెండేళ్ల విజయాలను ప్రజల ముందుంచుతాం
- అభివృద్ధి విఘాత రాజకీయాలను ఎండగడతాం
- పసుపు జెండాతో రాష్ట్రం మొత్తం పండుగ వాతావరణం
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్య రథం): తెలుగు ప్రజలు ఘనంగా చేసుకునే ఆత్మీయ రాజకీయ పండుగ మహానాడు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తే అధినేత అన్న మహోన్నత సిద్ధాంతాన్ని దేశానికి చాటి చెప్పిన చారిత్రాత్మక వేదిక మహానాడు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళల సాధికారతకు అండగా నిలిచిందని, ఈసారి "స్త్రీశక్తి" నినాదంతో మహానాడు నిర్వహించడం గర్వకారణమన్నారు. మహిళా శక్తి, యువశక్తి, రైతు సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో మహానాడు-2026 కొత్త దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు. మహిళలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసిన పార్టీ తెలుగుదేశమేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మహిళల అభ్యున్నతే రాష్ట్రాభివృద్ధికి బలమైన పునాది అని పార్టీ ఎప్పటినుంచో నమ్ముతోందన్నారు. మహానాడు-2026 కేవలం పార్టీ సమావేశం కాదని, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక వేదిక అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో వేగంగా నడిపించే సంకల్పానికి ఇది తొలి మెట్టు



అవుతుందన్నారు. రాష్ట్ర యువతకు భారీగా ఉద్యోగావకాశాలు కల్పించడం, పెట్టుబడులు తీసుకురావడం, పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయడం మహానాడు ప్రధాన ధ్యేయాల్లో ఒకటన్నారు.

కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను మహానాడు వేదికగా ప్రజల ముందుంచుతామని మంత్రి తెలిపారు. అలాగే రాబోయే మూడేళ్లలో రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం అనుసరించే దశ, దిశను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివరిస్తారని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే ప్రభుత్వం పనిచేస్తోందనే స్పష్టమైన సంకేతాన్ని మహానాడు ద్వారా రాష్ట్రానికి అందిస్తామని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు సహా అన్ని వర్గాలకు ప్రభుత్వం ఏం చేయబోతుందనే దానిపై స్పష్టమైన కార్యాచరణను వెల్లడిస్తామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే గొడ్డలి పార్టీ విధ్వంసక రాజకీయాలను మహానాడు వేదికగా ప్రజాక్షేత్రంలో ఎండగడతామని మంత్రి ఘాటుగా విమర్శించారు. అభివృద్ధిని అడ్డుకోవడం, పెట్టుబడులను తరిమేయడం, యువత భవిష్యత్తును చీకటిలో నెట్టడం గత పాలకుల అసలు స్వరూపమని మండిపడ్డారు.


మహానాడు-2026ను మహోత్సవంలా నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు అపార ఉత్సాహంతో సిద్ధమయ్యారని మంత్రి తెలిపారు. ఇప్పటికే గ్రామగ్రామాన పసుపు జెండా రెపరెపలాడుతోందని చెప్పారు. నేడు ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ కేంద్రాలకు వేలాదిగా తరలివచ్చి మహానాడును విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. మహానాడు అంటే కేవలం సభ కాదు... అది తెలుగు జాతి గర్వం... కార్యకర్త ఆత్మవిశ్వాసం... భవిష్యత్ ఆంధ్రప్రదేశ్‌కు బంగారు బాట వేసే మహాసంకల్పం అని మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.




# స్త్రీశక్తి థీమ్‌తో మహానాడు

- పార్టీకి అది ఒక భావోద్వేగం
- తెలుగువారు ఆసక్తిగా చూసే కార్యక్రమం
- రాష్ట్రాభివృద్ధికి పునరంకితమవుదాం
- పార్టీని తిరుగులేని శక్తిగా నిలబెడదాం
- కార్యకర్తలు ఎదుగుదలకు క్లస్టర్ విధానం
- టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): టీడీపీ మహానాడు 2026ను ఈసారి పూర్తిగా వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నామని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. టీడీపీ ఎమ్మెల్యే లు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు, గ్రామ స్థాయి కార్యకర్త లతో మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మహానాడు నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక దిశానిర్దేశం చేశారు. గతంలో కొవిడ్ సమయంలో కూడా డిజిటల్ పద్ధతిలో మహానాడు నిర్వహించామని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మరోసారి వర్చువల్ విధానాన్నే ఎంచుకున్నామని చెప్పారు. ఇంత పెద్దఎత్తున వర్చువల్ రూపంలో మహానాడు నిర్వహించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. తెలుగువారు ఆసక్తిగా ఎదురు చూసే కార్యక్రమం మహానాడు అని, పార్టీకి అది ఒక భావోద్వేగమని పేర్కొన్నారు. మహానాడు ద్వారా పార్టీ ప్రజలకు ఏ సందేశం ఇస్తుందో అన్న ఆసక్తి అందరి లో ఉంటుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1845 క్లస్టర్ల పరిధిలో మహానాడు నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీ ఎదుగుదలకు, కార్యకర్తలు నాయకులుగా ఎదగడానికి క్లస్టర్ విధానం ఉపయో గపడుతుందని వివరించారు. ఈసారి 'స్త్రీశక్తి' థీమ్‌తో మహానాడు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. క్లస్టర్ల వారీగా క్షేత్రస్థాయిలో జరిగే మహానాడులో రాష్ట్రస్థాయి నాయకులు కూడా పాల్గొంటారని తెలిపారు. మహానాడులో సరైన మార్గనిర్దేశం చేసుకుని వాటిని అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధు లు, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న ప్రతిఒక్కరిలో జవాబుదారీ తనం ఉండాలని.. అప్పుడే ప్రజలు విశ్వసిస్తారని అన్నారు. పార్టీ కార్యకర్తలు అన్నివిధాలా సాధికారత సాధించేలా కృషి చేయాలని సూచించారు.



ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించడంతో పాటు రాష్ట్రాభివృద్ధికి పునరంకితమయ్యేలా మహానాడును నిర్వహించుకుందా మని పిలుపునిచ్చారు.








# ఢిల్లీలో 'అప్నాపన్' పుస్తకావిష్కరణలో లోకేష్

**ఢిల్లీ సీఎం సహా ప్రముఖుల హాజరు**

**పాల్గొన్న దేవెగౌడ, వెంకయ్యనాయుడు**

న్యూఢిల్లీ(చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకు ఉన్న అనుబంధంపై కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ రచించిన "అప్నాపన్: మై ఎక్స్‌పీరియెన్సెస్ విత్ నరేంద్ర మోదీ" పుస్తకావిష్కరణ కార్యక్రమంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొ న్నారు. మంగళవారం ఉదయం ఢిల్లీలోని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆవరణలో 'అప్నాపన్' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మాజీ ప్రధాని హెచ్‌డీ దేవగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. 'అప్నాపన్' పుస్తకాన్ని ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, బీజేపీ నాయకు లు, పలువురు సాహితీ ప్రముఖులు పాల్గొన్నారు.











# పసుపు పండుగకు వేళాయె!




- స్త్రీ శక్తిని చాటేలా మహానాడు - 2026
- 2029 ఎన్నికలకు మహానాడులో రోడ్ మ్యాప్
- కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్న అధినేత చంద్రబాబు
- వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో మహానాడుకు లోకేష్
- ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా హైబ్రిడ్ మహానాడు
- పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కార్యవర్గాలు
- క్లస్టర్లవారీగా వర్చువల్ మహానాడులో పాల్గొననున్న శ్రేణులు
- వివిధ అంశాలపై వీడియోలు ప్రదర్శన...
- క్షేత్రస్థాయి కార్యకర్తలతో సీఎం ఇంట్రాక్షన్
- రెండు రోజుల మహానాడుకు ఏర్పాట్లు పూర్తి

అమరావతి (చైతన్య రథం): మహానాడు... ఈ పేరు చెబితేనే తెలుగు ప్రజల్లో, తెలుగుదేశం పార్టీలో ఓ వైబ్రేషన్. తెలుగుదేశం పార్టీ మహానాడును కార్యక్రమంలా కాకుండా... పండుగలా చేస్తుంది. అందుకే ఎన్టీఆర్ హయాం నుంచి మహానాడుకు.. మహానాడు కార్యక్రమాలకు అంతటి ప్రాధాన్యత.. ప్రాముఖ్యత ఏర్పడింది. 44 ఏళ్ల తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఎత్తుపల్లాలు చూసింది. మహానాడులో గతాన్ని ఓసారి నెమరు వేసుకోవడం.. తాజా పరిస్థితులపై చర్చించుకోడం.. భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం అనేది టీడీపీలో అనాదిగా వస్తున్న ఆనవాయితీ. మహానాడు వేదికగా తీసుకున్న నిర్ణయాలు ఇటు పార్టీనే కాకుండా.. రాష్ట్రాన్ని ప్రభావితం చేసిన సందర్భాలు ఉన్నాయి. మహానాడు ఈ స్థాయిలో ప్రభావం చూపుతుంది కాబట్టే... మహానాడులో ఏం చర్చిస్తారు... ఏం మాట్లాడతారు.. ఏయే అంశాలు ప్రస్తావనకు వస్తాయనేది ఇటు సామాన్య వర్గాల్లోనూ... అటు రాజకీయ, పరిపాలనా వర్గాల్లోనూ ఆసక్తి నెలకొంటోంది. ఈ క్రమంలో 2026 మహానాడు బుధ, గురువారాల్లో రెండు రోజులపాటు జరగనుంది. ఈ రెండు రోజుల మహానాడులో 20 తీర్మానాలు చేపట్టనున్నారు. వీటిల్లో 10 ఏపీ, 4 తెలంగాణ, 1 అండమాన్‌కు సంబంధించిన తీర్మానాలు ఉంటాయి. ఇక ఉమ్మడిగా 4 తీర్మానాలతోపాటు... చివరిగా అత్యంత కీలకమైన రాజకీయ తీర్మానం ఉంటుంది.

## చర్చలు... తీర్మానాలు... కార్యాచరణ

రెండు రోజుల మహానాడులో ఏయే అంశాలపై తీర్మానాలు ప్రవేశపెట్టాలనే దానిపై పార్టీలో ఇప్పటికే కసరత్తు జరిగింది. ఈ ఏడాది చేపట్టనున్న మహానాడును స్త్రీ శక్తి థీమ్‌తో నిర్వహించాలని ఇప్పటికే నిర్ణయించుకున్న క్రమంలో మహానాడు వేదికగా జరగబోయే ప్రసంగాలు మహిళ శక్తి కేంద్రీకృతంగా ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. వివిధ అంశాలపై చర్చించడం... తీర్మానాలు చేయడం.. ఆయా అంశాలకు సంబంధించి కార్యాచరణ సిద్ధం చేయడం అనే దిశగా రెండు రోజుల మహానాడు జరగనుంది. ఇదే సమయంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 2 ఏళ్లు పూర్తి కావస్తున్నందున్న.. వచ్చే ఎన్నికలకు రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకునే దిశగా టీడీపీ అధినాయకత్వం మహానాడు వేదికగా దిశా నిర్దేశం చేసే సూచనలున్నాయి. దీంతోపాటు స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులను సమాయత్తం చేయనున్నారు. మహానాడు తొలిరోజున టీడీపీ జాతీయ అధ్యక్షులు సీఎం చంద్రబాబు ఉదయం 9.00 గంటలకు పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్తారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తారు. పార్టీ కోసం ప్రాణాలర్పించిన వారికి నివాళులర్పిస్తారు. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రారంభ ఉపన్యాసంతో కార్యక్రమం ప్రారంభం అవుతుంది. తర్వాత పార్టీ పద్దుల వివరాలను వివరిస్తారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తారు. స్త్రీశక్తి, కార్యకర్తే అధినేత, పేదల సేవలోవంటి అంశాలపై నేతల ప్రసంగిస్తారు. వీటిల్లో భాగంగా వివిధ తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదిస్తారు. సాయంత్రం 6.00 గంటలకు మొదటి రోజు కార్యక్రమం ముగుస్తుంది. ఇక రెండవ రోజు 28న ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని నివాళు లర్పిస్తారు. తెలుగుజాతి విశ్వఖ్యాతి, గతంలో పార్టీ చేసిన పోరాటాలు, అన్నదాతకు అండగా, రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించే సాయం, నా దేశం... నా బాధ్యత, ఆధ్యాత్మికాంధ్ర, మౌలిక సదుపాయల కల్పన, శాంతిభద్రతలు, విధ్వంసం నుంచి వికాసంవైపు ప్రయాణం, సంపద సృష్టి వంటి అంశాలపై చర్చించి.. తీర్మానాలను ఆమోదిస్తారు. ఇక చివరిలో రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెడతారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముగింపు ఉపన్యాసంతో రెండు రోజుల మహానాడు ముగుస్తుంది.

## 2026 మహానాడు ప్రత్యేకతలు

మంత్రి నారా లోకేష్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత జరుగుతోన్న తొలి మహానాడు ఇదే. ఈ నేపథ్యంలో నారా లోకేష్ ఏం ప్రసంగిస్తారు.. ఎలాంటి దిశానిర్దేశం చేస్తారనే ఆసక్తి అందరిలోనూ కన్పిస్తోంది. ఇక గతానికి భిన్నంగా 2026 మహానాడును నిర్వహిస్తున్నారు. ఇటు ఫిజికల్ గా..అటువర్చువల్ పద్ధతిలో మహానాడు జరగనుంది. ముందుగా నెల్లూరులో మహానాడు చేపట్టాలని భావించినా... పశ్చిమాసియా దేశాల్లో యుద్ధం నేపథ్యంలో దేశంలో ఇంధన పొదుపు చర్యలు పాటించాలని ప్రధాని మోదీ పిలుపునివ్వడంతో నెల్లూరులో మహానాడు చేపట్టాలన్న నిర్ణయంలో మార్పు జరిగింది. మోదీ పిలుపునకు మద్దతుగా ఇంధన పొదుపు విధానాలనుపాటిస్తూ మహానాడు నిర్వహించనున్నారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులతోపాటు.. జాతీయ, రాష్ట్ర కార్యావర్గాలకు చెందిన సభ్యులు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఫిజికల్‌గా మహానాడులో పాల్గొంటారు. ఈ కమిటీల్లో లేని మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీకి చెందిన ముఖ్య నేతలంతా వారివారి ప్రాంతాలనుంచి వర్చువల్ పద్ధతిలో మహానాడులో పాల్గొంటారు. వర్చువల్ పద్ధతిలో క్లస్టర్ల వారీగా మహానాడు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. 1,800కు పైగా క్లస్టర్లల్లో భారీ స్క్రీన్లు ఏర్పాటుచేసి అక్కడ కూడా పండుగ వాతావరణంలో మహానాడును నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు.

# క్యాడర్‌లో డబుల్ జోష్

- వేదిక మారినా.. హైబ్రిడ్‌గా రూపాంతరం చెందినా
- కార్యకర్తలు, పార్టీ శ్రేణుల్లో తగ్గని ఉత్సాహం
- నియోజకవర్గాల్లో వర్చువల్‌గా నిర్వహణ
- క్లస్టర్లలో ఎల్ఈడీ స్క్రీన్ల ఏర్పాటు
- మహానాడులో భాగస్వామ్యం కానున్న క్యాడర్

అమరావతి(చైతన్యరథం): పసుపు పండుగ మహానాడు వేదిక మారింది.. పొదుపు చర్యల్లో భాగంగా హైబ్రిడ్ విధానంలో వర్చువల్‌గా నిర్వహించేందుకు పార్టీ అధిష్ఠానం నిర్ణయించింది. నియోజకవర్గ, జిల్లా మినీ మహానాడులు రద్దు చేసింది. అయినా క్యాడర్‌లో ఏ మాత్రం ఉత్సాహం తగ్గలేదు. మహానాడు రూపాంతరం చెంది నా రెట్టించిన ఉత్సాహంతో డబుల్ జోష్‌తో ఉన్నారు. క్లస్టర్ల వారీగా నిర్వహించే మహానాడులో పాల్గొనేందుకు నాదేశం నా బాధ్యతగా పొదుపు మంత్రం పాటిస్తూ సిద్ధమయ్యారు. 27,28 తేదీల్లో నియోజకవర్గాల్లో ప్రత్యక్షంగా వీక్షించేందుకు పార్టీ క్లస్టర్లు వారీగా తిలకిం చేందుకు వీలుగా ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, క్యాడర్‌ను భాగస్వామ్యం చేస్తూ పసుపు పండుగలో మమే కం అయ్యేలా కార్యాచరణ రూపొందించారు. 27, 28 తేదీల్లో పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు తిలకించేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. వేదిక సమీపంలోనే విందు భోజనాలు, అల్పాహారాలు, స్నాక్స్ ఏర్పాట్ల బాధ్యతలను ముఖ్యనేతలకు అప్పగించారు. రెండురోజుల పాటు మహానాడు వేదికలకు హాజరయ్యే పార్టీ శ్రేణులకు ఎక్కడా లోటు పాట్లు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర మహానాడుతో పార్టీ క్యాడర్‌లోనూ, నేతల్లోనూ ఎక్కడ



జోష్ తగ్గకుం డా చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా రాష్ట్ర అధిష్ఠానం పసుపు జెండాలు, టోపీలు, ఇతరత్రా పోస్టర్లు ముద్రించింది. వర్చువల్ మహానాడు పర్యవేక్షణ బాధ్యతలను క్లస్టర్ల వారీగా అప్పగించారు.




## దేశం ఔరా అనేలా.. తెలుగుజాతి మురిసేలా...

# హైబ్రిడ్ మహానాడు!

తెలుగుదేశం పార్టీకి, తెలుగుదేశం కార్యకర్తలకు అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం మహానాడు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగుజాతి మొత్తం కదలివచ్చి మేముసైతం... తెలుగుదేశంకోసం అని నినదించే అరుదైన ఘట్టం మహానాడు. యావత్ దేశమంతా ఔరా అనేలా హైబ్రిడ్ మహానాడుతో డిజిటల్ విప్లవానికి నాంది పలకబోతున్నాం. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుంచి మహానాడును యేటా నిర్వహించడం ఆనవాయితీ. తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు జయంతి పురస్కరించుకుని అత్యంత వైభవంగా తెలుగుదేశం మహానాడు కార్యక్రమాలు నిర్వహించడం, లక్షలాది కార్యకర్తలందరూ ఒకే వేదికగా ఏర్పడి పార్టీ ప్రణాళికల్లో భాగస్వామ్యం కావడం కార్యక్రమం ఉద్దేశం. పార్టీతోపాటు రాష్ట్ర భవిష్యత్తు కోసం తీర్మానాలు చేయడం, చర్చించడం ఈ మహానాడు లక్ష్యం.

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేడు, రేపు నిర్వహణ
- దేశం కోసం.. డిజిటల్ అడుగులు
- క్లస్టర్‌లో కార్యకర్తలు - కేంద్ర కార్యాలయంలో అగ్ర నేతలు
- స్త్రీశక్తి ప్రధాన అంశంగా ఈ యేడాది మహానాడు
- ప్రతిరోజు 6 గంటలపాటు మహానాడు కార్యక్రమాలు

### దేశం కోసం.. డిజిటల్ అడుగులు

పశ్చిమాసియా యుద్ధాల నేపథ్యంలో నెలకొన్ని కొన్ని విపత్కర పరిస్థితుల దృష్ట్యా దేశపౌరులు తమ ఖర్చులను తగ్గించుకోవాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపును తెలుగుదేశం పార్టీ అందుకుంది. ప్రధాని పిలుపునకు ముందు నెల్లూరు వేదికగా మహానాడు కార్యక్రమాన్ని 3 రోజులు నిర్వహించుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్న తెలుగుదేశం..... దేశం యోగక్షేమాలు కోరి ఆ 3 రోజుల కార్యక్రమాలను రద్దు చేసింది. మహానాడు కార్యక్రమాన్ని డిజిటల్ వేదికగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించేందుకు తెలుగుదేశం నడుం బిగించింది. కార్యకర్తలందర్నీ డిజిటల్ వేదికగా మహానాడు కార్యక్రమంలో భాగస్వాములను చేసేందుకు వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. నేటి డిజిటల్ విప్లవంలో తెలుగుదేశం పార్టీ ఈ యేడాది నిర్వహించే హైబ్రిడ్ మహానాడు కార్యక్రమం ఒక పెద్ద విప్లవాత్మక నిర్ణయంగా దేశ చరిత్రలోనే నిలవబోతుంది. తెలుగుదేశం పార్టీని డిజిటల్ యుగంలోకి అనుసంధానం చేయగల అనుభవజ్ఞులు, హార్వర్డ్ యూనివర్శిటీ స్టూడెంట్ మా యువనాయకులు నారా లోకేష్ సరికొత్త శకానికి నాంది పలకబోతున్నారు. సుమారు 2 వేల క్లస్టర్ రీచ్‌తో ఒక ప్రాంతీయ పార్టీగా తెలుగుదేశంపార్టీ రికార్డు సాధించేలా ముందుకు వెళుతోంది.

### క్లస్టర్‌లో కార్యకర్తలు - కేంద్ర కార్యాలయంలో అగ్ర నేతలు

అమరావతిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పరిమిత సంఖ్యలో నేతలతో భౌతికంగా మహానాడు నిర్వహిస్తారు. దానికి అనుసంధానంగా నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో భారీ ఎల్‌ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసి.. పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే మహానాడును అనుసంధానిస్తారు. ఎంపిక చేసిన నియోజకవర్గాల నుంచి పార్టీ కార్యకర్తలతోపాటు నేతలతో మాట్లాడిస్తారు.




సాంకేతికత సాయంతో ప్రతి కార్యకర్తను నేరుగా అనుసంధానించే వినూత్న ప్రయత్నం. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,848 క్లస్టర్ల ద్వారా డిజిటల్ పద్ధతిలో మహానాడు జరగనుంది. పార్టీ అధినేత చంద్రబాబుతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్‌తో వారిని మాట్లాడించడం ద్వారా..... ఒక రకమైన సంతృప్తి ఉండేలా చేస్తారు. మహానాడు హైబ్రిడ్ విధానం ద్వారా చేపట్టడం ద్వారా ఆదా అయిన సొమ్మును పార్టీ అభివృద్ధికి ఖర్చు చేస్తారు. గతం మాదిరిగా వేలాదిమందికి మాత్రమే కాదు.. లక్షలాదిమందికి ఈసారి మహానాడు కనెక్టయ్యే అవకాశం ఉంది. నేరుగా పార్టీ సిద్ధాంతాలపై మరింత చర్చ జరిగేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. అయితే ఇప్పుడు హైబ్రిడ్ మహానాడుపై టీడీపీ కంటే ఇతర రాజకీయ పార్టీల్లోనే ఎక్కువ ఆసక్తి ఉంది.

### స్త్రీశక్తి ప్రధాన అంశంగా ఈ యేడాది మహానాడు

స్త్రీశక్తి ప్రధాన అంశంగా ఈ యేడాది మహానాడు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తోంది. స్త్రీశక్తిలో భాగంగా మహిళా సంక్షేమం కోసం పార్టీ చేసిన కృషి, చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మహానాడు వేదిక బలంగా చర్చించనుంది. హైబ్రిడ్ విధానంనలో మహానాడు జరిగినా క్యాడర్‌లో ఫుల్ జోష్ నింపడం, టెక్నాలజీ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పడం, ప్రజలను అత్యధిక సంఖ్యలో భాగస్వామ్యం చేయడంలో ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతుంది.

మండుటెండలను సైతం లెక్కచేయకుండా తెలుగుదేశం సత్తాను డిజిటల్ వేదికగా నిరూపించడానికి, ప్రపంచ రికార్డులు సాధించే దిశగా మహానాడు అడుగులు వేస్తోంది. కాక్రోచ్ జనతాపార్టీ లాంటి అంశాలపై కూడా మహానాడు చర్చించబోతుంది. ఆరోగ్యకరమైన సోషల్ మీడియా యాక్టివిటీని ప్రోత్సహించే విధంగా మహానాడు చర్చలు ఉండబోతున్నాయి.

### ప్రతిరోజు 6 గంటలపాటు మహానాడు

హైబ్రిడ్ విధానంలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమంలో ప్రతిరోజు 6 గంటలపాటు పార్టీ తీర్మానాలు, రాష్ట్రాభివృద్ధిపై చర్చలు జరగనున్నాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు డిజిటల్ మహానాడు జరగబోతుంది. క్లస్టర్‌లో భారీ ఎల్‌ఈడీ స్క్రీన్లు, ఆన్‌లైన్ ద్వారా కేంద్ర కార్యాలయానికి అనుసంధానమై.... పార్టీ నాయకులు, కార్యకర్తలంతా డిజిటల్ వేదికగా పాల్గొనబోతున్నారు. అన్న ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించేందుకు ప్రతి క్లస్టర్ వేదికవద్ద ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నాం. క్లస్టర్‌వద్ద ఉన్న పార్టీ నాయకులు ఎన్టీఆర్‌కు నివాళి అర్పించడం, మా తెలుగుతల్లికి మల్లెపూదండ పాటతో తెలుగుతల్లిని స్మరించుకుని కార్యక్రమాలు ప్రారంభించబోతున్నాం. టెక్నికల్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు, ఏర్పాట్లు ఇప్పటికే తీసుకున్నాం. ప్రతి క్లస్టర్‌వద్ద ముందస్తు చర్యలతో అప్రమత్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నాం. కార్యకర్తలు ఎవరూ అసౌకర్యానికి గురికాకుండా ఏర్పాట్లలో నాణ్యతా లోపాలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం.

### 10 రోజులుగా కేంద్ర కార్యాలయం నుండి పర్యవేక్షణ

రాష్ట్రవ్యాప్తంగా 1,848 క్లస్టర్లలో నిర్వహిస్తున్న హైబ్రిడ్ మహానాడు ఏర్పాట్లను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పరిశీలిస్తున్నాను. 10 రోజుల నుండి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలోనే ఉంటూ అన్ని క్లస్టర్లలో నాయకులు, కార్యకర్తలను అప్రమత్తం చేస్తున్నాం. ఏర్పాట్లలో పాటించాల్సిన జాగ్రత్తలను ఎప్పటికప్పుడు పార్టీ నేతలకు సూచనలు, సలహాలు ఇస్తున్నాం. ప్రతి క్లస్టర్ పార్టీ కేంద్ర కార్యాలయానికి అనునిత్యం అనుసంధానమై ఉండేలా, ఎక్కడా టెక్నికల్ సమస్యలు తలెత్తకుండా, కార్యకర్తలు నిరాశకు గురికాకుండా చేసేలా అవసరమైన ఏర్పాట్లను కట్టుదిట్టంగా తీసుకునేలా పార్టీ నేతలను అనునిత్యం అప్రమత్తం చేశాం. తెలుగుజాతి గర్వించే పసుపు పండుగకు రాష్ట్రవ్యాప్తంగా సర్వం సిద్ధం. ఈ మహానాడు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులంతా విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.


- పల్లా శ్రీనివాస రావు,
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు







## ఎడ్‌సెట్ ఫలితాల విడుదల

**99.30 శాతం మంది ఉత్తీర్ణత**

**మంత్రి నారా లోకేష్ అభినందనలు**

అమరావతి(చైతన్యరథం): ఎడ్‌సెట్-2026 ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంగళవారం విడుదల చేశారు. 19,880 మంది పరీక్షకు హాజరుకాగా 19,741 (99.30 శాతం) మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఫలితాలను ప్రకటించినందుకు సంతోషంగా ఉంది. ఈ సంవత్సరం అసాధారణమైన రీతిలో 99.30 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు. అర్హత సాధించిన అభ్యర్థులు తమ ఉపాధ్యాయ వృత్తి వైపు అడుగు వేస్తున్నందున హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



## ప్రపంచానికి మహానాడు సంబరాలు

**తెలుగుదేశం జెండా ఎగురవేద్దాం**

**విజయవంతం చేయాలని క్యాడర్‌కు పిలుపు**

అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నిర్వహించే తెలుగుజాతి కీర్తి మహోత్సవం మహానాడు. అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు ఈసారి మహానాడును హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్నారు. "స్త్రీ శక్తి" ప్రధాన అంశంగా జరుగుతున్న మహానాడును "నా తెలుగుదేశం – నా బాధ్యత" అనే భావనతో ప్రతి కార్యకర్త, ప్రతి అభిమాని విజయవంతం చేయాలని పార్టీ పిలుపునిచ్చింది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు తమ ఇంటిపై పార్టీ జెండాను ఎగరేసి.. ఆ జెండాతో సెల్ఫీ తీసుకుని మీ సామాజిక మాధ్యమాల్లో #Mahanadu2026 హ్యాష్‌ట్యాగ్‌తో పంచుకోవాలని సూచించింది. మహానాడు సంబరాలు ముందుగానే ప్రారంభమ య్యాయని ప్రపంచానికి చాటుదామని పిలుపునిచ్చింది.

# మెగా డీఎస్సీపై దుష్ప్రచారం..

## చట్టపరమైన చర్యలకు రంగం సిద్ధం

- నిరాధార ఆరోపణలపై క్రిమినల్ కేసులు
- సంబంధీకులకు పరువు నష్టం నోటీసులు
- బేషరతుగా క్షమాపణ చెప్పకుంటే చర్యలు
- పాఠశాల విద్యాశాఖ తీవ్ర హెచ్చరిక

అమరావతి(చైతన్యరథం): మెగా డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తున్న వైనం ప్రభుత్వ చట్టపరమైన చర్యలకు సిద్ధమైంది. సదరు మీడి యా సంస్థలు, వ్యక్తులపై చర్యలు పరువునష్టం నోటీసులు, క్రిమినల్ కేసులు పెట్టేందుకు పెట్టనున్నట్లు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మెగా డీఎస్సీ-2025' ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 15941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ రికార్డు సమయంలో, పూర్తి నిబద్ధతతో విజయవంతంగా పూర్తయింది. ఈ నియామకాలను అత్యంత పారదర్శకంగా, అత్యాధునిక సాంకేతిక ఆధారిత విధా నంలో చట్టబద్ధమైన నిబంధనలకు లోబడి విద్యాశాఖ పూర్తి చేసింది. ఈ నియామక ప్రక్రియ అంతా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, నోటిఫై చేసిన నియామక నిబంధనలు, రిజర్వేషన్ విధానాలకు అనుగుణంగానే జరిగింది. ప్రతి దశలోనూ పారదర్శ కత చర్యలు, డిజిటల్ భద్రతా వ్యవస్థలు, ఫిర్యాదుల పరిష్కార విధానాలు, జిల్లా స్థాయి ధృవీకరణ వ్యవస్థలను పటిష్టంగా అమలు చేయడం జరిగింది.

అయితే కొన్ని వార్తాపత్రికలు, సోషల్ మీడి యా వేదికలు, కొందరు వ్యక్తులు కావాలనే మెగా డీఎస్సీ-2025పై నిరాధారమైన, తప్పుదారి పట్టించే ప్రచారాన్ని సాగిస్తు న్నారు. ప్రభుత్వ నోటిఫైడ్ రిజర్వేషన్ విధానాలను, ముఖ్యంగా హారిజాంటల్ రిజర్వేషన్ అమలు తీరును కనీసం అర్థం చేసుకో కుండా ప్రశ్నా పత్రాల లీకేజీ జరిగిందని, మెరిట్ జాబితాలు ప్రచు రించలేదని, అక్రమ ఎంపికలు జరిగాయంటూ ఎలాంటి ఆధారా లు లేకుండా అసత్య ఆరోపణలు గుప్పిస్తున్నారు. దీనికి పాఠశాల విద్యాశాఖ ఖండిస్తూ వాస్తవాలను వెల్లడించింది. మెగా డీఎస్సీకి సంబంధించిన పూర్తి మెరిట్ జాబితాలు, ఎంపిక జాబితాలు, ఇతర అన్ని వివరాలు నోటిఫై చేసిన విధానం ప్రకారమే పారదర్శకంగా ప్రచురించబడ్డాయి. మొత్తం ఎంపిక ప్రక్రియ అంతా కేవలం మెరిట్, రిజర్వేషన్ రోస్టర్, అనేక స్థాయుల ధృవీకరణ వ్యవస్థల ఆధారంగా అత్యంత సురక్షితమైన డిజిటల్ విధానంలోనే నిర్వహిం చినట్లు పేర్కొంది. ఇందులో ఎలాంటి అక్రమాలకు తావులేదని వెల్లడించింది. ఈ అబద్ధపు ప్రచారాలతో అభ్యర్థుల్లో అనవసర ఆందోళనలు రేకెత్తించడమే కాకుండా విద్యాశాఖ ప్రతిష్టకు, నియామక ప్రక్రియ విశ్వసనీయతకు భంగం కలిగిస్తున్నాయని పరిగణించిన పాఠశాల విద్యాశాఖ ఇప్పటికే తగిన న్యాయపరమైన చర్యలను ప్రారంభించింది. తప్పుడు ప్రచారం చేసిన సదరు మీడియా సంస్థలు, సోషల్ మీడియా వేదికలు, ఇతర బాధ్యులకు పరువు నష్టం నోటీసులు జారీ, సమాజంలో గందరగోళం సృష్టిం చినందుకు బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు పెట్టనున్నట్లు పేర్కొంది. ప్రజలను, అభ్యర్థులను తప్పుదారి పట్టించేలా నిరాధార ఆరోపణలు చేసిన సదరు మీడియా సంస్థలు, సోషల్ మీడియా వేదికలు, వ్యక్తులు బహిరంగంగా ప్రజలకు, విద్యాశాఖకు బేషరతు గా క్షమాపణ చెప్పాలని విద్యాశాఖ డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వం చేపట్టే అన్ని నియామక ప్రక్రియల్లో పారదర్శకత, నిష్పక్షపాతంగా, ప్రతిభాధారిత ఎంపిక, బాధ్యతాయుత పరిపాలనకు పాఠశాల విద్యాశాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. అభ్యర్థులు ఇలాంటి తప్పుడు వార్తలను నమ్మి ఆందోళన చెందవద్దని కోరింది.

# ఇంటి పండుగలా మహానాడు

- మహానాడుపై సన్నాహక సమావేశంలో మంత్రి నారాయణ
- క్యాంపు కార్యాలయంలో సిటీ పార్టీ నేతలతో సమీక్ష
- వర్చువల్ మహానాడు నిర్వహణ ఏర్పాట్లపై దిశానిర్దేశం
- క్లస్టర్లలో ఇంటి పండుగలా మహానాడు నిర్వహణకు ఆదేశం
- డివిజన్ పరిధిలో ప్రజా సమస్యలపై తీర్మానాలు చేయాలన్న మంత్రి
- మహానాడు ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని మంత్రి సూచన



నెల్లూరు (చైతన్య రథం): భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు ఇంధన పొదుపులో భాగంగా ఈ ఏడాది వర్చువల్‌గా జరగనున్న మహానాడును ఇంటి పండగలా నిర్వహించాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. బుధ, గురువారం రెండురోజుల పాటు నిర్వహించనున్న మహానాడుపై గోమతినగర్ క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. వర్చువల్‌గా తొలిసారి నిర్వహిస్తున్న మహానాడును విజయవంతం చేసేందుకు కృషిచేయాలని సూచించారు. సిటీ నియోజక వర్గంలోని 14 క్లస్టర్లలో మహానాడు ఏర్పాట్లపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ప్రతీచోటా ఎల్ఈడి వాల్స్ ఏర్పాటు చేయాలని, మహానాడులో పాల్గొనే కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. రెండురోజులపాటు పార్టీ పెద్దలు, ముఖ్యనేతలు ఇచ్చే సందేశాలను విని చేసిన అభివృద్ధిని, ఇచ్చిన సంక్షేమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యలపై తీర్మానాలు చేసి ఇస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజాసమస్యలపై చర్చించి అధికారంలో ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతి సందర్భంగా 44 ఏళ్లుగా మహానాడును నిర్వహిస్తున్నామని తెలిపారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌ల అడుగుజాడల్లో నడుస్తూ సంస్థాగతంగా పార్టీని తిరుగులేని శక్తిగా బలోపేతం చేసేందుకు ప్రతీ కార్యకర్తా సైనికుల్లా పని చేయాలని క్యాడర్‌కు సూచించారు. కార్యక్రమంలో మహానాడు నెల్లూరు సిటీ అబ్జర్వర్ గురవారెడ్డి,రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జడ్పిటిసి విజేతారెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, కార్పొరేటర్లు, క్లస్టర్, కో క్లస్టర్ ఇంచార్జీలు, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.




# పసుపుదళం ఆత్మీయవేడుక - మహానాడు

***తెలుగుదేశం మహానాడు పసుపుదళం పండుగ... ఒక చరిత్ర..***

***గొప్పవేడుక... మే 27, 28 తేదీల్లో ఆన్‌లైన్‌లో జరగబోయే తెలుగుదేశం పార్టీ మహానాడు నవశకానికి, యువ నాయకత్వానికి నాంది కాబోతుంది.***

ప్రజలకోసం, ప్రజలతోనే సిద్దాంతంతో 1845 క్రస్టర్లు ద్వారాఆధునిక సాంకేతికతతో తెలుగుదేశం పార్టీని మరింత ప్రజలకు చేరువ చేసేందుకు యువ నాయకుడు టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ఆలోచనలకు కార్యరూపమే హైబ్రిడ్ మహానాడు.

ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా భావించే తెలుగుదేశం పార్టీ ఇంధన పొదుపు సూత్రాన్ని పాటిస్తూ మహానాడు కార్యక్రమాన్ని ఆన్‌లైన్‌లో నిర్వహించడం స్ఫూర్తిదాయకం.

తెలుగుదేశం పార్టీ చరిత్రాత్మక వైభవాన్ని స్మరించుకుంటూ, పార్టీ భవిష్యత్తును మరింత దృఢంగా నిర్మించుకునేందుకు మహానాడు వేదిక కీలకం కానుంది. టీడీపీ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయికైన మహానాడు అభివృద్ధి సంకల్పాలకు నాంది కానుందనడంలో సందేహం లేదు.

"మహానాడు" అనగానే ప్రతి ఒక్క పసుపు సైనికుడి గుండెల్లో ఒక ప్రత్యేకమైన భావోద్వేగం ఉప్పొంగుతుంది. అది కేవలం ఒక సభ కాదు... లక్షలాది మంది తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఒక్కటిగా కలుసుకునే ఆత్మీయ వేదిక. సంవత్సరమంతా పార్టీ కోసం శ్రమించే కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అందరూ ఒకే చోట చేరి తమ అనుబంధాన్ని పంచుకునే మహోత్సవం. దేశం నలుమూలల నుంచే కాదు, విదేశాల్లో ఉన్న పసుపు సైనికులు కూడా ఎంతో ఆతృతగా ఎదురుచూసే అపూర్వమైన సందర్భం "మహానాడు".

మహానాడు అంటే కేవలం సమావేశం కాదు... అది భావోద్వేగాల కలయిక, చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయాలు తీసుకోవడం, ప్రజల శ్రేయస్సుకే పెద్దపీట వేయడం, ఆశయాల ఆవిష్కరణ, పార్టీ పట్ల ప్రేమాభిమానాల ప్రతిబింబం. నాయకుడిని దగ్గరగా చూసే అవకాశం, తోటి కార్యకర్తలతో ఆత్మీయంగా కలిసే క్షణాలు, పార్టీ చరిత్రను గుర్తుచేసుకునే స్ఫూర్తిదాయకమైన వేళలు అందులో దాగి ఉంటాయి.

అయితే దేశ పరిస్థితులు, రాష్ట్ర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రజల ఆరోగ్యం, భద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో దేశ ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపును గౌరవిస్తూ, ప్రజల సంక్షేమమే ఎప్పుడూ ముందుంటుందని నమ్మే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వర్చువల్ మహానాడు నిర్ణయం ఎంతో భారమైన హృదయంతో పసుపు సైనికులు అంగీకరించక తప్పడం లేదు.

వ్యక్తిగత ఆనందాలకంటే ప్రజల ప్రాణాలే ముఖ్యమని భావించే నాయకత్వం మా తెలుగుదేశం పార్టీ సొంతం. మహానాడు ప్రత్యక్షంగా జరగకపోయినా... ప్రతి పసుపు సైనికుడి గుండెల్లో అదే ఉత్సాహం, అదే నిబద్ధత, అదే అభిమానంతో మహానాడు స్ఫూర్తి చిరస్థాయిగా నిలిచిపోతుంది.

## నాడు తెలుగు ప్రజల గౌరవంకోసం ఎన్టీఆర్..

నేడు తెలుగు ప్రజల అభివృద్ధి మా హక్కు - ప్రజల కోసం పనిచేయడమే మా లక్ష్యం అంటూ చంద్రబాబు నాయుడు...

రేపటి తెలుగు రాష్ట్రాల నవశకంకోసం యువతలో దూకుడు తీసుకొచ్చిన ప్రస్తుత యువనాయకుడు నారా లోకేష్‌తో తెలుగు దేశం కీర్తి పతాకం ప్రపంచ వ్యాప్తంగా రెపరెప లాడుతున్న నేపధ్యంలో జరుగుతున్న మహానాడు కోసం తెలుగుదేశం కార్యకర్తలు ఆత్రంగా ఉన్నారు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత ఇప్పటి వరకు జరిగిన 33 మహానాడులు ఒక ఎత్తు అయితే యువనాయకుడు, యువతకు మార్గదర్శి తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు నారా లోకేష్ నేతృత్వంలో జరగబోతున్న మహానాడు మరో ఎత్తు అనే చెప్పాలి.




1983 మే లో ఎన్టీఆర్ సారధ్యంలో జరిగిన తొలి మహానాడు "ఎవర్ గ్రీన్" గా నిలవగా నారా లోకేష్ నాయకత్వంలో జరగనున్న 34వ మహానాడు మరో నూతన అధ్యయానికి నాంది కాబోతున్నది.

తొలి మహానాడుతోనే తెలుగుదేశం పార్టీ జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకుంది. అయితే తెలుగుదేశం పార్టీ తొలి మహానాడు విశేషాలను ఇప్పటికీ ప్రత్యేకంగా చెప్పుకుంటారు. కొత్తతరం వారు ఆ మహానాడు ఎలా జరిగిందో తెలుసుకుని ఆశ్చర్యపోతుంటారు.

## "మహానాడు"గా నామకరణం చేసిన ఎన్టీఆర్ !

టీడీపీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ఎన్టీఆర్ అధికారం చేపట్టారు. ఆ తర్వాత పార్టీ సభను నిర్వహించాలని నిర్ణయించారు. దానికి ఎన్టీఆర్ మహానాడు అని పేరు పెట్టారు. కానీ ఆ పేరు అప్పటి టీడీపీ నేతలకు చాలా విచిత్రంగా అనిపించింది. మహానాడు అంటే సమావేశమా? వేడుకా? బహిరంగ సభా అని చాలా మంది నేతలకు అర్థం కాలేదు. కానీ ఎన్టీఆర్‌ను నేరుగా అడిగే ధైర్యం ఎవరికీ లేదు. అయితే ఏర్పాట్లు ప్రారంభమైన తర్వాత పసుపు పండుగ అని ప్రతివారికి అర్థమైంది.

మహానాడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు సినిమా నటుడు నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా మే 28న తెలుగుదేశం పార్టీ చేసుకునే ఉత్సవం. మహానాడు అనేది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు సంబంధించి ప్రతీ సంవత్సరం జరిగే పార్టీ కార్యక్రమం.

అసలు మహానాడు ఎందుకు వచ్చిందనేది చూస్తే.. చాలా చిత్రమైన వాతావరణం కనిపిస్తుంది. అప్పట్లో అంటే.. 1985లలో రెడ్డి సామాజిక వర్గం రాజకీయంగా పుంజుకునే ప్రయత్నం చేసింది. అప్పటికే కాంగ్రెస్‌కు దన్నుగా ఉన్న రెడ్డి సామాజిక వర్గంలో చీలికలు ఏర్పడి.. కొత్త పార్టీలు పుట్టుకువచ్చాయి.

అలాకాదు.. అందరూ సమైక్యంగా ఉండాలంటూ.. రెడ్డి నాయకులు.. కర్నూలులో భారీ సభ నిర్వహించా రు. ఇది రెండు రోజుల పాటు జరిగింది. అంటే.. ఒక రకంగా.. ఇది రెడ్డి సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ తనవైపు తిప్పుకొనేందుకు జరిగిన సభగా అప్పట్లో ప్రచారం జరిగింది.

ఈ విషయం తెలిసిన ఎన్టీఆర్.. దీనికి పోటీగా.. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో మనం కూడా ఒక సభను ఏర్పాటు చేద్దాం.. అని పార్టీ ముఖ్యనాయకులకు సూచించారు.

ఈ క్రమంలోనే అన్నగారి పుట్టిన రోజు మే 28న ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని భావించారు. అలా.. మహానాడు మొదలైంది.

అయితే.. మహా అనే పేరు రావడం వెనుక కూడా అనేక తర్జన భర్జనలు వచ్చాయి. దీనికి మహా అనే పదం ఎందుకు వాడారనేది కూడా ఆసక్తి దాయకమే. మహా అంటే.. మొత్తం సమీకరణ అనే అర్థం ఉంది. అదేవిధంగా గంభీరంగా ఉన్న పదం కూడా. దీంతో అందరినీ కలుపుకొని పోయే ఏకైక పార్టీ ఇదేనని చెప్పాలన్న ఏకైక లక్ష్యంతో మహా పదాన్ని ఎంచుకున్నారు. ఇక, నాడు అనే పదం కేవలం కొందరు ఇచ్చిన సూచన మేరకు తీసుకున్నారు.

ఇలా మహానాడు(అందరినీ కలుపుకొని పోయే రోజు) అనే అర్థంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఇక ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశం ఒక ప్రభంజనం. ఆయన నోట ప్రతిధ్వనించిన ఆత్మగౌరవ నినాదం ఒక బ్రహ్మాస్త్రం. "నేను తెలుగువాడిని, నాది తెలుగుదేశం పార్టీ" అంటూ ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ తెలుగు వారికి స్వర్ణయుగపు వైభవాన్ని ఇచ్చింది. దేశ రాజకీయాలలో సమూల మార్పులు తెచ్చింది. ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని తెచ్చింది. బడుగులకు అధికారాన్ని ఇచ్చింది. స్త్రీలకు సాధికారతను ఇచ్చింది. దేశంలో జన సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది.

ఎన్టీఆర్ రూపంలో పేదలకు పట్టెడన్నం, కట్టుకోడానికి బట్ట, తలదాచుకోడానికి పక్కా ఇల్లు అందిస్తే... నారాచంద్రబాబు నాయుడు రూపంలో సామాన్యుడి కలలకు రెక్కలు తొడిగి ఆకాశాన్ని అందుకునే అవకాశాలను అందించింది తెలుగుదేశం.

ప్రజలకు ఏం కావాలో సమకూర్చుతూనే... మరోపక్క ప్రజలకు అక్కరలేని ఫ్యాక్షనిజం, మత ఘర్షణలు, రౌడీయిజం, నక్సలిజం వంటి వాటిపై ఉక్కుపాదం మోపి అణిచేసారు చంద్రబాబునాయుడు.

అసాధారణ రాజకీయ ధురంధరుడు - ఆయనే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు.

ఆయన సారధ్యంలో జరుగుతున్న 26వ మహానాడు పెను సంచలనాలకు నాంది కానుంది.

పదిహేనేళ్ళు ముఖ్యమంత్రిగా, మరో పదిహేనేళ్లు ప్రతిపక్షనేతగా పనిచేయడం రాష్ట్ర చరిత్రలో ఇప్పటికీ రికార్డే! ఆయన సాధించిన విజయాల్ని తరచి చూస్తే వాటి వెనుక ఎన్నో త్యాగాలు, అవిశ్రాంత కృషి, క్రమశిక్షణ కనిపిస్తాయి.

అన్నేళ్లు ఒకెత్తు - గడచిన ఐదేళ్లు ఒకెత్తు :సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. కిందపడిన ప్రతిసారీ అంతే ఉత్సాహంతో పోరాటం ప్రారంభించి మళ్లీ గెలిచి చూపించారు.

ఆయనరాజకీయ ప్రస్థానంలో మొదటి నాలుగు దశాబ్దాలు ఒకెత్తు గడచిన ఐదేళ్లు ఒకెత్తు. గతంలో ఎందరో కాకలు తీరిన నాయకులతో కలసి పనిచేశారు. మహామహా యోధుల్ని ఢీకొట్టారు. రాజకీయ పోరాటాలు, గెలుపోటములు ఆయనకు కొత్తకాదు. ఏమాత్రం రాజకీయ పరిపక్వత లేని జగన్ వంటి నాయకుడి ఐదేళ్ల పాలనలో... చంద్రబాబు గతంలో ఎన్నడూ లేనన్ని అవమానాలు, కక్షసాధింపులు ఎదుర్కొన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారుల ఆర్థిక మూలాల్ని, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు జగన్ ఐదేళ్లూ విశ్వప్రయత్నం చేశారు. టీడీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి, అరెస్టు చేయించారు. భౌతిక దాడులు, హింసాకాండ యథేచ్ఛగా సాగాయి. జోగి రమేష్ మందీ మార్బలాన్ని వెంటేసుకుని చంద్రబాబు ఇంటిపైకే దండయాత్రకు వచ్చారు.

డీజీపీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైఎస్సార్సీపీ మూకలు దాడికి తెగబడి, విధ్వంసం సృష్టిస్తే అప్పటి ప్రభుత్వం ఒక్కరిపైనా చర్యలు తీసుకోలేదు. చంద్రబాబు వయసు, రాజకీయ అనుభవానికి కనీస గౌరవం ఇవ్వకుండా వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు వెకిలి మాటలు, వ్యక్తిగత దూషణలతో చెలరేగిపోతుంటే నిరోధించాల్సిన జగన్ వెకిలి నవ్వులతో ప్రోత్సహించినా ఆయన సహించారు. చివరకు అసెంబ్లీలో తన భార్య వ్యక్తిత్వాన్నే కించపరిచేలా వ్యాఖ్యలు చేసేసరికి సహించలేక మళ్లీ ముఖ్యమంత్రిగానే సభలో అడుగుపెడతానని శపథం చేసి బయటకు వచ్చేశారు. ఆయనపై జగన్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి 52 రోజులు జైల్లో పెట్టినా మౌనంగా భరించారు. ఇన్ని అవమానాలు, దాడులు ఎదురైనా చెక్కుచెదరని స్థైర్యంతో పోరాడి ఈ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ మూకల్ని మట్టికరిపించారు. పార్టీ చరిత్రలోనే అనన్య సామాన్యమైన విజయాన్ని నమోదుచేసి మరో 40 ఏళ్లకు సరిపడా పార్టీకి అవసరమైన జవసత్వాల్ని అందజేశారు.

టీడీపీ మహానాడు అంటే.. ఆ పార్టీ నేతలు, కార్యకర్తలకు ఓ ప్రత్యేకమైన అనుభూతి మిగులుతుంది. అధికారంలో ఉన్నా లేకపోయినా... మహానాడును టీడీపీ సంబరంగా నిర్వహిస్తూ ఉంటుంది.

ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా ప్రజల పక్షమైన తెలుగుదేశం పార్టీకి విశ్రాంతి అనేది లేదు. సమసమాజం నిర్మించబడి, పేదరికం లేని ఆనందకరమైన జీవితం ప్రతి తెలుగువాడికి అందించే వరకు జీవనదిలా, నిత్య చైతన్య ప్రవాహంలా చరిత్రను తనలో ఇముడ్చుకుంటూ ముందుకు పోతుంది తెలుగుదేశం. పసుపు అంటే ప్రజలకు శు భాన్ని ఇచ్చేది. పసుపు దళం అంటే ప్రజలకు భరోసా ఇచ్చేది. తెలుగుదేశం అంటే అప్రతిహత శక్తి ప్రసారిణి.

- వాసంశెట్టి సుభాష్
కార్మికశాఖ మంత్రి






చైతన్యరథం

# మహానాడు కాదు...
# మహోత్సవం



తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా నాకు ప్రతి సంవత్సరం ఎదురుచూపులు కలిగించే వేడుక ఏదైనా ఉందంటే అది మహానాడే. పసుపు జెండా కనిపించినా, "జై తెలుగుదేశం" నినాదం వినిపించినా గుండెల్లో ఉప్పొంగే ఆ భావోద్వేగానికి రూపమే మహానాడు. ఇది కేవలం పార్టీ సమావేశం కాదు... కోట్లాది తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక. తెలుగువాడి సత్తాను దేశానికి చాటిన ఉద్యమానికి వార్షికోత్సవం. అందుకే మేము గర్వంగా చెబుతాం...
"మహానాడు కాదు... మహోద్యమం!"

**తె**లుగు జాతి తలెత్తుకుని నిలబడాలని, ఢిల్లీకి తలవంచని రాజకీయ శక్తి ఉండాలని కలగన్న మహా నేత స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ తెలుగుదేశం. రాజకీయాల్లో డబ్బు, వర్గాల ప్రభావం మధ్య సామాన్య కార్యకర్తకు గౌరవం తీసుకొచ్చిన పార్టీ. సంక్షేమాన్ని ప్రభుత్వ ధర్మంగా మార్చిన పార్టీ. అలాంటి పార్టీకి మహానాడు అంటే కేవలం సభ కాదు... ఒక స్ఫూర్తి.

## చరిత్రలో చిరస్థాయిగా విజయవాడ మహానాడు

1982లో తిరుపతిలోని త్యాగరాయ గానసభలో మొదలైన మహానాడు ప్రస్థానం... నేటికి కోట్లాది మంది కార్యకర్తల భావోద్వేగ యాత్రగా మారింది. 1983లో విజయవాడలో జరిగిన మహానాడు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. అప్పటికే అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ... దేశ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతున్న సంకేతాన్ని ఆ మహానాడు ద్వారా ఇచ్చింది. బాబు జగ్జీవన్‌రామ్, చండ్ర రాజేశ్వరరావు వంటి జాతీయ నాయకులు హాజరైన ఆ సభ... తెలుగు జాతి ఆత్మవిశ్వాసాన్ని దేశానికి పరిచయం చేసింది.

మహానాడు వేదికలు మారినా... పార్టీ ఆత్మ మాత్రం ఎప్పటికీ మారలేదు. హైదరాబాద్‌లో అత్యధికంగా 15సార్లు జరిగిన మహానాడు... విజయవాడ, విశాఖ, తిరుపతి, రాజమహేంద్రవరం, వరంగల్, ఒంగోలు, కడప వంటి నగరాల్లో నిర్వహించబడింది. ప్రతి మహానాడుకు ఒక ప్రత్యేకత ఉంది. ప్రతి మహానాడులో పార్టీ సిద్ధాంతాలకు కొత్త దిశ ఉంటుంది. ఎన్టీఆర్ ఏకంగా ఏడు రోజుల పాటు మహానాడు నిర్వహించడం ఇప్పటికీ చర్చనీయాంశమే. గ్రామీణ వాతావరణంలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి... పార్టీ ప్రజల గుండెల్లో ఉందని చాటిచెప్పారు. ఆ మహానాడులు కార్యకర్తలకు రాజకీయ శిక్షణ శిబిరాలుగా మారాయి.

## ఆదర్శంగా డిజిటల్ మహానాడు


కాలం మారింది... సాంకేతికత పెరిగింది... కానీ తెలుగుదేశం పార్టీ కాలానికి తగ్గట్టుగా మారుతూ ముందుకు సాగింది. కరోనా సమయంలో ప్రపంచం మొత్తం ఆగిపోయినప్పుడు... "డిజిటల్ సోషలైజేషన్" అనే ఆలోచనతో మహానాడును ఆన్‌లైన్ వేదికపై నిర్వహించిన దూరదృష్టి నాయకుడు చంద్రబాబునాయుడు. 2020, 2021 డిజిటల్ మహానాడులు ప్రపంచ రాజకీయ పార్టీలకు ఆదర్శంగా నిలిచాయి.

ఇప్పుడు 2026 మహానాడు మరింత ప్రత్యేకం. ఎందుకంటే ఇది నారా లోకేష్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జరుగుతున్న తొలి మహానాడు. ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు... తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నాయకత్వానికి, యువశక్తికి సంకేతం.



## పార్టీకి కొత్త శక్తి లోకేష్ అన్న

లోకేష్ అన్న గురించి ప్రత్యర్థులు ఎన్నో విమర్శలు చేశారు. కానీ గత కొన్నేళ్లలో ఆయన పార్టీ కోసం చేసిన కష్టాన్ని కార్యకర్తలంతా కళ్లారా చూశారు. కష్టకాలంలో పార్టీ కార్యాలయాన్ని వదిలిపెట్టకుండా కార్యకర్తల పక్షాన నిలబడ్డ నాయకుడు లోకేష్ అన్న. యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్రం నలుమూలలా తిరిగి ప్రజల సమస్యలను వినిపించిన నాయకుడు లోకేష్. ప్రతి కార్యకర్త పేరు గుర్తుపెట్టుకుని పలకరించే నాయకుడు లోకేష్ అన్న.



ఇప్పుడు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత జరుగుతున్న ఈ మహానాడు... పార్టీకి కొత్త శక్తిని తీసుకురాబోతోంది. కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపబోతోంది. ముఖ్యంగా యువతను పెద్ద ఎత్తున పార్టీ వైపు ఆకర్షించే వేదికగా నిలవబోతోంది. ఈసారి "స్త్రీశక్తి" ప్రధాన థీమ్‌గా మహానాడు నిర్వహించడం ఎంతో గొప్ప విషయం. మహిళా సాధికారత కోసం తెలుగుదేశం పార్టీ చేసిన కృషి చరిత్రలో నిలిచిపోయింది. మహిళలకు ఆస్తి హక్కులు, డ్వాక్రా సంఘాలు, స్వయం ఉపాధి అవకాశాలు... ఇవన్నీ తెలుగుదేశం పార్టీ ఆలోచనల ఫలితమే. ఇప్పుడు ఆ ఆలోచనలను మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నమే మహానాడు-2026.

మహానాడు అంటే నాయకుల ప్రసంగాలు మాత్రమే కాదు... కార్యకర్తల ఆత్మగౌరవ సభ. ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుడిలా భావిస్తూ కష్టకాలంలో పార్టీ కోసం నిలబడ్డ వారిని వ్యక్తిగతంగా పలకరిస్తూ, వారి బాధలను తనవిగా భావిస్తూ ముందుకు నడిపిస్తున్న నాయకుడు లోకేష్ అన్న. కార్యకర్తతో ఫొటో దిగడమే కాదు... వారి పేర్లు గుర్తుపెట్టుకుని ఆప్యాయంగా మాట్లాడే నాయకుడిగా లోకేష్‌కు కేడర్ గుండెల్లో ప్రత్యేక స్థానం ఉంది.

మొట్టమొదటి మహానాడు ఆహ్వాన పత్రిక


తెలుగుదేశం
ప్రథమ మహాసభలు
1983 మే 26,27,28 తేదీలలో విజయవాడలో
సాంస్కృతిక ప్రదర్శనలు
మే 28 తేది. మహానాడు
బ్రహ్మాండమైన ఊరేగింపు
శాతవాహన నగర్
గొప్ప బహిరంగసభ
తెలుగుదేశం
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ నందమూరి తారక రామారావు
ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయ ప్రార్థన..
ఇట్లు
ఆహ్వాన సంఘం

## ఈసారి హైబ్రిడ్ విధానంలో మహానాడు...

ఈసారి మహానాడు హైబ్రిడ్ విధానంలో నిర్వహించడం కూడా పార్టీ ఆలోచనా శక్తికి నిదర్శనం. మంగళగిరిలో కేంద్రం వేదిక ఉండగా... రాష్ట్రవ్యాప్తంగా వేలాది క్లస్టర్లలో కార్యకర్తలు పాల్గొంటారు. గ్రామ స్థాయి కార్యకర్త కూడా ప్రత్యక్షంగా మహానాడులో భాగం కావడం నిజంగా గొప్ప విషయం. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహానాడు సందడి మొదలైంది. ప్రతి గ్రామంలో పసుపు జెండాలు రెపరెపలాడుతున్నాయి. ప్రతి కార్యకర్త ఇంటిపై టీడీపీ జెండా ఎగురుతోంది. సోషల్ మీడియాలో మహానాడు సందేశాలు మారుమోగుతున్నాయి. ఇది కేవలం ఒక పార్టీ కార్యక్రమం కోసం కనిపించే ఉత్సాహం కాదు... ప్రజలతో మమేకమైన ఉద్యమానికి కనిపించే శక్తి.

## తెలుగు జాతి ఆత్మ గౌరవ ఉద్యమం

ఈ మహానాడు ద్వారా మరోసారి ప్రపంచానికి చెప్పాల్సిన సందేశం ఒక్కటే-తెలుగుదేశం పార్టీ కేవలం రాజకీయ పార్టీ కాదు... ఇది తెలుగు జాతి ఆత్మగౌరవ ఉద్యమం. ఎన్టీఆర్ కల... చంద్రబాబు విజన్... లోకేష్ అన్న నాయకత్వంలో కొత్త తరానికి చేరుతోంది.

ఈరోజు యువతకు రాజకీయాలంటే నమ్మకం తగ్గిన కాలంలో... లోకేష్ వంటి యువ నాయకుడు కార్యకర్తల మధ్య తిరుగుతూ, వారితో మమేకమవుతూ పార్టీని ముందుకు తీసుకెళ్తుండటం ప్రతి తెలుగుదేశం సైనికుడికి గర్వకారణం. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందనే నమ్మకం కార్యకర్తల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

తెలుగుదేశం శ్రేణుల్లారా... సిద్ధంకండి.
మన జెండాను గర్వంగా ఎగరేయండి.
మన సిద్ధాంతాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లండి.
ప్రతి ఇంటిపై టీడీపీ జెండా ఎగరాలి.
ప్రతి హృదయంలో ఎన్టీఆర్ ఆశయం మార్మోగాలి.
ప్రతి యువకుడిలో లోకేష్ అన్న నాయకత్వంపై విశ్వాసం పెరగాలి.
మహానాడు-2026ను చరిత్రలో నిలిచిపోయే మహోత్సవంగా మార్చుదాం.
ఎందుకంటే ఇది కేవలం మహానాడు కాదు...
తెలుగుదేశం మహోద్యమం!

**దుత్తలూరి శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు









## గోదావరి గలగల కాదు...

# కాలుష్యంతో విలవిల

- **రోడ్లుకంటే ముందు గోదావరి శుద్ధి జరగాలి**
- **పారిశ్రామికవేత్తల మాటల్లో నియమాలు... చేతల్లో ఉల్లంఘనలు**
- **ఆంధ్ర పేపర్ మిల్లు సంస్థ నిబంధనలను ఉల్లంఘించింది**
- **కనీసం పన్ను బకాయిలు కూడా చెల్లించలేదు**
- **పర్యావరణ పరిరక్షణలో పారిశ్రామికవేత్తలు బాధ్యతతో ఉండాలి**
- **గోదావరి కాలుష్యం, పుష్కరాల సన్నద్ధతపై సమీక్షలో డిప్యూటీ సీఎం**



రాజమహేంద్రవరం (చైతన్య రథం): 'ఒకప్పుడు గలగలా ప్రవహించిన గోదావరి తల్లి, నేడు పారిశ్రామిక వ్యర్థాల కాలుష్యంతో విలవిలలాడుతోంది. నదిని మురికిగా ఉంచి, భక్తులను పవిత్ర స్నానాలు చేయమనడం ప్రజలను వంచించడమే అవుతుంది. ఇంత కలుషిత నీటిలో స్నానాలు చేస్తే పుణ్యం వస్తుందో లేదో తెలియదు కానీ, జబ్బులు రావడం ఖాయమ'ని ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ మంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. పుష్కరాల కోసం రోడ్లు, రంగులు వేయడంకంటే ముందు గోదావరి నది కాలుష్యాన్ని తగ్గించాలని అధికారులకి స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో గోదావరి నది కాలుష్యం, పుష్కరాల సన్నద్ధతపై జిల్లా అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సమావేశానికి ముందు తూర్పు లంక లాగూన్స్ పరిశీలించారు. అక్కడి నుంచి తిరిగి వస్తూ నల్లా ఛానెల్‌ను మరోసారి పరిశీలించారు. కన్వేయర్ బెల్ట్ మీద మురుగు నీరు శుద్ధి ప్రక్రియ ముందుకు వెళ్లకపోవడం గుర్తించారు. దీనిపై అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమీక్షలో పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... "ఒకవైపు పుణ్య నది గోదావరిలో స్నానం చేస్తే పుణ్యం వస్తుందని భక్తులకు చెబుతూ.. మరోవైపు భారీ స్థాయిలో మురుగు నీటిని నేరుగా నదిలోకి వదలడం అత్యంత హాస్యాస్పదం, దారుణం. రాజమండ్రి నగరం నుంచి ప్రతి రోజూ 75 మిలియన్ లీటర్ల మురుగునీరు వస్తుంటే, అందులో కేవలం 30 మిలియన్ లీటర్లను మాత్రమే శుద్ధి చేస్తున్నారు. మిగిలిన 45 మిలియన్ లీటర్ల మురికినీటిని ఎటువంటి శుద్ధి లేకుండానే నేరుగా గోదావరి నదిలోకి వదిలేస్తున్నారు. గోదావరి తల్లి మన తప్పులన్నింటినీ భరిస్తూ ప్రవహిస్తోంది కాబట్టి సరిపోయింది. కానీ పవిత్రమైన పుష్కర స్నానాలు ఆచరించేందుకు దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులు మురుగు నీటిలో స్నానం చేస్తున్నామనే భావన కలగకూడదు" అని పవన్ వ్యాఖ్యానించారు.

### మురుగునీటి శుద్ధికి బడ్జెట్ ఎక్కడ?

రాబోయే పుష్కరాలకు అన్ని రకాల వసతులు, రోడ్లు, ఘాట్‌ల నిర్మాణం, మౌలిక వసతులు కోసం దాదాపు రూ.8,000 కోట్ల బడ్జెట్ ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేసుకున్నారు. భక్తులకు అన్ని వసతులు కల్పిస్తున్నాం కానీ, వారు స్నానం చేసే గోదావరి నదిని శుభ్రంగా ఉంచే మురుగునీటి శుద్ధికి మాత్రం పైసా బడ్జెట్ కేటాయించలేదు. రోజూ 45 ఎంఎల్డీ మురుగునీరు నేరుగా నదిలోకి వెళ్తుంటే.. దాన్ని ఆపడానికి బడ్జెట్ పెట్టకుండా, మిగతా వసతులకు రూ.8,000 కోట్లు ఖర్చు పెడితే ఏం లాభం? కొన్నేళ్ల క్రితం ఏలూరులో తాగునీరు కలుషితమై, ప్రజలు వింత వ్యాధి బారిన పడి పదిమంది చనిపోయారు. ఇలాంటి ఘటనలను దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉండాలి. గోదావరి నదిలోకి మురుగు నీరు కలవకుండా నిరోధించేందుకు, అత్యుత్తమ టెక్నాలజీతో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలి" అని పవన్ పేర్కొన్నారు.

### వాళ్లది బాధ్యతలేని నిర్లక్ష్యం

నిన్న జరిగిన సమావేశంలో పారిశ్రామికవేత్తలు తాము అన్ని నిబంధనలూ కచ్చితంగా పాటిస్తున్నామని చెప్పారు. కానీ ఈ రోజు ఆంధ్ర పేపర్ మిల్లు పరిసరాల్లో క్షేత్రస్థాయికి వెళ్లి చూస్తే వారు చెప్పిన మాటలకు, అక్కడ ఉన్న పరిస్థితులకు ఎక్కడా పొంతన లేదు. పరిశ్రమ నుంచి వస్తున్న రసాయన వ్యర్థ జలాల కోసం కనీసం ఒక కాంక్రీట్ కెనాల్ కూడా నిర్మించలేదు. విషపు నీటిని నేరుగా వదిలేయడం వల్ల చుట్టుపక్కల భూగర్భజలాలు పూర్తిగా కలుషితమైపోతున్నాయి. ఈ రసాయన మురికి నీరంతా నేరుగా పవిత్ర గోదావరిలో కలవడం వల్ల నదిలో విపరీతంగా గుర్రపుడెక్క పెరిగిపోతోంది. నది పర్యావరణ వ్యవస్థ సర్వనాశనమవుతోంది. ఇన్ని తప్పులు చేస్తూ, తిరిగి మమ్మల్ని ఇబ్బందిపెడుతున్నారు అని ఆ పరిశ్రమ వాళ్ళు మాట్లాడుతున్నారని పవన్ వ్యాఖ్యానించారు.

### కోట్లు ఆర్జిస్తున్నా... రూ.13 కోట్ల టాక్స్ కట్టలేదు

ఆంధ్రా పేపర్ మిల్లు సంస్థ రూ.500 కోట్ల భారీ లాభాలు గడిస్తున్నా, ప్రభుత్వానికి కట్టాల్సిన రూ.13 కోట్ల పన్ను బకాయిలను మాత్రం చెల్లించడం లేదు. క్షేత్రస్థాయిలో ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతూ పర్యావరణాన్ని నాశనం చేస్తున్నా, కాలుష్య నియంత్రణ మండలి బోర్డు ఆ యాజమాన్యానికి కనీసం ఒక్క నోటీసు కూడా పంపించలేదు. పన్ను బకాయిలు ఎందుకు కట్టలేదని, కాలుష్యాన్ని ఎందుకు నియంత్రించలేదని ప్రశ్నిస్తే.. తాము 3వేల మందికి ఉద్యోగాలు ఇస్తున్నామని యాజమాన్యం సాకులు చెప్పడం సరికాదు. ఫ్యాక్టరీ నడపడానికి మన గోదావరి జలాలను వాళ్లు వాడుకుంటున్నారు కనుకే ఉపాధి కల్పిస్తున్నారు. స్వచ్ఛమైన గాలి, నీరు, పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రజలందరి ప్రాథమిక హక్కు. ఉద్యోగాలు ఇస్తున్నామనే సాకుతో ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసే అధికారం ఎవరికీ లేదు. కాలుష్యంపై గట్టిగా నిలదీస్తే రాష్ట్రం వదిలి వెళ్లిపోతాం అని కొందరు బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారు. ఇలాంటి బెదిరింపులకు మేము లొంగేవాళ్లం కాదు. పారిశ్రామికవేత్తల మీద మాకు తగిన గౌరవం ఉంది. ఉద్యోగాలు ఇస్తున్నారనే మిమ్మల్ని గౌరవిస్తున్నాం. కానీ పర్యావరణాన్ని రక్షించడం మీ ప్రాథమిక బాధ్యత . దయ చేసి ఆ బాధ్యతను గుర్తించి నడుచుకోవాలి" అని పేర్కొన్నారు.

### రూ.1368 కోట్లు మంజూరు చేశాం

గోదావరి పుష్కరాలు జరిగే 6 జిల్లాల్లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి ఈ రెండేళ్లలో 1849 కిలోమీటర్ల బీటీ రోడ్లు రూ. 1368 కోట్లతో మంజూరు చేశాం. అందులో 229 కిలోమీటర్ల బీటీ రోడ్లు పూర్తయ్యాయి. 190 కిలోమీటర్ల పనులు పురోగతిలో ఉన్నాయి. ఇందులో ఇప్పటికే 600 కిలోమీటర్లు సాస్కీ పథకం ద్వారా మంజూరు చేశాం. 2076 కిలోమీటర్ల సీసీ రోడ్లు రూ.1038కోట్లతో మంజూరు చేశాం. అందులో 1340 కిలోమీటర్ల రోడ్లు పూర్తయ్యాయి. 684 కిలోమీటర్ల పనులు పురోగతిలో ఉన్నాయి. అడవి తల్లి బాట కింద మరో 216 కిలోమీటర్ల బీటీ రోడ్లు రూ.180 కోట్లతో మంజూరు చేశాం. అందులో 95 కిలోమీటర్ల పనులు పురోగతిలో ఉన్నాయి. 42 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయి. మిగిలినవి కూడా టైమ్ లైన్ పెట్టుకొని పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను కోరుతున్నాను. ఇవి కాకుండా ఇంకా 1324 కీలోమీటర్ల బీటీ రోడ్లుకు రూ.989 కోట్లు కావాలని అధికారులు కోరారు. ఇందులో 480 కిలోమీటర్లు బీటీ రోడ్లు ప్రాధాన్యత ఆధారంగా కావాలని కోరారు. వీటిని కూడా ఒకసారి పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటాం.

### అధికారులతో సమీక్షలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు

రాబోయే పవిత్ర గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఆరు జిల్లాల్లో దాదాపు రూ.8,800 కోట్లు నిధులు అవసరమని అధికారులు అంచనా వేశారు. పుష్కర జిల్లాల పరిధిలో రూ.1,080 కోట్ల అంచనా వ్యయంతో 1,324 కిలోమీటర్ల మేర రోడ్ల అభివృద్ధికి 889 పనులను ప్రతిపాదించారు. కనెక్టివిటీని పెంచేందుకు రూ.975 కోట్ల వ్యయంతో 850 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణ పనులను అంచనా వేశారు. జనసందోహం అంతా కేవలం రాజమండ్రి నగరానికే పరిమితం కాకుండా, చుట్టుపక్కల ప్రాంతాలకు వికేంద్రీకరించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. అలాగే పుష్కర్ నగర్ అంచనా నమూనాను తయారు చేయాలని, పుష్కర్ నగరలతోపాటు పుష్కర్ పంచాయతీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఒక పంచాయతీలో పైలెట్ ప్రాజెక్ట్‌గా చేపట్టాలని నిర్ణయించారు. లాడ్జింగ్, బోర్డింగ్, పార్కింగ్, శానిటేషన్ పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ, కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 'లేపాక్షి' ఉద్యోగులకు తీపి కబురు

- **జీతాల పెంపునకు మంత్రి సవిత పచ్చ జెండా**
- **మూల వేతనంపై 10 శాతానికిపైగా పెంపు**
- **అమ్మకాలు పెరిగిన నేపథ్యంలో ఉద్యోగులకు బొనాంజా**
- **ఉద్యోగుల హర్షాతిరేకాలు**
- **సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి సవితకు ధన్యవాదాలు**



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న లేపాక్షి షోరూమ్‌ల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రస్తుతం అందుతున్న మూల వేతనాలపై అదనంగా పది శాతానికి పైగా జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు రాష్ట్ర చేనేత, జౌళి మంత్రి ఎస్.సవిత మంగళవారం లేపాక్షి ఉద్యోగులకు శుభవార్త తెలిపారు. తాడేపల్లిని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లేపాక్షి షోరూమ్‌ల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కలిసి, పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. గడిచిన రెండేళ్ల నుంచి అమ్మకాలు పెంచినట్టు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మంత్రి సవిత స్పందిస్తూ, లేపాక్షి షో రూమ్‌ల్లో 2024-25లో రూ.56.47 కోట్లు, 2025-26లో రూ.60.75 కోట్ల మేర అమ్మకాలు జరపడంపై ఆనందం వ్యక్తంచేస్తూ ఉద్యోగులను అభినందించారు. పెరిగిన అమ్మకాలను దృష్టిలో పెట్టుకుని ఆయా ఉద్యోగులస్థాయిని బట్టి 10 శాతానికి పైగా జీతాలు పెంచుతున్నట్లు అక్కడికక్కడే ప్రకటించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ రూ.80 కోట్లకు అమ్మకాలు పెంచాలని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 19 లేపాక్షి షోరూమ్‌లు ఉన్నాయన్నారు. త్వరలో రాజమండ్రి ఎయిర్‌పోర్టులో నూతన షోరూమ్‌ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. అన్ని లేపాక్షి షోరూమ్‌లను నేటితరం అభిరుచులకు అనుగుణంగా మరమ్మతులు చేసి అభివృద్ధి చేస్తున్నామన్నారు. హస్త కళాకారులకు ఆర్థిక భరోసా కలిగించేలా 365 రోజులూ ఉపాధి కల్పించాలన్నది సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ లక్ష్య సాధనకు బద్ధులై... లేపాక్షి షోరూమ్‌ల్లో అమ్మకాలు పెంచే బాధ్యత ఉద్యోగులదేనన్నారు. హస్త కళాకారులతోపాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్నామన్నారు. పెరిగిన అమ్మకాల నేపథ్యంలో జీతాలు పెంచినట్లు మంత్రి సవిత వెల్లడించారు. జీతాల పెంపుదలపై ఉద్యోగులు హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు, మంత్రి సవితకు వారు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీహెచ్డీసీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘ ప్రతినిధులు బీహెచ్వీఎస్ఎస్ఎన్ రాజు, మహేశ్వరరావు, బాలాజీ, భారతి, చంద్రశేఖర్, సుబ్బరావు, కిషోర్ కుమార్, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.




చైతన్యరథం

## గోదావరిని కలుషితం చేస్తుంటే..

# అధికారులు ఏం చేస్తున్నట్టు?





- **ఆంధ్ర పేపర్ మిల్స్‌కు నోటీసులు ఎందుకివ్వలేదు?**
- **రూ.13 కోట్ల బకాయిలను రాబట్టలేరా?**
- **ప్రజలముందు సమాధానం చెప్పాల్సింది మేము**
- **పుష్కరాల్లో కెమికల్ స్నానం చేయించకూడదు కదా**
- **కీలక సమస్యలపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం**
- **కాలుష్య జలాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

రాజమహేంద్రవరం (చైతన్య రథం): 'మా తెలుగుతల్లికి.. రాష్ట్ర గీతంలో గలగలా గోదారి అని గుండెలనిండా ఆర్తితో ఆలపిస్తాం. ఇక్కడకు వచ్చి చూస్తే గోదావరి వెలవెలబోతూ.. కాలుష్యంతో నిండిపోతూ కనిపిస్తోంది. ఏమని ఆలపించాలి. ఇంతటి కాలుష్యం కలుస్తున్న నీటిలో మన పిల్లలను స్నానం చేయించే సాహసం చేస్తామా..? ఇంత దారుణంగా కలుషిత జలాలు గోదావరిలోకి ప్రత్యక్షంగా కలుస్తున్నా అధికారులు ఇంకా మీనమేషాలు ఎందుకు లెక్కిస్తున్నారు?' అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశ్రామిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. పరిశ్రమలను ప్రోత్సహించాలని రాయితీ ధరలకు భూములను కేటాయిస్తున్నాం. ప్రభుత్వం ఎంత సహకరిస్తున్నా, పరిశ్రమలకు కనీసం పర్యావరణ స్పృహ లేకపోతే ఎలాగని ప్రశ్నించారు. రాజమహేంద్రవరం ఆంధ్ర పేపర్ మిల్స్ లిమిటెడ్ పరిశ్రమ గోదావరిలోకి వదులుతున్న కాలుష్య జలాలను పవన్ కళ్యాణ్ మంగళవారం ఉదయం ప్రత్యక్షంగా పరిశీలించారు. కలుషిత నీటిని శుద్ధిచేసి గోదావరిలోకి విడుదల చేయాలి. తూర్పు లంకలోని లాగూన్స్ (మడుగులు)లో వీటిని వదులుతారు. పవన్ కళ్యాణ్ ఉదయాన్నే వెంకట నగరం ఘాట్‌నుంచి పడవలో లాగూన్స్ వరకూ వెళ్లి ప్రత్యక్ష పరిశీలన చేశారు. కాలుష్య నియంత్రణ మండలి మొబైల్ కిట్లతో నీటిలో కాలుష్య కారకాలు ఎంత ఉన్నాయి అన్నది అక్కడికక్కడే పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పందిస్తూ –కాలుష్య జలాలు ఈ స్థాయిలో నదిలో కలుస్తున్నా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఎందుకు స్పందించలేదని, కనీసం నోటీసులు ఎందుకు ఇవ్వలేదని ఈఈ శంకర్ నాయక్‌ను నిలదీశారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి కాలుష్య శుద్ధి ఎలా జరుగుతుంది అన్న వివరాలు తెలుసుకుంటున్నారా? క్షేత్రస్థాయిలోకి వచ్చి ఈ మడుగులను ఎన్నిసార్లు పరిశీలించారని ప్రశ్నించారు. గోదావరి మధ్యలోని తూర్పులంకలో అతి పెద్ద మడుగులలో కాలుష్య కారకాలున్న నీటిని నిల్వ చేసి తర్వాత, గోదావరిలోకి ఇంకిపోయేలా చేయడం ఏమిటన్నారు. మడుగుల్లోని నీరు మొబైల్ కిట్‌లో మరోసారి పరీక్షలు చేయించారు. అక్కడ గుర్రపు డెక్క భారీగా పేరుకొని ఉందంటే కచ్చితంగా జలాలు కలుషితమైనట్టేనని వ్యాఖ్యానించారు.

### పెండింగ్ బకాయి రాబట్టలేరా?

"కూటమి ప్రభుత్వం పరిశ్రమలకు స్నేహపూర్వక భాగస్వామిగా ఉంటుంది. రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వస్తే, యువతకు ఉపాధి దొరుకుతుందని, రాష్ట్ర ప్రగతి పరుగులు పెడుతుందని భావిస్తాం. అయితే ఇంత స్నేహపూర్వక వాతావరణంలో రాయితీలపై భూములు కేటాయిస్తున్నా సరే పరిశ్రమలు కాలుష్యం నివారణ విషయంలో సరైన దృష్టి పెట్టడం లేదు అనిపిస్తుంది. గాలి, నీరు కాలుష్యం విషయంలో ప్రతి పరిశ్రమ కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. ఆంధ్ర పేపర్ మిల్స్ యాజమాన్యం ప్రభుత్వానికి పన్నులు రూపేణా చెల్లించాల్సిన రూ.13 కోట్ల బకాయిలను వెంటనే రాబట్టేలా జిల్లా యంత్రాంగం పనిచేయాలి. ప్రభుత్వంనుంచి రాయితీలు పొందుతూ బకాయిలు కట్టకపోతే ఎలా? దీనిపై సీరియస్‌గా స్పందించండి. అలాగే ప్రతి ఏటా కాలుష్య నియంత్రణకు యాజమాన్యం ఎంతమేర చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటుందో..? పరిశీలించండి. ఇంత దారుణంగా కళ్ళముందే కాలుష్యం జరుగుతున్న ఇప్పటివరకు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు యాజమాన్యానికి ఎందుకు నోటీసు ఇవ్వలేదో కూడా నివేదిక ఇవ్వండి" అని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

### ప్రజలకు సమాధానం చెప్పాల్సింది మేము

'క్షేత్రస్థాయిలో పరిస్థితులు చక్కదిద్దాల్సింది అధికారులైతే, ప్రజాక్షేత్రంలో సమాధానం చెప్పాల్సింది ప్రజా ప్రతినిధులుగా మేము. గోదావరి కాలుష్యం మీద నా కార్యాలయానికి ఫిర్యాదులు వస్తున్నాయి. అసలు నిబంధనలు క్షేత్రస్థాయిలో అమలు అవుతున్నాయా? పరిస్థితి చూస్తే దారుణంగా ఉంది. ప్రజలు ఏదైనా మమ్మల్ని ప్రశ్నిస్తారు. వారికి సమాధానం చెప్పాల్సింది మేము. ఇక్కడ ఉన్న జలాలు చూశాక –పుణ్య స్నానానికి వస్తే రోగాలు వస్తాయి. ఘాట్స్ సుందరీకరణ, ముస్తాబు చేస్తే సరిపోతుందా? అక్కడ స్నానం చేసే నీళ్లు శుద్ధిగా ఉండవద్దా? ఎస్టీపీ ప్లాంట్స్‌లో నిబంధనల ప్రకారం శుద్ధి చేస్తున్నారో లేదో చూడాలి. పుష్కరాల్లో పన్నీరు స్నానం చేయించక్కర్లేదు. కెమికల్ స్నానం చేయించకూడదు కదా. కాలుష్య నియంత్రణ విషయంలో ఏవైనా సమస్యలుంటే మా దృష్టికి తీసుకురండి. నేను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో క్యాబినెట్‌లో చర్చించి బలమైన నిర్ణయం తీసుకుంటాం. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా దీనిపై సీరియస్‌గా దృష్టి సారించాలి. మేము ఉపాధి చూపిస్తున్నాం. మా ఇష్టం వచ్చినట్లు ఉంటాం అనడం సరికాదు. ప్రతి ఒక్కరూ కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు పాటించి, పర్యావరణానికి తగిన గౌరవం ఇచ్చి ముందుకు వెళ్లాలి. ఆంధ్ర పేపర్ మిల్స్ కాలుష్య పరిస్థితిపై సమగ్ర నివేదికను ఇవ్వండి. తదుపరి చర్యలు ఏం తీసుకోవాలి, ఎలా ముందుకు వెళ్లాలి అన్న అంశాన్ని క్యాబినెట్లో చర్చిస్తాం" అని కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు, జిల్లా అధికారులకు పవన్ కళ్యాణ్ సూచించారు. పర్యటనలో పవన్ కళ్యాణ్‌వెంట పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామ కృష్ణ, ఉన్నతాధికారులు కాంతిలాల్ దండే, శరవణన్, కీర్తి చేకూరి ఉన్నారు.

# ఏఐ ఆధారిత వైద్య సేవల్లో ఏపీ మార్గదర్శి

- **విశ్వసనీయ డేటా, చికిత్సల వివరాలతోనే ఏఐ సేవల ఉపయోగాలు**
- **నేషనల్ హెల్త్ అథారిటీ జాయింట్ సెక్రటరీ కిరణ్ గోపాల్ వెల్లడి**
- **మంగళగిరిలో పెద్దఎత్తున ఏఐ ఆధారిత వైద్య సేవల సదస్సు**

మగళగిరి (చైతన్య రథం): ఆరోగ్యరంగంలో కృతిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)ను వినియోగించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్హెచ్ఎ) జాయింట్ సెక్రటరీ కిరణ్ గోపాల్ వాస్క వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య సేవల్లో దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత ఇన్నోవేషన్లను వైద్య సేవల్లో ఉపయోగించి, జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ఈ రాష్ట్రంలో వచ్చిన అనుభవంతో భారత్‌లో ఎప్పుడైనా, ఎక్కడైనా ఏఐ ఆధారిత సేవలను ఆరోగ్య రంగంలో వినియోగించేందుకు ఏపీ ప్రభుత్వం చేసిన కృషి ఇన్నోవేటర్లకు మార్గదర్శకంగా ఉంటుందని స్పష్టంచేశారు. ఏఐ ఆధారిత ఆరోగ్య వ్యవస్థ–భాగస్వాముల సదస్సు' ప్రారంభ కార్యక్రమం మంగళవారం మంగళగిరిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కిరణ్ గోపాల్ ప్రసంగిస్తూ ఏఐ ఆధారిత ఎక్విప్‌మెంట్ కొనుగోలుకు అవసరమైన పాలసీని ప్రస్తుతం రూపొందిస్తున్నామన్నారు. ఈ తరుణంలో ఏపీలో వైద్య ఆరోగ్య రంగంలో ఏఐ ఆధారిత సేవల వినియోగం, వచ్చిన ఫలితాలను కొనుగోళ్ల పాలసీ రూపకల్పనలో వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం వైద్య సేవల




వివరాలను డిజిటలీకరణ చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుందన్నారు. దేశవ్యాప్తంగా 100 కోట్లకుపైగా అభా ఖాతాలను తెరవగా ఇందులో ఏపీ అగ్రస్థానంలో ఉందని వెల్లడించారు. ఆరోగ్యరంగానికి మెడికల్ ఎల్ఎల్ఎం (లార్జ్ లాంగ్వేజి మోడల్)లు ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రోగాలు, చికిత్సల వివరాలు విశ్వసనీయ రీతిలో అందుబాటులోనికి వస్తేనే ఏఐ ఆధారిత వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని స్పష్టంచేశారు. ఉదాహరణకు రొమ్ము క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఎటువంటి తప్పులు లేకుండా 'కృత్రిమ మేధస్సు' విధానంలో అందుబాటులోకి తెచ్చినప్పుడే ప్రయోజనాలు బాగా ఉంటాయని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్టార్టప్లను ఆర్థిక సహాయం అందించడం మాత్రమేకాకుండా.. సాంకేతిక మద్దతు అందిస్తుండడాన్ని అభినందించారు.

### ఇన్వెస్టర్ల ఆర్మీని తయారుచేస్తున్నాం

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆరోగ్య రంగంలో అత్యంత అత్యాధునిక సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించే అంకుర సంస్థలు (స్టార్టప్)ను ఆహ్వానిస్తున్నామని, ఇందుకోసం పెట్టుబడిదారులతో 'ఇన్వెస్టర్ల ఆర్మీ'ని తయారుచేస్తున్నామని తెలిపారు. మెడికల్ ఛాలెంజ్ ద్వారా అంకుర సంస్థల కొత్త ఇన్నోవేషన్లను అవసరాలకు అనుగుణంగా విస్తరించేందుకు కృషి చేస్తామన్నారు. ఐటీరంగంలో సంస్థల స్థాపనకు ముందుకొచ్చే వారికి పూర్తిస్థాయిలో అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 300 కళాశాలల్లో ఈ–సెల్స్ ఏర్పాటుచేసి, యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్యరంగాన్ని పటిష్టం చేసేందుకు ప్రభుత్వమే కాకుండా స్టారప్ కంపెనీలు, టెక్నాలజీ పార్టనర్స్, అకడమిక్ సంస్థలు, డెవలప్మెంటు ఏజెన్సీల నుంచి సహకారం అవసరమని పేర్కొన్నారు. అన్ని రంగాలనుంచి సహకారం లభిస్తేనే ఆరోగ్య సూచికల స్థాయి మెరుగుపడుతుందని తెలిపారు. ఈ క్రమంలో మెడ్ టెక్ ఛాలెంజ్ కింద ప్రభుత్వాసుపత్రుల్లో అంకుర సంస్థలు పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన కొత్త ఆవిష్కరణలకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ వద్ద ఉన్న రోగుల డేటా అందుబాటులో ఉందన్నారు. ఆసుపత్రులు 2వేల వరకు ఉన్నాయని తెలిపారు. రాష ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ 'మెడ్ టెక్ ఛాలెంజ్ గ్రాండ్ ద్వారా ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి వివరించారు.





# పంచాయతీలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

- ఆన్లైన్ పన్నుల వసూళ్లతో విధానంతో పారదర్శకత పెరుగుతుంది
- రాజవోలు గ్రామ పంచాయతీలో స్వయంగా ఆన్లైన్ పన్నుల విధానాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

రాజమహేంద్రవరం రూరల్ (చైతన్యరథం): 'సాంకేతికత వినియోగంతో పారదర్శకత పెరుగుతుంది. పంచాయతీ పన్నుల వసూలు ప్రక్రియ సరికొత్త మార్గంలో ముందుకు వెళ్లడం శుభపరిణామం' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. గతంలో మాన్యువల్ పద్ధతిలో పన్నుల వసూళ్లు ఉండేవని, దీన్ని పూర్తిగా మార్చి మొత్తం ఆన్లైన్ విధానం తీసుకు వచ్చామని చెప్పారు. పంచాయతీల్లో పన్నుల వసూళ్లకు నూతనంగా ప్రవేశపెట్టిన ఆన్లైన్ విధానాన్ని మంగళవారం ఆయన స్వయంగా పరిశీలించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలం రాజవోలు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి అక్కడ జరుగుతున్న పన్నుల వసూలు విధానాన్ని పరిశీలించారు. పన్నులను ఆన్లైన్లో కడుతున్న వారితో మాట్లాడారు.

ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీతనంతో పని చేస్తుంది. ప్రజల నుంచి వసూలు చేసే ప్రతి పైసాను పారదర్శకంగా ఖర్చు చేస్తుంది. పంచాయతీలు స్వావలంబన సాధించాలంటే ఆర్థికంగా వృద్ధి చెందాలి. స్వయంగా ఆదాయం ఆర్జించే స్థాయికి పంచాయతీలు రావాలి. ప్రతి అభివృద్ధి పనికీ ప్రభుత్వంపై ఆధారపడకుండా సొంతంగా అభివృద్ధి చేసుకునే దశకు పంచాయతీలు రావాలి. ఇందుకు ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సహిస్తోంది. నూతన విధానాలను పంచాయతీలు కూడా అందిపుచ్చుకుని పన్నులు గ్రామ ప్రగతికి పునాదులు అనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలి" అన్నారు. ఉప ముఖ్యమంత్రి వెంట మంత్రులు



నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పంచాయతీరాజ్ కమిషనరు కృష్ణ తేజ ఉన్నారు.

### ఆవ ఛానల్ పరిశీలన

రాజవోలు గ్రామ పంచాయతీ నుంచి తిరిగి వస్తూ పవన్ కల్యాణ్ రాజమహేంద్రవరంలో కీలకమైన ఆవ ఛానల్‌ను పరిశీలించారు. ఎస్టీపీ నుంచి వచ్చే ఈ ఛానల్ పూర్తిగా వ్యర్థాలతో నిండిపోయి ఉండటంపై పవన్‌కల్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్‌లను పిలిచి కాలువలో వ్యర్థాలు పేరుకుపోకుండా, ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలు నిలిచిపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పంచాయతీల్లో స్వచ్ఛరథాలు మాదిరిగా అర్బన్ ప్రాంతాల్లో కూడా ప్రత్యేకంగా ఏదైనా కార్యక్రమం నిర్వహించాలన్నారు. భారీగా ప్లాస్టిక్ వ్యర్థాలు ఎందుకు పేరుకుపోతున్నాయనే విషయం మీదా, ఆ సమస్య మీద ప్రజల్లో అవగాహన కలిగించే కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. దీనికి ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందుతుందని, వెంటనే ఛానల్ సరిదిద్దే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

### గోదావరి పరీవాహకంలో కాలుష్య నివారణకు రూ.100 కోట్లు

కృష్ణా, గోదావరి నదులను కాలుష్యం నుంచి రక్షించడానికి, వాటిని శుభ్రపరచడానికి మిషన్ క్లీన్ కృష్ణా, గోదావరి ప్రాజెక్టులు చేపట్టారు. అయితే అనుకున్నంత స్థాయిలో ఫలితాలు ఇవ్వలేదని గుర్తించారు. గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో నదీ జలాలు కాలుష్యం బారిన పడకుండా రూ.100 కోట్లు కేటాయిస్తున్నట్టు పవన్‌కల్యాణ్ ప్రకటించారు. మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు నేరుగా కాలువల్లో కలకవకుండా నిరోధించడానికి ఈ నిధులను ఉపయోగిస్తామన్నారు. నది, కాలువల్లోకి వెళ్లే మురికినీటిని శుద్ధి చేయడానికి ఎస్టీపీలను ఏర్పాటు చేయడం వంటి పనులను ఈ నిధులతో చేపట్టాలని నిర్ణయించారు.

### వుడ్ బ్యాంక్ కోసం పంచాయతీరాజ్-అటవీ శాఖ మధ్య అవగాహన ఒప్పందం

వుడ్ బ్యాంక్ కింద మొక్కలు కొనుగోలు చేయడానికి పంచాయతీరాజ్-అటవీ శాఖల అవగాహన ఒప్పందం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.10 కోట్లను పంచాయతీరాజ్ శాఖ అటవీ శాఖకు ఇస్తుంది. అందుకు సంబంధించి అటవీ శాఖ కలపను త్వరగా ఇచ్చే మొక్కలను అందిస్తుంది. వాటితో పంచాయితీల్లో పల్లె వనాలు అభివృద్ధి చేస్తారు. అక్కడ వచ్చే కలపను అటవీ శాఖ కొనుగోలు చేసి వుడ్ బ్యాంక్ ఏర్పాటు చేస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా అటు పంచాయతీలకు ఆదాయ ఆర్జన సాధ్యమవుతుంది, ఇటు పర్యావరణం మెరుగవుతుంది. ఇందుకు సంబంధించిన ఒప్పంద పత్రాలపై పీసీసీఎఫ్ చలపతిరావు, పంచాయతీరాజ్ కమిషనరు కృష్ణ తేజ సంతకాలు చేశారు.

## తాలిం-ఏ-హునర్‌లో ఎంపికైన

# 250మంది విద్యార్థులకు అభినందనలు

**ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్**

విజయవాడ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన తాలిం-ఏ-హునర్ టాలెంట్ టెస్ట్ ఫలితాల ఆధారంగా ఎంపికైన 250మంది విద్యార్థులకు ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ అభినందనలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పరీక్షలో విద్యార్థులు కనబరిచిన ప్రతిభ ప్రశంసనీయమన్నారు. ఎంపికైన 250మంది విద్యార్థులకు త్వరలో డాక్యుమెంట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్టు తెలిపారు. సంబంధిత జిల్లాల్లోని ఇన్‌స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్ కార్యాలయాల్లో, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సమక్షంలో డాక్యుమెంట్ వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన పత్రాల వివరాలను ఇప్పటికే వెల్లడించామని, వెరిఫికేషన్ తేదీలను అధికారికంగా ప్రకటిస్తామన్నారు. అదనంగా 50మంది విద్యార్థులను రిజర్వ్ జాబితాలో ఉంచినట్టు తెలిపారు. ఎంపికైన 250మంది విద్యార్థుల్లో ఎవరైనా డాక్యుమెంట్ వెరిఫికేషన్ సమయంలో అర్హత ప్రమాణాలు పూర్తి చేయలేకపోయినా లేదా ఇతర కారణాలతో అనర్హులుగా తేలినా, రిజర్వ్ జాబితాలో ఉన్న అభ్యర్థులకు వారి ర్యాంకుల ఆధారంగా ప్రాధాన్యత కల్పించనున్నట్టు వెల్లడించారు. ఎంపికైన 250 మందిలో 70శాతం ఎంపీసీ, 30 శాతం బైపీసీ విద్యార్థులకు, మహిళలకు 41 శాతం కేటాయించినట్లు తెలిపారు. విద్యార్థులు ఏ నిష్పత్తిలో దరఖాస్తు చేసుకున్నారో, అదే నిష్పత్తిలో పరీక్షలకు హాజరైన విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని సీట్ల కేటాయింపు పూర్తిస్థాయి పారదర్శకతతో చేపట్టినట్లు పేర్కొన్నారు. యువతలో ప్రతిభను గుర్తించి, వారికి మెరుగైన అవకాశాలు కల్పించడమే తాలిం-ఏ-హునర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అజీజ్ వెల్లడించారు.



# రాజకీయ పార్టీలు సహకరించాలి

***ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2026 : రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్***

అమరావతి (చైతన్య రథం): ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమైన ఓటర్ల జాబితాను స్వచ్ఛంగా, నిర్దుష్టంగా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2026 కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలుపరచే అంశంపై సమగ్రంగా చర్చించారు. గత రెండు దశాబ్దాలలో వేగవంతమైన పట్టణీకరణ, ఉపాధి మరియు విద్యా అవసరాల కోసం జరిగిన వలసలు, జనాభా మార్పుల కారణంగా ఓటర్ల జాబితాలలో మరణించిన వ్యక్తుల పేర్లు కొనసాగడం, ఒకే వ్యక్తికి బహుళ నమోదులు ఉండడం, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్ళిన వారి పేర్లు తొలగించబడకపోవడం వంటి సమస్యలు తలెత్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య



విశ్వసనీయతను బలోపేతం చేయడానికే ఈ సమగ్ర సవరణ చేపట్టినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమం 1 జూలై 2026ను అర్హత తేదీగా నిర్ణయించి అమలు చేయనున్నట్టు తెలిపారు. 5 జూన్‌నుండి 14 జూన్ వరకు సన్నాహక కార్యక్రమాలు, శిక్షణ మరియు గణన ఫారాల ముద్రణ జరుగుతాయని, 15 జూన్ నుండి 14 జూలై వరకు బూత్‌స్థాయి అధికారులు (బీఎల్వోలు) ఇంటింటికీ వెళ్ళి ఫారాల పంపిణీ, సేకరణ నిర్వహిస్తారని అన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా 21 జూలై 2026న ప్రచురించబడుతుందని, క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల స్వీకరణకు 21 జూలై నుండి 20 ఆగస్టు 2026 వరకు అవకాశం కల్పించబడుతుందని, తుది ఓటర్ల జాబితా 22 సెప్టెంబర్ 2026న ప్రచురిస్తామన్నారు.

గణన ఫారం సమర్పించనివారి పేర్లు ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చబడవని స్పష్టం చేశారు. ఇల్లు తాళం వేసి ఉన్న సందర్భాల్లో బీఎల్వోలు కనీసం మూడుసార్లు సందర్శిస్తారని తెలిపారు. కొత్తగా అర్హత పొందిన వారు ఫారం-6, సవరణలు/ బదిలీలకు ఫారం-8, అభ్యంతరాలు/ తొలగింపులకు ఫారం-7 వినియోగించవచ్చని వివరించారు. ఆధార్ కేవలం గుర్తింపు రుజువు మాత్రమేనని, అది పౌరసత్వం లేదా నివాసానికి చట్టబద్ధమైన రుజువు కాదని స్పష్టం చేశారు. ఎలాంటి వ్యక్తి పేరైనా విచారణ లేకుండా, కారణాలతో కూడిన ఉత్తర్వు జారీ చేయకుండా ఓటర్ల జాబితా నుండి తొలగించబడదని హామీ ఇచ్చారు. వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో ఉన్నవారు, దళితులు, గిరిజనులు మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక సహాయ సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. సమావేశంలో టీడీపీ, జనసేన, వైసీపీ, బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీ, సీపీఐ (ఎం) ప్రతినిధులు పాల్గొన్నారు. అదనపు ప్రధాన ఎన్నికల అధికారి ఎ. వెంకటేశ్వరరావు, సహాయ ప్రధాన ఎన్నికల అధికారి జి. శ్రీనివాసరావు తదితర అధికారులు కూడా హాజరయ్యారు.




## ఉష్ణోగ్రతలు, సాంకేతిక కారణాలతోనే

# విద్యుత్ అంతరాయాలు

- రాష్ట్ర వినియోగానికి సరిపడా విద్యుదుత్పత్తి జరుగుతోంది
- అనుమతులులేని హోర్డింగ్‌లతో విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం
- అక్టోబర్‌కు రాష్ట్రంలో సబ్ స్టేషన్ల నిర్మాణాలన్నీ పూర్తి
- సమస్యల సత్వర పరిష్కారానికి టోల్ ఫ్రీ 1912
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో 49 డిగ్రీల ఉష్ణోగ్రతలు వరకు నమోదవుతున్న నేపథ్యంలో, విద్యుత్ వినియోగం కూడా పెరిగిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అత్యధిక విద్యుత్ వినియోగంతో ట్రాన్స్ మిషన్ లైన్లు దెబ్బతినడం, ట్రాన్స్‌ఫార్మర్లు వేడెక్కడంవంటి సాంకేతిక కారణాలతోనే కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అమరావతిలోని క్యాంప్ కార్యాలయం నుంచి మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రానికి సరిపడా విద్యుదుత్పత్తి జరుగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కోతలు ఎక్కడా లేవని, కేవలం పలు సాంకేతిక కారణాలతోనే విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని స్పష్టం చేశారు. వినియోగదారులు విద్యుత్ సమస్యలపై సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 1912కు కాల్ చేసి సమాచారం అందించవచ్చని వివరించారు. మూడు డిస్కంల పరిధిలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్లలో సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటారని మంత్రి తెలిపారు. సమస్యల త్వరిత పరిష్కారం కోసం కాల్ సెంటర్లలో ఇప్పటికే అదనపు సిబ్బందిని నియమించామన్నారు. ఈదురు గాలులు, వానల వలన స్తంభాలు పడిపోయి, చాలా ప్రాంతాల్లో కండక్టర్లు కట్ అవుతున్నాయన్నారు. దీనితో కూడా విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయన్నారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం విద్యుత్ శాఖ సిబ్బంది రాత్రనకా, పగలనకా కష్టపడుతున్నారని చెప్పారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం కొన్నిసార్లు చుట్టుపక్కల ప్రాంతాలలోనూ కొంత సమయం సరఫరాను ఆపి పనులు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. సత్తెనపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ల మరమత్తులు సమయంలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారని చెప్పారు. ప్రజలు కూడా విద్యుత్ పునరుద్ధరణ చర్యలను అర్థం చేసుకుని ఓర్పుగా ఉండాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

### వైసీపీ పాలనలో ఒక్క సబ్ స్టేషన్‌ను నిర్మించలేదు

వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఒక్క సబ్ స్టేషన్ కూడా నిర్మించలేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. దీనితో వ్యవస్థలన్నీ స్తంభించిపోయాయన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రూ.6 వేల కోట్లతో ట్రాన్స్ కో సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న సుమారు 30 సబ్ స్టేషన్లు అక్టోబర్ నాటికి పూర్తవుతాయన్నారు. జిల్లాలవారీగా అవసరాన్ని బట్టి ట్రాన్స్‌ఫార్మర్లను అప్ గ్రేడ్ చేస్తున్నామన్నారు. అప్‌గ్రేడేషన్‌తో పాటు సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తయితే రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాకు ఎటువంటి ఆటంకాలు ఉండవన్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఏలూరు, విజయవాడ ఎయిర్ పోర్ట్‌వంటి ప్రాంతాల్లో అనుకున్న సమయానికి ముందే సబ్ స్టేషన్ నిర్మించి వినియోగంలోకి తీసుకొచ్చామన్నారు.

### అనుమతులులేని హోర్డింగ్‌లను తొలగిస్తాం

అనుమతులు లేని హోర్డింగ్‌లు, ఫ్లెక్సీల వలన విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. గాలి, వానల వలన హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఊడి విద్యుత్ లైన్లపై పడుతున్నాయన్నారు. దీనితో లైన్లు తెగిపోయి, కండక్టర్లు ఊడిపోతున్నాయన్నారు. దీనితో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. ఈ విషయాలను మున్సిపల్ మంత్రి దృష్టికి తీసుకెళ్లి అనుమతులు లేని హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు తొలగించేందుకు చర్యలు చేపడతామన్నారు. తాజాగా విజయవాడలో ఇదే విధంగా హోర్డింగ్‌లు విద్యుత్ తీగలపై పడటంతో సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని, దానిని పునరుద్ధరించడానికి సుమారు నాలుగు గంటలకుపైగా సమయం పట్టిందన్నారు. శ్రీకాకుళం, నంద్యాల, కర్నూలు, వంటి ప్రాంతాల్లోనూ ఇదే విధంగా విద్యుత్ స్తంభాలు కూలి, కండక్టర్లు కట్ అయిపోయాయన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్యుత్ శాఖపై ఎటువంటి దృష్టి పెట్టలేదన్నారు. సీఎం చంద్రబాబు దార్శనికతతో ఆంధ్రప్రదేశ్ ఇంధన శాఖను దేశానికే రోల్ మోడల్‌గా చేస్తున్నారని ప్రశంసించారు. ఒకవైపు ఇటువంటి పనులు చేస్తూనే మరోవైపు ఆర్డీఎస్ఎస్, విద్యుత్ శాఖ అభివృద్ధి పనులు వేగంగా చేపడుతున్నామని స్పష్టం చేశారు.

## ఏఐ వైద్య సేవల్లో దేశానికే

# తొలి 'లైట్‌హౌస్ స్టేట్' ఏపీ

- వ్యాధుల భారాన్ని తగ్గించడంలో 'ఏఐ'దే కీలకపాత్ర
- వికసిత్ భారత్, వికసిత్ ఏపీ సాధనలోనూ తోడ్పాటు
- మెడ్ టెక్ ఛాలెంజ్ ద్వారా 'లైట్ హౌస్'గా నిలిచిన ఏపీ
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి




విజయవాడ (చైతన్య రథం): దేశంలోనే తొలిసారిగా 'మెడ్‌టెక్ ఛాలెంజ్' విధానంలో వైద్య సేవల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ -ఏఐ) వినియోగించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ 'లైట్‌హౌస్ స్టేట్'గా నిలిచిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఏఐ వినియోగంతో నిర్వహించే వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా ఖచ్చితమైన ఫలితాలు వస్తాయని, తద్వారా వైద్యులు రోగులకు వెంటనే ఉన్నత చికిత్స అందించడానికి వీలవుతుందని పేర్కొన్నారు. ఏఐ వాడకంతో వ్యాధి నిర్ధారణ పరీక్షలకు వ్యయం తగ్గుతుందని, దీనివల్ల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని, రోగులు త్వరగా కోలుకోవడం వల్ల కుటుంబ సభ్యులకు ఊరట లభిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 10 రకాల అసంక్రమిత వ్యాధుల భారాన్ని ఏఐ ఆధారిత సేవల ద్వారా తగ్గించవచ్చని అన్నారు.

మంగళగిరిలో మంగళవారం సాయంత్రం జరిగిన ఆరోగ్య వ్యవస్థలో ఏఐ సేవల సదస్సు ముగింపు కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఏఐ వినియోగం వ్యవసాయం, విద్య, సామాజిక అభివృద్ధి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుందని, అందుకు పటిష్టమైన కార్యాచరణ అవసరమని అన్నారు. గత వైకాపా పాలనలో ఆరోగ్య రంగం దెబ్బతిందని, తమ కూటమి ప్రభుత్వం ఆసుపత్రులను అభివృద్ధి చేయడం వల్ల ఓపీ సేవల్లో 20 శాతం పెరుగుదల కనిపించిందని, ఐపీ, డయాగ్నస్టిక్ పరీక్షలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. అభా ఖాతాల నమోదులో ఆంధ్రప్రదేశ్ దేశంలో మొదటి స్థానంలో ఉందని వెల్లడించారు.

### నగదు ప్రోత్సాహకాల పంపిణీ

మెడ్‌టెక్ ఛాలెంజ్ కింద రాష్ట్రవ్యాప్తంగా 18 ఆసుపత్రుల్లో 4 కేటగిరీల్లో 18 స్టార్టప్ సంస్థలు పైలట్ ప్రాజెక్ట్ కింద రోగులకు సేవలు అందించాయి. ఆయా కేటగిరీలలో ప్రథమ స్థానం సాధించిన సంస్థలు: ఏఐ పవర్డ్ డయాగ్నస్టిక్స్ కేటగిరీలో సొలిసిట్ టెక్నాలజీస్, పోర్టబుల్ పాయింట్ ఆఫ్ కేర్ డివైసెస్ కేటగిరీలో రెమిడియో ఇన్నోవేటివ్ సొల్యూషన్స్, స్మార్ట్ మానిటరింగ్ అండ్ వేరియబుల్స్ కేటగిరీలో కేర్ఎన్ఎక్స్ ఇన్నోవేషన్స్, రిమోట్ మానిటరింగ్ కేటగిరీలో రీజువిన్ మెడికేర్ ఇండియా. ఈ సంస్థలకు మంత్రి నగదు ప్రోత్సాహకాలు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు. స్వస్తి -ది హెల్త్ కేటలిస్ట్ సంస్థ వ్యవస్థాపకుడు శివకుమార్ మాట్లాడుతూ సరికొత్త సాంకేతిక వ్యవస్థలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందంజలో ఉందని, అందుకు తగిన వాతావరణం రాష్ట్రంలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్‌హెచ్ఏ) జాయింట్ సెక్రటరీ కిరణ్ గోపాల్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బుడమేరు వరదనుంచి విజయవాడను రక్షణ చర్యలు



- 20 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో ఎనికేపాడు యూటీ
- ఎనికేపాడు నుంచి కొల్లేరు వరకు బుడమేరు పూడికతీత
- 1.8 కోట్లతో వెలగలేరు రెగ్యులేటర్‌కు కొత్త గేట్లు
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి
- ఎనికేపాడు యూటీ పనులను పరిశీలించిన మంత్రి

విజయవాడ (చైతన్య రథం): బుడమేరు డ్రెయిన్‌పై ఎనికేపాడు దగ్గర అండర్ టన్నెల్ (యూటీ) సామర్థ్యాన్ని 4 వేల క్యూసెక్కుల నుండి 20 వేల క్యూసెక్కులకు పెంచుతూ, రూ. 36.1 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టినట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ పరిధిలోని ఎనికేపాడు దగ్గర జరుగుతున్న నిర్మాణ పనులను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విజయవాడ నగరాన్ని వరద ముంపు నుండి కాపాడేందుకు యూటీ సామర్థ్యాన్ని 20 వేల క్యూసెక్కులకు పెంచుతున్నామని మంత్రి అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వెలగలేరు రెగ్యులేటర్ గేట్లను సకాలంలో నియంత్రించేలా రూ. 1.80 కోట్లతో కొత్త గేట్లు అమర్చినట్లు స్పష్టం చేశారు. అలాగే బుడమేరు గట్టుకు పడిన మూడు గండ్లను పూడ్చడంతో పాటు సీసీ వాల్ నిర్మాణం కూడా పూర్తి చేసినట్లు చెప్పారు. బుడమేరు డైవర్షన్ కెనాల్ సామర్థ్యాన్ని 37,500 క్యూసెక్కులకు పెంచేందుకు రూ. 120 కోట్లతో 8.2 కి.మీ. లైనింగ్ పని ప్రారంభించినట్లు, మిగిలిన 2 కి.మీ. లైనింగ్ మరియు థర్మల్ ప్లాంట్ పనులు రూ. 115 కోట్లతో టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. గత టీడీపీ హయాంలో చేపట్టిన ఎనికేపాడు నుండి కొల్లేరు వరకు వెళ్ళే చానల్ విస్తరణ పనులను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఎనికేపాడు నుండి కొల్లేరు వరకు 57 కి.మీ. పొడవున బుడమేరు డ్రెయిన్ పూడిక తీత పనులు చేపట్టినట్లు తెలిపారు. కొల్లేరు నుండి ఉప్పుటేరు మీదుగా బుడమేరు నీరు సముద్రంలోకి పోయేలా రూ. 9 కోట్లతో డ్రెడ్జింగ్ పనులు కూడా జరుగుతున్నాయని మంత్రి వివరించారు. ఈ పర్యటనలో జలవనరుల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, కేడీసీ సీఈ రాంబాబు మరియు ఇతర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## అధికారం కోసం హత్యలు.. ఆధిపత్యం కోసం కుట్రలు...

# ఇదీ వైఎస్ కుటుంబ చరిత్ర

- వైఎస్ కుటుంబానికి దేశ స్వాతంత్ర్య పోరాటంతో ఎలాంటి సంబంధం లేదు
- మంగంపేట ముగ్గురాయి గనుల ఆక్రమణ కోసమే నాడు దౌర్జన్యాలకు తెరలేపారు
- వెంకట నరసయ్య హత్యకు ప్రతీకారంగానే నాడు నక్సలైట్లు వైఎస్సార్ లక్ష్యంగా రంగంలోకి దిగారు
- 2005 పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసినందుకు టీడీపీ నేతలను అర్ధరాత్రి లాకప్‌లో పెట్టి హింసించారు
- వేల్పుల ఘటనలో చనిపోయిన వ్యక్తితో భారతి రెడ్డి తండ్రి ఈసి గంగిరెడ్డి తప్పుడు మరణ వాంగ్మూలం సృష్టించారు
- పులివెందుల మేజిస్ట్రేట్ కాంతిమతిని ప్రలోభపెట్టి నాటి వైఎస్ కుటుంబం న్యాయ వ్యవస్థను మేనేజ్ చేసింది
- వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఒక ఫ్యాక్షన్ బాధితుడు కాదు... ఆయనే ఒక పెద్ద ఫ్యాక్షన్ సృష్టికర్త
- జగన్ మోహన్ రెడ్డి రాజకీయ స్వార్థం కోసం అవినాష్ రెడ్డికి ఎంపీ సీటు ఇచ్చారు
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



మంగళగిరి (చైతన్యరథం): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన తాత, తండ్రులు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని, సమాజానికి ఎంతో సేవ చేశారని చెప్పడం పచ్చి అబద్ధమని, అది చరిత్రను అవమానించడమేనని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భవిష్యత్తులో జగన్ తన అబద్ధాల మాయాజాలంతో 1947లో దేశానికి స్వాతంత్ర్యం రావడానికి కారణం తన తాతే అని చెప్పినా ఆశ్చర్యపోనక్కర్లేదని ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైఎస్ కుటుంబ నిజమైన చరిత్రను ఆధారాలతో సహా ప్రజల ముందుంచారు.

### బ్రిటీష్ వారితో వైఎస్ కుటుంబ వ్యాపారాలు

జగన్ తాత వైఎస్ రాజా రెడ్డి తండ్రి వైఎస్ వెంకట్ రెడ్డి. వారిది సింహాద్రిపురం మండలంలోని బలపనూరు గ్రామం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో నాటి రాయలసీమ కరువును ఆసరా చేసుకుని క్రైస్తవ మిషనరీల ప్రలోభాలకు లోనై ఆయన మతం మారారని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. ఆ తర్వాత సిఎస్ఐ హైస్కూల్ ఫాదర్ దగ్గర చిన్న ఉద్యోగంలో చేరారని, దేశమంతా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడుతుంటే వెంకట్ రెడ్డి మాత్రం బ్రిటిష్ వారి పంచన చేరారని విమర్శించారు.

“స్వాతంత్ర్యోద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న సమయంలో బళ్లారి కంటోన్మెంట్‌లోని బ్రిటిష్ మిలిటరీ బలగాలకు ఎద్దు, ఎనుము, ఆవు మాంసాన్ని సరఫరా చేసే కాంట్రాక్టును ఈ వైఎస్ కుటుంబమే తీసుకుంది. దేశభక్తులను అణచివేస్తున్న బ్రిటిష్ సైన్యానికి ఆహారాన్ని అందిస్తూ దేశద్రోహానికి పాల్పడిన చరిత్ర వీరిది.”

### గనుల ఆక్రమణ-వెంకట నరసయ్య దారుణ హత్య

1939–1945 మధ్య జరిగిన రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్ వారికి అనుకూలంగా వైఎస్ రాజారెడ్డి మద్రాస్ రెజిమెంట్‌లో చేరి యుద్ధంలో పాల్గొన్నారని, అయితే జపాన్ సైన్యం బాంబుల దాడికి భయపడి మిలిటరీ నుంచి పారిపోయి వచ్చారని ఎమ్మెల్సీ ఆరోపించారు. రాజారెడ్డి చదువు అబ్బక గూండాయిజం, అరాచకాలను వృత్తిగా మార్చుకున్నారని మండిపడ్డారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని మంగంపేట ముగ్గురాళ్ల మైన్స్ వ్యవహారంలో వైఎస్ కుటుంబం చేసిన దారుణం అంతా ఇంతా కాదన్నారు. వెంకట నరసయ్య అనే పద్మశాలీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తికి సొంతంగా మైన్స్ ఉండేవని, చుట్టుపక్కల ఉన్న బలం ఉన్న మైన్ ఓనర్లు ఆయనను బెదిరిస్తుండటంతో రక్షణ కోసం పులివెందుల రౌడీగా పేరొందిన రాజారెడ్డిని ఆశ్రయించారని తెలిపారు. పెట్టుబడి లేని భాగస్వామ్యం ఇస్తానని నరసయ్య ఒప్పందం చేసుకున్నారని, అయితే ఆ మైన్స్ మొత్తాన్ని తామే వశం చేసుకోవాలనే దురాశతో 15-07-1975న కడప కోటి సర్కిల్‌లో వెంకట నరసయ్యను దారుణంగా హత్య చేయించారని వివరించారు. కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నెం.144/1975 కింద వైఎస్ రాజారెడ్డి, వైఎస్ జార్జిరెడ్డిలతో పాటు మరో ఆరుగురిపై మర్డర్ కేసు నమోదైందని, రూ. 25 వేల సుపారీ ఒప్పందంతో ఈ హత్య చేయించారని ఆధారాలు బయటపెట్టారు.

### న్యాయ వ్యవస్థను మేనేజ్ చేసిన వైఎస్ కుటుంబం

వెంకట నరసయ్య హత్య తర్వాత సాక్ష్యాలు బయటపడకుండా ఉండేందుకు, హత్య చేసిన వ్యక్తిని కూడా ముత్తుకూరు సత్రం దగ్గర చంపేసిన ఘోర చరిత్ర వైఎస్ కుటుంబానిదని రాంభూపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. నాటి ఈ కేసులో వైఎస్ రాజశేఖరరెడ్డి, జార్జి రెడ్డిలను నిందితులుగా అరెస్ట్ చేశారని, ఈ కుట్రలో రాజశేఖరరెడ్డి పాత్ర 99 శాతం ఉందని ఆరోపించారు. నరసయ్య మేనల్లుడు మురళి ప్రాణభయంతో శ్రీకాకుళానికి పారిపోయి తలదాచుకున్నాడన్నారు.

చనిపోయిన వ్యక్తితో తప్పుడు మరణ వాంగ్మూలం రాయించడానికి పులివెందుల మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి కాంతిమతిని వైఎస్ కుటుంబం ప్రలోభపెట్టిందని, ఇందుకు వైఎస్సార్ మామ డాక్టర్ గంగిరెడ్డి స్వయంగా పక్కనే ఉండి తప్పుడు కాగితాలు రాయించడమే కాకుండా సాక్షి సంతకం కూడా పెట్టారని మండిపడ్డారు. దీనిపై తాను హైకోర్టు విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయగా, విచారణ జరిపి 12-02-2012న జడ్జి కాంతిమతిని సర్వీస్ నుంచి డిస్మిస్ చేస్తూ నాటి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు.

### పులివెందులలో సాగించిన అరాచకాలు

2005 అక్టోబర్ 18న పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టీడీపీ తరఫున పోటీ చేసిన తమపై దొంగ కేసులు పెట్టించి లాకప్‌లో నగ్నంగా కూర్చోబెట్టి హింసించారని రాంభూపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తమ కార్యకర్తలు గజ్జల గంగిరెడ్డి, రామకృష్ణారెడ్డి పోలీస్ కాల్పుల్లో చనిపోతే, ఆ పాపంలో వైఎస్ వివేకానందరెడ్డి స్వయంగా ముందుండి నడిపించారని, తమ ఇళ్లను తగులబెట్టించి, నాగేశ్వరరెడ్డి ఇళ్లను డైనమైట్లు పెట్టి పేల్చివేశారని నాటి విధ్వంస దృశ్యాలను గుర్తుచేశారు. గత 21 ఏళ్లుగా తాము కోర్టుల చుట్టూ తిరుగుతూ మానసిక, ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు.

# జగన్ ప్రెస్‌మీట్ పొలిటికల్ సెల్ఫ్ గోల్



- తాము అహింసావాదులమని చెప్పాలనుకుని తన కుటుంబ రక్త చరిత్రను తానే బయటపెట్టించుకున్న జగన్
- చిన్ననాటి నుంచే అరాచకాలకు, హింసావాదానికి అలవాటుపడ్డ అరాచకవాది జగన్
- తల్లిని, చెల్లిని నిర్దాక్షిణ్యంగా రోడ్డుపాలు చేసి బాంధ్యవాల విలువలు తెంచిన కఠినుడు జగన్
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

మంగళగిరి (చైతన్యరథం):ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్వహించిన ప్రెస్‌మీట్‌పై తెలుగుదేశం పార్టీ (టీడీపీ) పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం 11 సీట్లకే పరిమితమై, విపక్ష హోదా కూడా దక్కని స్థితిలో ఉన్న జగన్.. ఆ ప్రెస్‌మీట్ ద్వారా తన రాజకీయ జీవితానికి తానే స్వయంగా ‘భస్మాసుర హస్తం’ పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. మంగళవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

### ‘కుడితిలో పడ్డ ఎలుక’లా జగన్ పరిస్థితి

“జగన్ మోహన్ రెడ్డిని అవమానించాలని కాదు గానీ, ప్రస్తుతం ఆయన రాజకీయ పరిస్థితిని చూస్తుంటే అచ్చం ‘కుడితిలో పడ్డ ఎలుక’లా, ‘శ్లేష్మంలో చిక్కుకున్న ఈగ’లా తయారైంది. ఏం చేయాలో, ఎటు వెళ్లాడో తెలియక ఆయన కొట్టుమిట్టాడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో ‘సూది పోయిందని సోది అడిగితే, పాత నేరాలన్నీ బయటపడ్డాయట’ అనే సామెతలా జగన్ వ్యవహారం ఉంది. తనపై ఉన్న పాత అవినీతి, అరాచకాలు, హింసావాదంపై ప్రజల్లో మళ్లీ చర్చ జరిగేలా ఆయనే స్వయంగా కొరివితో తల గోక్కున్నారు.”

### దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది..

“తన కుటుంబమంతా అహింసావాదులని, రక్తం చూస్తే కళ్లు తిరిగి పడిపోతామని జగన్ ప్రెస్‌మీట్‌లో గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం. ఒక చెంప కొడితే రెండో చెంప చూపించే జాతి తమదంటూ ఆయన మాట్లాడిన మాటలు, దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయి. ఫ్యాక్షనిజం బ్యాక్‌గ్రౌండ్ పెట్టుకుని ఇలాంటి మాటలు మాట్లాడితే ప్రజలు నమ్ముతారా? జగన్ ఎప్పుడు ప్రెస్‌మీట్ పెట్టినా అది ఆయనకు ఆయనే వేసుకునే ‘సెల్ఫ్ గోల్’ అవుతుంది.”

### సతీష్ రెడ్డి వ్యాఖ్యలను గుర్తుచేసిన వర్ల

“గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సతీష్ రెడ్డి స్వయంగా ఏం మాట్లాడారో జగన్‌కు గుర్తుందా? మీ తాత రాజారెడ్డి, మీ తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి రాజకీయంగా స్థిరపడటానికి అడ్డొచ్చిన వారిని వందల సంఖ్యలో వేటాడి చంపించారని మీ సొంత మనుషులే గతంలో ఒప్పుకున్నారు. దీనికి మీ సమాధానం ఏంటి? మీ కుటుంబ రక్తచరిత్రకు, నిన్నటి మీ ప్రెస్‌మీట్ మాటలకు ఏమైనా సంబంధం ఉందా?” అని వర్ల రామయ్య ప్రశ్నించారు.

### సీబీఐకి దొరికి చిప్పకూడు తిన్నావు...

మాది ఎవరినీ చెంప దెబ్బ కూడా కొట్టని అహింసా కుటుంబం అని ప్రెస్‌మీట్‌లో సిగ్గు లేకుండా చెప్తున్నావు. నీకు పార్లమెంట్‌కు పోటీ చేయాలని ఆశ పుట్టి.. “బాబాయ్ నువ్వు తప్పుకో, నేను పోటీ చేస్తా” అంటే, ఆ నాడు వివేకానంద రెడ్డి “ఇంకా రెండేళ్లు టైం ఉందిరా, ఆ తర్వాత నువ్వే చేద్దువుగాని” అన్నందుకు ఆయన్ను లాగి చెంప మీద కొట్టింది నువ్వు కాదా జగన్? “కొడతావేంట్రా” అని ఆయన నిలదీస్తే.. మళ్లీ రెండోసారి లాగి కొట్టావు. “వివేకాపై రెండుసార్లు చేయి చేసుకున్న జగన్” అనే ప్రెస్ క్లిప్పింగులు, ఆధారాలు ఇప్పటికీ ఉన్నాయన్నారు. నీ మనస్తత్వం అంతా హింస, అవినీతి. మీ నాన్న ముఖ్యమంత్రి పదవిని అడ్డుపెట్టుకుని లక్ష కోట్లు దండుకున్నావు. సీబీఐకి దొరికిపోయి చంచల్‌గూడ జైల్లో 16 నెలలు రిమాండ్ ఖైదీగా చిప్పకూడు తిన్నావు.

### వివేకా హత్య కేసుపై ఘాటు విమర్శలు

“సొంత బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డిని గొడ్డలితో నరికి చంపిస్తే.. గుండెపోటు అంటూ డ్రామాలు ఆడారు. అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉండి సీబీఐ విచారణ కావాలని హైకోర్టులో రిట్ పిటిషన్ వేసిన జగన్, ముఖ్యమంత్రి కాగానే ఆ పిటిషన్‌ను ఎందుకు ఉపసంహరించుకున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి. ముద్దాయిలను కాపాడటానికే ఆనాడు అఫిడవిట్ దాఖలు చేశారు. సొంత తల్లిని, ఆస్తిలో వాటా అడిగిందని చెల్లిని దూరం పెట్టిన కఠిన మనస్తత్వం జగన్ ది.”

### అందుకే వైఎస్సార్ బెంగళూరు ప్యాలెస్‌కే పరిమితం చేశారు

“జగన్ ప్రవర్తన, అరాచక స్వభావం వల్ల తన ముఖ్యమంత్రి పదవికే ముప్పు వస్తుందని భావించి, ఆయన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి బతికున్నప్పుడు జగన్‌ను హైదరాబాద్‌లో ఉండనివ్వకుండా బెంగళూరు ప్యాలెస్‌కు పరిమితం చేసింది నిజం కాదా? తండ్రి శవం ఇంటికి చేరకముందే ముఖ్యమంత్రి కావాలనే తపనతో ఎమ్మెల్యేల సంతకాలు సేకరించిన అసాంఘిక శక్తి జగన్” అని మండిపడ్డారు.

“గతంలో 151 సీట్లు ఇచ్చిన ప్రజలే, నిన్నటి ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు పరిమితం చేసి జగన్‌ను ఘోరంగా తిరస్కరించారు. ఇప్పటికైనా మాయమాటలు, అబద్ధపు వాగ్దానాలు ఆపాలి. ఇలాంటి ఫ్యాక్షన్ రాజకీయాల నుంచి ఆంధ్రప్రదేశ్ ఓటర్లంతా జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలి” అని వర్ల రామయ్య పిలుపునిచ్చారు.



బుధవారం 27 మే 2026 I
చైతన్యరథం


## జోన్ - 1 (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)

# నర్సీపట్నంలో మహానాడుకు ముమ్మర ఏర్పాట్లు

నర్సీపట్నం (చైతన్యరథం): అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నం నియోజకవర్గంలో మే 27, 28వ తేదీల్లో రెండు రోజుల పాటు 10 క్లస్టర్లలో పండుగ వాతావరణంలో జరగనున్న టీడీపీ మహానాడుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక బొడ్డేపల్లి పద్మావతి ఫంక్షన్ హాల్లో 7, 8 క్లస్టర్ల పరిధిలో జరుగుతున్న సన్నాహక ఏర్పాట్లను టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, నర్సీపట్నం నియోజకవర్గ మహానాడు పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి చప్పల్ల శ్రీను, పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతకాయల రాజేష్ పరిశీలించారు. తొలిసారిగా ఎంతో ప్రతిష్టాత్మకంగా డిజిటల్ విధానంలో మహానాడును నిర్వహిస్తుండటంతో, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను నేతలు దగ్గరుండి పర్యవేక్షించారు.



## పసుపు పండుగలో పార్టీ కుటుంబ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొనాలి

కాకినాడ (చైతన్యరథం): నేటి నుంచి ప్రారంభం అవుతున్న తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ మహానాడుకు తెలుగుదేశం పార్టీ కుటుంబ శ్రేణులు అందరూ ఉత్సాహంగా పాల్గొనాలని కాకినాడ రూరల్ నియోజకవర్గం పార్టీ ప్రత్యేక పరిశీలకులు గన్ని కృష్ణ పిలుపునిచ్చారు. స్క్రీన్ లు, వసతులు తదితర ఏర్పాట్లను మంగళవారం గన్ని కృష్ణ మరియు కాకినాడ రూరల్ నియోజకవర్గం కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి బాబి స్వయంగా పరిశీలించారు. వినూత్న రీతిలో తెలుగుదేశం పార్టీ నిర్వహించబోయే డిజిటల్ మహానాడు కార్యక్రమం ఒక చరిత్ర సృష్టించనుందని, ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుదుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాదని, కార్యకర్తలే అధిష్టానం అన్న నారా లోకేష్ మాటలను జ్ఞాపకానికి తెచ్చుకొని పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# మహానాడుకు 150 అడుగుల మహా కటౌట్




విజయవాడ (చైతన్యరథం): టీడీపీ మహానాడును పురస్కరించుకుని పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బుద్దా వెంకన్న ఆధ్వర్యంలో రూ.18 లక్షల వ్యయంతో రూపొందించిన 150 అడుగుల భారీ కటౌట్ విజయవాడ పరిసర ప్రాంత ప్రజల్ని విశేషంగా ఆకట్టుకుంటుంది. బుధవారం నుంచి జరగబోయే పసుపు పండుగను జరుపుకునేందుకు ఇప్పటికే సిద్ధం కాగా... కృష్ణా నదిలోని సీతమ్మ వారి పాదాలు వద్ద ఉన్న ఇసుక దిబ్బలపై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్, పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌తో కూడిన 150 అడుగుల కటౌట్‌ను టీడీపీ నాయకుడు బుద్దా వెంకన్న ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. మహానాడు అంటే టీడీపీ కార్యకర్తలకు నాయకులకు పెద్ద పండుగ లాంటిదని, ఈ ఏడాది ఆన్‌లైన్ ద్వారా నిర్వహించే మహానాడు కోసం లక్షలాది పార్టీ కార్యకర్తలు ఎదురుచూస్తున్నారని అన్నారు. హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహిస్తున్న మహానాడు గిన్నీస్ బుక్ రికార్డుగా నిలవనుందని ఈ సందర్భంగా బుద్దా వెంకన్న వెల్లడించారు.

ఈ రాష్ట్రంలో వైఎస్ కుటుంబం ఫ్యాక్షనిజాన్ని నమ్ముకుంటే చంద్రబాబు అభివృద్ధిని నమ్ముకున్నారని, చంద్రబాబు విజన్ చూసే ఇతర రాష్ట్రాల్లోని సీఎంలు సైతం ఆయనను స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు గురించి వైసీపీ పిల్ల కాకులు సైతం రెచ్చిపోయి మాట్లాడుతున్నాయని నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని లేదంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని బుద్దా వెంకన్న హెచ్చరించారు. వైసీపీని ప్రజలు నమ్మడం లేదని, అయినా సిగ్గులేకుండా అబద్దాలు ప్రచారం చేస్తూ కూటమిపై ఆరోపణలు చేస్తున్నారని వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో భారీ పెనుగాలులు వీస్తుండంతో... ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా తాను ఏర్పాటు చేసిన 150 అడుగుల కటౌట్‌ను అధికారుల సూచన మేరకు తొలగించడం జరిగిందని బుద్దా వెంకన్న వెల్లడించారు.

## హైబ్రిడ్ మహానాడును విజయవంతం చేయాలి : జీసీసీ ఛైర్మన్ కిడారి




గాజువాక (చైతన్యరథం) : నేడు, రేపు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హైబ్రిడ్ మహానాడును విజయవంతం చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి మరియు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... మహానాడు పార్టీకి దిశానిర్దేశం చేసే అత్యంత కీలక కార్యక్రమమని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మహానాడును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం మరియు పార్టీ బలోపేతానికి సంబంధించిన కీలక అంశాలపై మహానాడులో సమగ్ర చర్చలు జరగనున్నాయని తెలిపారు. గాజువాక నియోజకవర్గ పరిధిలోని ప్రతి క్లస్టర్‌లో ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసి, మహానాడు కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలకు వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు తాగునీరు, కూర్చునే సదుపాయం తదితర అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇంటింటికీ మహానాడు చేరేలా ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని వీక్షించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు రాష్ట్ర ప్రగతికి సంబంధించిన ముఖ్యాంశాలను ప్రజలకు వివరించనున్నట్లు చెప్పారు. గాజువాక నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరై పార్టీ ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్, టీడీపీ నాయకులు పులి రమణారెడ్డి, గంధం శ్రీను, బొండా జగన్, మహిళా నాయకులు, డైరెక్టర్లు, క్లస్టర్ ఇంచార్జులు తదితరులు పాల్గొన్నారు.

# 73 క్లస్టర్లలో టీడీపీ మహానాడు సంబరాలు

**●హైబ్రిడ్ విధానంలో నిర్వహణతో ప్రపంచ రికార్డు దిశగా అడుగులు**

**●టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున**



విజయనగరం (చైతన్యరథం): విజయనగరం పార్లమెంట్ పరిధిలోని 73 క్లస్టర్లలో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాలు పెద్దఎత్తున పండగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షులు కిమిడి నాగార్జున తెలిపారు. పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ఒకే లక్ష్యంతో ముందుకుసాగి మహానాడును విజయవంతం చేయాలన్నారు.మంగళవారం విజయనగరం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ... క్లస్టర్ స్థాయిలో మహానాడు నిర్వహించడం పార్టీ మరింత బలోపేతం అవడానికి దోహదపడుతుందన్నారు. హైబ్రిడ్ విధానంలో మహానాడు నిర్వహించడం ద్వారా ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందే విధంగా టిడిపి కార్యక్రమాలు సాగుతున్నాయని పేర్కొన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ గ్రామస్థాయి కార్యకర్తలను కూడా మహానాడులో భాగస్వాములను చేయడం తెలుగుదేశం పార్టీ ప్రత్యేకత అని చెప్పారు. సామాన్యుడిని జాతీయ నాయకుడిగా తీర్చిదిద్దేది టీడీపీకే సాధ్యమన్నారు. సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన వారిని జాతీయ స్థాయి నాయకులుగా తీర్చిదిద్దిన చరిత్ర టిడిపిదేనని కిమిడి నాగార్జున అన్నారు. కార్యకర్తే పార్టీకి వెన్నెముక అని నమ్మే ఏకైక పార్టీ తెలుగు దేశం పార్టీ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి, మంత్రి నారా లోకేష్ యువ నాయకత్వంతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. గూగుల్, రాయల్ ఎన్‌ఫీల్డ్, టీసీఎస్ వంటి ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనమన్నారు.

**సంక్షేమం - అభివృద్ధి కలిసిన పాలన**

ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ మరోవైపు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. గ్రామీణ స్థాయి నుంచి గ్లోబల్ స్థాయి వరకు ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. సామాన్యుడి చేతిలో పసుపు జెండా పెడితే... దేశాన్ని నడిపే నాయకుడు తయారవుతాడు అని పేర్కొన్నారు. ఇది మహానాడు కాదు... ఇది తెలుగు దేశం పార్టీ శక్తి ప్రదర్శన అని కొనియాడారు. చంద్రబాబు విజన్... లోకేష్ మిషన్... ఏపీ గ్లోబల్ డెస్టినేషన్ అన్నారు. విజయనగరం పార్లమెంట్ పరిధిలోని 73 క్లస్టర్లు... ఒకే నినాదం... ప్రజల గుండెల్లో టీడీపీ అని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రపంచ కంపెనీలు ఏపీ వైపు... అభివృద్ధి బాటలో తెలుగుదేశం ముందుకు సాగుతుందన్నారు.

## విజయనగరంలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ 2026




విజయనగరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వి.టి.అగ్రహారంలోని ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో నిర్వహించిన "క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ – 2026"లో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ కార్యక్రమం ద్వారా ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులు మరియు నిరుద్యోగ యువతకు వివిధ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రయత్నాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు.

## పెనుగాలుల బీభత్సం... నేలకొరిగిన భారీ వృక్షాలు



బలిజిపేట (చైతన్యరథం): బలిజిపేట మండలంలో మంగళవారం సాయంత్రం వీచిన పెనుగాలుల బీభత్సానికి అపార నష్టం జరిగింది. బలిజిపేట, పలగర, వెంగాపురం, తుమరాడ గ్రామాల ప్రధాన రహదారుల్లో భారీ వృక్షాలు, 8 విద్యుత్తు స్తంభాలు విరిగిపోయి రోడ్డుకు అడ్డంగా వాలిపోయాయి. ఉన్నత పాఠశాల నుంచి వెంగాపురం సంత తోట వరకు ఉన్న భారీ వృక్షాలు, మూడు విద్యుత్తు స్తంభాలు విరిగిపోయి రోడ్డుపై పడిపోయాయి. తుమరాడ, వెంగాపురం, పలగర గ్రామాల్లో మరో 5 విద్యుత్తు స్తంభాలు విరిగిపోయాయి. ట్రాఫిక్ స్తంభించిపోవడంతో బలిజిపేట మండల కేంద్రానికి రావాల్సిన ఆర్టీసీ బస్సులు, ఆటోలు మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు వెంగాపురం సంతతోట నుంచే వెనుతిరిగాయి. విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పునరుద్ధరణ పనుల్లో ట్రాన్స్కో ఏఈ సింహాచలం, సిబ్బంది, ఎస్సై సింహాచలం, పోలీసులు పాల్గొన్నారు.




చైతన్యరథం

## జోన్ - 2 (కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)

# పసుపు పండుగకు నగరం సిద్ధం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

- డిజిటల్ మహానాడుతో చరిత్ర సృష్టించనున్న టీడీపీ
- మహిళా సాధికారత, సాంకేతిక విజన్, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా మహానాడు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న డిజిటల్ మహానాడుకు రాజమహేంద్రవరం నగరం సిద్ధమైంది. నగరంలోని హోటల్ జగదీశ్వరీలో సహ నగరంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించనున్న డిజిటల్ మహానాడుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. భారీ ఎల్ఈడి స్క్రీన్లు, ఆధునిక సౌండ్ సిస్టమ్, ఇంటర్నెట్ కనెక్టివిటీ, కార్యకర్తల కోసం ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు, తాగునీరు, భోజన సదుపాయాలు తదితర అన్ని సమగ్రంగా సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కేడర్తో హోటల్ జగదీశ్వరీలో నిర్వహించిన సమావేశానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, పరిశీలకులు మెట్ల రమణబాబు హాజరై కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. మహానాడు కార్యక్రమాలను ప్రతి కార్యకర్త గౌరవప్రదంగా, క్రమశిక్షణతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాడు కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాదని, అది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సంక్షేమ దిశను నిర్దేశించే మహా వేదిక అని పేర్కొన్నారు. పార్టీ స్థాపకులు నందమూరి తారకరామారావు ఆవిష్కరించిన ఆత్మగౌరవ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తూ ప్రతి ఏడాది మహానాడు నిర్వహించడం పార్టీకి ఒక సంప్రదాయమని తెలిపారు. దేశ రాజకీయ చరిత్రలోనే తొలిసారిగా అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ డిజిటల్ వేదికపై మహానాడు నిర్వహించడం తెలుగుదేశం పార్టీ దూరదృష్టికి నిదర్శనమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1,848 క్లస్టర్లలో ఏకకాలంలో డిజిటల్ విధానంలో పార్టీ శ్రేణులను అనుసంధానిస్తూ ప్రతి కార్యకర్తను మహానాడు వేడుకల్లో భాగస్వామిని చేయడం విశేషమన్నారు. సాంకేతికతను కేవలం ప్రసంగాలకే పరిమితం చేయకుండా, దానిని గ్రామ స్థాయి కార్యకర్త వరకు తీసుకెళ్లి వినియోగంలోకి తీసుకురావడంలో తెలుగుదేశం పార్టీ దేశ రాజకీయాల్లోనే ప్రత్యేక గుర్తింపు సంపాదించిందన్నారు. డిజిటల్ పాలన, పారదర్శక వ్యవస్థ, ఆధునిక కమ్యూనికేషన్ విధానాల అమలులో పార్టీ ఎప్పుడూ ముందంజలో ఉందని గుర్తుచేశారు. ఈ ఏడాది మహానాడు ప్రధాన థీమ్ "స్త్రీ శక్తి" కావడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని పేర్కొన్నారు. మహిళల రక్షణ, సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, రాజకీయ ప్రాధాన్యత, సామాజిక సాధికారతకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ఈ మహానాడు దేశానికి చాటి చెప్పబోతుందన్నారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

# త్వరలోనే జాతీయ స్థాయి చేనేత వస్త్ర ప్రదర్శన : ఎంపీ తంగెళ్ల

కాకినాడ (చైతన్యరథం): కాకినాడ జిల్లా కేంద్రం కాకినాడలో త్వరలో జాతీయ స్థాయి చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కాకినాడ జిల్లాలో ఉప్పాడ, పెద్దాపురం, పిఠాపురం పరిసర ప్రాంతాల్లో చేనేత రంగంపై ఆధారపడి వందలాది కుటుంబాలు జీవిస్తున్నాయని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తులకు స్థానికంగా ఆదరణ ఉన్నప్పటికీ, ఉత్పత్తులను మరింత ప్రోత్సహించి జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కాకినాడలో జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం (ఎన్హెచ్‌డీపీ) పథకం ద్వారా కాకినాడలో వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలని గత ఏడాది జూన్లో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్కు లేఖ రాసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందినవెంటనే తప్పక ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

# 'చిన్నప్పన్న' అరెస్టుతో గొడ్డలి పార్టీ బండారం బట్టబయలు

- మహానాడుతో టీడీపీ జోష్.. మండుటెండల్లోనూ శ్రేణుల పరుగులు : దేవినేని ఉమా




విజయవాడ (చైతన్యరథం): గొల్లపూడిలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు వైసీపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "నా తెలుగుదేశం – నా బాధ్యత" నినాదంతో తెలుగువారి పండుగ మహానాడును ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నాయని తెలిపారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా కార్యకర్తలు మహానాడును విజయవంతం చేయడానికి ఉత్సాహంగా సిద్ధమవుతున్నారని చెప్పారు. గత రెండేళ్ల కూటమి ప్రభుత్వ ప్రగతిని ప్రజలకు వివరించడంతో పాటు, రాబోయే మూడు సంవత్సరాలకు దిశానిర్దేశం చేసే వేదికగా ఈ మహానాడు నిలవనుందని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ–2025ను పారదర్శకంగా నిర్వహిస్తుంటే వైసీపీ సోషల్ మీడియాలో ఫేక్ ట్వీట్లు, అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని దేవినేని ఉమ మండిపడ్డారు. మంత్రి నారా లోకేష్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని, అందుకే బురదజల్లే రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. నిరుద్యోగులకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైసీపీ, ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా ఇప్పుడు టీచర్లను కించపరిచేలా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఉపాధ్యాయ సమాజాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేతలు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

"తాడేపల్లి ప్యాలెస్‌లో మొద్దునిద్రపోయిన వారు ఇప్పుడు స్వార్థ రాజకీయాల కోసం ఫేక్ ట్వీట్లతో విషప్రచారం చేస్తున్నారు" అంటూ వైసీపీ నాయకత్వంపై ఉమ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు కోర్టుల్లో 220కి పైగా కేసులు వేసినా, కూటమి ప్రభుత్వం వెనక్కి తగ్గలేదన్నారు. కేవలం 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకువచ్చి, 22 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుండటాన్ని వైసీపీ తట్టుకోలేక ఇలాంటి కుట్రలకు దిగుతోందని ఆరోపించారు.

వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలపై కూడా దేవినేని ఉమ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పదో తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీతో మొదలైన అరాచకాల చరిత్ర ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటపడుతోందన్నారు. "గొడ్డలి పార్టీ" నేతల దందాలు ప్రజల ముందుకు వస్తున్నాయని, ముఖ్యంగా పీఏ చిన్నప్పన్న వ్యవహారంలో వందల కోట్ల అక్రమాలు బయటపడుతున్నాయని తెలిపారు. విచారణలో ప్రజలు విస్తుపోయేలా భారీ ఆస్తుల వివరాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని వందల, వేల కోట్లు అక్రమంగా దోచుకున్న వారు ప్రజాప్రతినిధుల ముసుగులో తిరిగారని, ఇప్పుడు వారి అసలు రూపం బయటపడుతోందని దేవినేని ఉమ విమర్శించారు. 2004 నుంచి సాగుతున్న అక్రమ దందాలు "చిన్నప్పన్న" అరెస్టుతో ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని సంచలన విషయాలు బయటపడతాయని హెచ్చరించారు.

# ఏపీఎల్ -5 సీజన్‌కు వేళాయె

- 3వేదికలు 32 మ్యాచ్‌లు... ఏపీఎల్‌లో మరోసారి అలరించనున్న ఆటగాళ్లు
- జూన్ 9 నుండి విశాఖ వేదికగా ఏపీఎల్ ప్రారంభం
- ఫైనల్ మ్యాచ్‌కు వేదికగా మంగళగిరి

విజయవాడ (చైతన్యరథం): దేశవ్యాప్తంగా ఐపీఎల్‌కు ఏ విధమైన ప్రాధాన్యత సంతరించుకుందో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపీఎల్‌కు ప్రతి సంవత్సరం అభిమానుల ఆదరణ పెరుగుతూ వస్తుంది. ఈ తరుణంలోనే ఏపీఎల్ ఐదవ సీజన్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈసారి మూడు వేదికలలో ఏపీఎల్‌ను జరపాలని గవర్నింగ్ కౌన్సిల్ మరియు ఏసీఏ నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం, కడప, మంగళగిరి వేదికలుగా 32 మ్యాచ్‌లు జరగనున్నాయి. జూన్ 9 నుండి ఐపీఎల్ 5వ సీజన్ ప్రారంభం కానుంది మూడు వేదికల్లోనూ డే అండ్ నైట్ మ్యాచ్‌లు జరగనున్నాయి జూన్ 9 నుండి 14 వరకు విశాఖ వేదికగా 11 మ్యాచ్‌లు జరగనున్నాయి. జూన్ 17 నుండి 21 వరకు కడప వేదికగా 9 మ్యాచ్‌లు జరగనున్నాయి. మంగళగిరి వేదికగా జూన్ 24 నుండి 30వ తారీకు వరకు 12 మ్యాచ్‌లు జరుగుతాయని తెలిపారు. ప్లేయర్ల ప్రయాణ మరియు విశ్రాంతికి నాలుగు రోజులు కేటాయించారు.

ఈసారి మ్యాచ్‌లన్నీ జియో హాట్ స్టార్ ద్వారా లైవ్ స్ట్రీమింగ్ ఇవ్వనున్నట్లు ఏసీఏ తెలిపింది. ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు ఏపీఎల్ ద్వారా కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేసే విధంగా... కొత్తవారికి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ నుండి పలు ఐపీఎల్ టీమ్స్‌లో ఆడుతూ... అద్భుత ప్రదర్శన కనపరిచిన రికీ భూయ్, బండారు అయ్యప్ప, ఇటీవల ఢిల్లీ క్యాపిటల్స్ తరపున డెబ్యూ చేసిన త్రిపురణ విజయ్, పంజాబ్ టీం సభ్యుడిగా ఉన్న పైలా అవినాష్ అండర్ 19 ఇండియా టీంలో ఆడిన రషీద్ లాంటి ప్లేయర్స్ ఏపీఎల్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. గత సీజన్స్ అన్ని మ్యాచ్‌లను విశాఖపట్నం స్టేడియం వేదికగానే జరిగాయని, ఈసారి రాష్ట్రంలోని అన్ని స్టేడియాల్ని డెవలప్ చేసే విధంగా కడప, మంగళగిరి స్టేడియంల లోనూ మ్యాచ్‌లను నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం విశేషం. ఈసారి ఫైనల్ మ్యాచ్ కూడా మంగళగిరిలోనే జరగడంతో మంగళగిరిలో కూడా మంచి ఇంటర్నేషనల్ తరహా మ్యాచ్‌లు నిర్వహించేందుకు క్రికెట్ స్టేడియం సిద్ధం చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

# కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా అండగా ఉంటాం : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం): 90వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్ మంగళవారం పెదకూరపాడు మండల కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 40 లక్షల రూపాయలతో నిర్మించిన కల్వర్టు సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... గ్రామాలకు లింక్ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నియోజకవర్గంలో ఇప్పటికే 60శాతం రోడ్లను నిర్మించామన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని ముఖ్యమంత్రి గారికి వివరిస్తామన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో అవసరమైన నిధులను తెచ్చి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. 27,28 తేదీలలో నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో క్లస్టర్ల వారిగా జరగనున్న మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్న ఆయన... ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. ఇప్పటివరకు గ్రామాభివృద్ధి సంక్షేమం కోసం 33.42 కోట్ల రూపాయలను ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. గ్రామంలోని కార్యకర్తల ఇళ్లలో జరిగిన కార్యక్రమాల నేపథ్యం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.






## జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

# మహానాడు వేడుకలను విజయవంతం చేయాలి : చీఫ్ విప్ జీవీ

**●పసుపు పండుగకు ముస్తాబైన వినుకొండ నియోజకవర్గం... ప్రతి గ్రామం నుండి తరలిరావాలని పిలుపు**



వినుకొండ (చైతన్యరథం): తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారకరామారావు ఉన్నత ఆశయాల సాధనే ధ్యేయంగా... పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 'స్వర్ణాంధ్ర విజన్ 2047' స్వప్నాన్ని సాకారం చేసే దిశగా మే 27, 28 తేదీల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరగబోయే మహానాడుకు వినుకొండ నియోజకవర్గం సర్వసన్నద్ధమైంది. పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ నేతృత్వంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరగనున్న ఈ మహానాడు పండుగ ఏర్పాట్లను ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జి.వి. ఆంజనేయులు స్వయంగా పర్యవేక్షించారు. నియోజకవర్గవ్యాప్తంగా పసుపు జెండాలు, ప్రచార పటాలు, తోరణాలతో మహానాడు ప్రాంగణాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశామని, తరలివచ్చే కార్యకర్తలకు, అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులతో పాటు ప్రత్యేక భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... నాడు అన్నగారు వేసిన బలమైన పునాది, నేడు చంద్రబాబు నాయుడు చూపిస్తున్న ప్రగతి బాట, రేపటి తరం భవిష్యత్తు కోసం లోకేష్ బాబు పడుతున్న తపనను గుండెల్లో నింపుకుని వినుకొండ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు నుండి పసుపు సైన్యం భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సమస్యల అధిగమనానికి సాంకేతికతను జోడించి అంతర్జాలం ద్వారా నిర్వహిస్తున్న ఈ మహానాడు కోసం నియోజకవర్గ పరిధిలో మొత్తం 13 క్లస్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా మండలాల పరిధిలోని ముఖ్య స్థలాలలో ఈ సమావేశాలు జరుగుతాయని ఆయన వివరించారు. ఈ మహానాడు వేదికగా ఏర్పాటు చేసిన క్లస్టర్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయి అంశాలపై విస్తృతంగా చర్చించి తీర్మానాలను ఆమోదిస్తారని, ఆ తీర్మానాలను రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకువెళతారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర, జాతీయ పార్టీ నాయకత్వం చేసే దిశా నిర్దేశక ప్రసంగాలను స్పష్టంగా వీక్షించేందుకు ఆయా క్లస్టర్ల మహానాడు వేదికల వద్ద భారీ తెరలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఏపీఐఐసీ కాలనీవాసులకు ఎంపీ కేశినేని శివనాథ్ గుడ్ న్యూస్

**●దశాబ్దాల కాలం నుంచి ఉన్న రిజిస్ట్రేషన్ సమస్యపై ఎంపీ చిన్ని ప్రత్యేక చొరవ**

**●500 కార్మిక కుటుంబాలకు చేకూరనున్న లబ్ధి**

**●ఏపీఐఐసీ కాలనీవాసుల సమస్యపై సిఎస్ సాయి ప్రసాద్‌తో ప్రత్యేక సమావేశం**



విజయవాడ (చైతన్యరథం): సిఎస్ క్యాంప్ కార్యాలయంలో ఏపీఐఐసీ కాలనీ వాసుల రిజిస్ట్రేషన్ సమస్యపై సి.ఎస్ సాయిప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు పలువురు అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ... ఏపీఐఐసీ కాలనీ వాసుల సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఏపీఐఐసీ కాలనీలో ఆటోనగర్ కార్మికుల కోసం గతంలో నిర్మాణం చేసిన క్వార్టర్స్ కేవలం ప్లింత్ ఏరియా మాత్రమే రిజిస్ట్రేషన్ జరిగిందని ముందు వెనక ఉన్న స్థలాన్ని ఖాళీగానే వదిలేశారని ప్రభుత్వాలు మారిన ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా అలాగే విడిచి పెట్టారని తెలిపారు. ఏపీఐఐసీ కాలనీవాసులు చాలా కాలం నుండి చాలీచాలని నివాసాలతో ఇబ్బంది పడుతున్నారని ఈ రిజిస్ట్రేషన్ జరిగితే ఈడబ్ల్యూఎస్‌కు ఎమ్ఐజిలకు న్యాయం జరుగుతుందని ఎంపీ చిన్ని తెలిపారు. గత టీడీపీ సమయంలోనే ఈ విషయంపై ఒక స్పష్టత వచ్చిందని గడచిన వైసీపీ హయాంలో దీన్ని పూర్తిగా పక్కదారి పట్టించారని అన్నారు. మళ్లీ తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. మంగళవారం జరిగిన సమావేశంలో సి.ఎస్ సాయి ప్రసాద్ సానుకూలంగా స్పందించి రీ సర్వే చేయించాలని సర్వే ఆధారంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలని అంతా పూర్తయ్యాక త్వరలోనే ఈ విషయం క్యాబినెట్లో పెట్టాలి అని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లుగా ఎంపీ తెలియజేశారు.

# లోకేశ్ ఎదుగుదల చూసి జగన్ భయపడుతున్నాడు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట (చైతన్యరథం): తన అంచనాలకు అందనివిధంగా రాష్ట్రంలో, జాతీయరాజకీయాల్లో లోకేశ్ ఎదుగుతున్న తీరుతో జగన్‌లో భయం మొదలైందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. తన పనితీరు, సమర్థతతో టీడీపీ యువనేత అటు ప్రజల్లో, ఇటు ప్రభుత్వంలో ఇప్పటికే మంచి పట్టు సాధించి, తన రాజకీయ జీవితానికి ముగింపు పలికే స్థాయికి చేరాడన్న ఈర్ష్యతోనే జగన్, లోకేశ్ ను లక్ష్యంగా చేసుకొని నిరాధార ఆరోపణలు చేస్తున్నాడని ప్రత్తిపాటి పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక టీడీపీ నేతలతో కలిసి తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. లోకేశ్, చంద్రబాబులపై జగన్ విషప్రచారం.. మహానాడు నిర్వహణ.. ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవాకార్యక్రమాలు సహా పలు అంశాలపై ఆయన స్పందించారు.

**ఉక్రోషంతోనే జగన్ నిరాధార ఆరోపణలు**

ఐదేళ్లు అధికారంలో ఉండి జగన్ చేయలేని దాన్ని, లోకేశ్ నెలల వ్యవధిలో సాకారంచేసి 15వేలకు పైగా నిరుద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాడని ప్రత్తిపాటి చెప్పారు. తాను సృష్టించిన అడ్డంకులు, కోర్టుల్లో వేసిన 200కు పైగా కేసుల్ని దాటుకొని మరీ లోకేశ్ మెగా డీఎస్సీని అమలుచేశాడన్న ఉక్రోషంతోనే జగన్ నిరాధార ఆరోపణలకు తెగబడ్డాడన్నారు. ఇదే విధంగా చంద్రబాబు, లోకేశ్ లు ప్రభుత్వ ఉద్యోగాలన్నీ భర్తీచేసి, 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీని నెరవేరిస్తే యువత దృష్టిలో తాను ఎప్పటికీ శత్రువుగానే మిగిలిపోతాన్న భయమే జగన్‌తో దుష్ప్రచారం చేయిస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. తాను యువత జీవితాలను మత్తులో ముంచితే, లోకేశ్ వారిని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేయడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతునాడన్నారు. విషప్రచారంతో ప్రజల్ని నమ్మించాలన్న లక్షణం జగన్ రక్తంలోనే ఉందని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకీయాల్లో వేగంగా ఎదుగుతున్న లోకేశ్‌కు చెక్ పెట్టాలన్న దురాలోచనతో పాటు, చంద్రబాబు, లోకేశ్‌ల కష్టంపై, ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న పాజిటివ్ నెస్‌పై నెగటివ్ ప్రచారంతో లబ్ధిపొందాలన్నదే జగన్ తాపత్రయమని



ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

**హైబ్రిడ్ మోడ్ మహానాడుకు గిన్నిస్ రికార్డ్స్ పురస్కారం..**

దేశంలోనే తొలిసారి టీడీపీ నిర్వహిస్తున్న హైబ్రిడ్ మోడ్ మహానాడు గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కనుందని, ఎల్ఈడీ స్క్రీన్స్, డిజిటల్ అటెండెన్స్, వంటి విభిన్న ఆలోచనలతో ఈ మహానాడు పార్టీ చరిత్రలో ప్రత్యేకస్థానం పొందుతుందని ప్రత్తిపాటి తెలిపారు. దేశ ఆర్థిక పరిరక్షణ కోసమే వినూత్న విధానంలో ఈసారి టీడీపీ పండగను సరికొత్తగా నిర్వహించాలని అధినేత చంద్రబాబు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ ఆలోచన చేశారన్నారు.

# మైలవరంలో ఈదురు గాలుల బీభత్సం

**● ప్రజలకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు భరోసా**

**● జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్‌కి వివరించిన ఎమ్మెల్యే**



మైలవరం (చైతన్యరథం): మైలవరం నియోజకవర్గంలో అకస్మాత్తుగా వచ్చిన ఈదురు గాలులు, భారీ వర్షంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రకృతి వైపరీత్యంతో మైలవరం పట్టణంతో పాటు పలు గ్రామాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. బలమైన గాలుల ధాటికి పలు ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి, రేకుల షెడ్లు కూలిపోయాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు చీకట్లోనే గడపాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించారు. మైలవరం పట్టణంలో ద్విచక్రవాహనాన్ని స్వయంగా నడుపుతూ నష్టపోయిన ప్రాంతాలను మంగళవారం స్వయంగా పరిశీలించి బాధితులను పరామర్శించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, ఐ.ఏ.ఎస్‌తో ఫోన్లో మాట్లాడి జరిగిన నష్టాన్ని వివరించారు. ప్రభుత్వ అధికారులతో మాట్లాడి వెంటనే నష్టాన్ని అంచనా వేయాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు బాధితులకు హామీ ఇచ్చారు. నష్టపోయిన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు. ప్రజలు అధైర్యపడవద్దని, ప్రభుత్వం మీ వెంటే ఉందని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ధైర్యం చెప్పారు. ఈ మేరకు రెవిన్యూ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఒత్తిడితో కూడిన జీవనశైలిలో జర్నలిస్టులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : యార్లగడ్డ

**●దివంగత జర్నలిస్ట్ ఏబీయన్ పూర్ణ స్మారకార్థం... అమరావతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం ఉచిత వైద్య శిబిరం**



విజయవాడ (చైతన్యరథం): అమరావతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో దివంగత జర్నలిస్ట్ ఏబీయన్ పూర్ణ స్మారకార్థం అక్కినేని ఆస్పత్రిలో జర్నలిస్టుల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 20 రకాల వైద్య పరీక్షలతో కూడిన ఈ శిబిరాన్ని గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ అక్కినేని మణి, అమరావతి ప్రెస్‌క్లబ్ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ.. జర్నలిజంలో విలువలకు ప్రాధాన్యత ఇస్తూ అందరితో కలిసి పని చేసిన వ్యక్తి ఏబీయన్ పూర్ణయాని కొనియాడారు. పూర్ణ ముందుగానే అనారోగ్యాన్ని గుర్తించి అక్కినేని వంటి ఆస్పత్రికి ముందే వచ్చి ఉంటే.. ఈరోజు మన మధ్యన ఉండేవాడని అన్నారు. జర్నలిజంలో విలువల కోసం పనిచేసిన ఏబీయన్ పూర్ణ జ్ఞాపకార్థం మెడికల్ క్యాంపు చేపట్టడం అభినంద నీయమన్నారు. నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో జర్నలిస్టులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ముందస్తు పరీక్షల ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని సూచించారు. నేడు అన్ని రంగాల్లో జలసీ పెరిగిపోతుందని కానీ ఒక్క ఉపాధ్యాయులు మాత్రమే తన విద్యార్థి తనకన్నాపై స్థాయికి ఎదగాలని కోరుకుంటారని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుచూపు వల్లే నేడు ఐటీ రంగంలో తెలుగువారు ప్రపంచస్థాయిలో రాణిస్తున్నారని గుర్తు చేశారు.

# మహానాడును విజయవంతం చేయండి : బి.టి నాయుడు



పల్నాడు జిల్లా (చైతన్యరథం): పల్నాడు జిల్లాలో మహానాడు కార్యక్రమం విజయవంతం చేయడానికి సమిష్టిగా కృషి చేయాలని జోనల్ ఇన్‌చార్జ్ బి.టి నాయుడు సూచించారు. జోనల్ ఇన్‌చార్జ్‌గా నియమితులైన సందర్భంగా పల్నాడు జిల్లా ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఆయన... ఈనెల 27,28 తేదీల్లో జరగనున్న మహానాడు కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, యరపతినేని శ్రీనివాసరావు, భాష్యం ప్రవీణ్, చదలవాడ అరవింద బాబు, పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ జానీ సైదా తదితరులు పాల్గొన్నారు.




## జోన్ - 5 (నంద్యాల, కర్నూలు, హిందూపూరం, అనంతపురం, కడప)

# ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో దశాబ్దాల నిరీక్షణకు తెర

**●హంపాపురం-చిగిచెర్ల మార్గంలో బీటీ రోడ్డు నిర్మాణం**

**●పండుగ వాతావరణంలో వర్షంలోనే బిటి, సిసి రోడ్ల ప్రారంభోత్సవాలు**

**●ఎమ్మెల్యే సునీతకు గ్రామస్తుల ఘన స్వాగతం, కృతజ్ఞతలు**



రాప్తాడు (చైతన్యరథం): గత కొన్ని దశాబ్దాలుగా గుంతలు పడ్డ మట్టి రోడ్డులో నరకం చూసిన ప్రజలకు ఉపశమనం లభించింది. ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో గ్రామస్తుల్లో ఆనందం కనిపించింది. రాప్తాడు మండలం, హంపాపురం గ్రామం నుంచి చిగిచెర్ల గ్రామంలోకి వెళ్లే మార్గంలో గుంతలు పడ్డ రోడ్డుతో గత కొన్నేళ్లుగా గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల ముందు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా.. కచ్చితంగా రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆమె హంపాపురం గ్రామంలోని బీసీ హాస్టల్ సమీపం నుంచి అనంతపురం - ధర్మవరం వయా చిగిచెర్ల లింక్ రోడ్డు వరకు కోటి రూపాయలతో బీటీ రోడ్డు నిర్మించారు. అదే రోడ్డు నుంచి ఆంజనేయస్వామి దేవస్థానం వరకు మరియు గ్రామంలో రూ.33 లక్షలతో సీసీ రోడ్లు కూడా నిర్మించారు. మంగళవారం రోజు ఈ రోడ్ల ప్రారంభోత్సవాలు ఒక పండుగ వాతావరణంలో జోరుగా కురుస్తున్న వర్షంలోనే జరిగాయి. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ, టపాసులు కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. ఈనెల 28వ తేదీన పరిటాల సునీత జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న తమ కష్టాన్ని గుర్తించి రోడ్డు వేసినందుకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు. 23 నెలల కాలంలో నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా రోడ్ల నిర్మాణాలు జరిగాయన్నారు. ఏ గ్రామంలో కూడా తమకు రోడ్డు సమస్య ఉందని చెప్పని విధంగా నిధులు తీసుకొచ్చి నిర్మాణాలు చేస్తున్నట్లు చెప్పారు. హంపాపురం పరిధిలోనే రూ.2.90 కోట్లతో రోడ్ల నిర్మాణాలు చేసినట్లు చెప్పారు. ఇంత పెద్ద స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనించాలన్నారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలే గుర్తించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# ‘నన్ను ప్రశ్నించండి’ కొత్త కార్యక్రమానికి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శ్రీకారం

● ప్రజలకు ప్రశ్నించే హక్కు ఉందని వెల్లడి



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు రూరల్లో ‘నన్ను ప్రశ్నించండి’ అనే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధి దైవాంశ సంభూతుడు కాదని.. ఓటేసి గెలిపించిన ప్రజలకు ప్రశ్నించే హక్కు ఉందని చెప్పుకొచ్చారు. ‘యువతల్లో ప్రశ్నించే తత్వం రావాలని నిర్ణయించుకున్నా. నా ద్వారానే రాష్ట్ర, దేశ వ్యాప్త ఆలోచన రావాలని కోరుకుంటున్నాను’ అని తెలిపారు. నెల్లూరు కార్పొరేషన్ డీలిమిటేషన్లో పొరపాట్లు జరిగాయని తాను జోక్యం చేసుకోలేదని.. నెల్లూరు డీలిమిటేషన్‌పై కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని అన్నారు.

నెల్లూరు రూరల్లో అభివృద్ధి జరగని ప్రాంతాల్లో సిగ్గుతో తలదించుకొని స్థానిక ప్రజలను క్షమాపణలు కోరినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ‘నన్ను ప్రశ్నించండి’ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడానికి కారణమైన ముగ్గురికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రశ్నించే తత్వాన్ని ప్రజలందరూ అలవాటు చేసుకోవాలని తెలిపారు. యువత శ్రీశ్రీ, వివేకానందలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు రావాలన్నారు. నెల్లూరు డీలిమిటేషన్‌పై వైసీపీ నేతలు తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నెల్లూరు డీలిమిటేషన్‌పై పత్రికా సమావేశంలోనే నెల్లూరు కమిషనర్‌కు కాల్ చేసి తన అభ్యంతరాలను కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలియజేశారు.

నెల్లూరు డీలిమిటేషన్ విషయంలో అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని ఎమ్మెల్యే తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎవరు పోటీ చేయాలన్న విషయాన్ని పూర్తిగా అధిష్ఠానమే నిర్ణయిస్తుందన్నారు. ‘నా అభిప్రాయం, నా కుటుంబ సభ్యుల అభిప్రాయం ప్రకారం కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పోటీలో ఉంటారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం మా సొంతం కాదు.. మేమే పోటీ చేయాలన్న రూల్ లేదు. మాకు కాదు మరొకరికి ఇస్తామంటే మేము కచ్చితంగా స్వాగతిస్తాం’ అని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో ప్రజలకు విస్తృత వైద్య సేవలు

**●మహానాడు సందర్భంగా ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం**

**●1200 మందికి పైగా హాజరు.. విశేష స్పందన**

పర్చూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి, మహానాడు వేడుకల సందర్భంగా పర్చూరులో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో పర్చూరు మండల కేంద్రంలోని కొల్లావారి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సుమారు 1200 మందికి పైగా ప్రజలు పాల్గొని ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఏలూరి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్, నోవా అగ్రి గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహానాడు వేడుకల నేపథ్యంలో ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

**ప్రముఖ వైద్యుల సేవలు...**

ఈ మెగా వైద్య శిబిరంలో గుండె, క్యాన్సర్, ఆర్థోపెడిక్, కంటి సంబంధిత విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ అర్పిత ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, గుండె వైద్య నిపుణుడు డాక్టర్ రామారావు గుండె సంబంధిత పరీక్షలు చేశారు. ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ జీబీఎస్ రాహుల్ రెడ్డి ఎముకలు, కీళ్ల సమస్యలపై వైద్య సేవలు అందించగా, క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ తేజస్విని క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా ఈసీజీ, ఈకో, బీపీ, షుగర్ తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు తదుపరి చికిత్సకు మార్గదర్శకాలు అందించారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యులు ప్రజలకు ఆరోగ్య సలహాలు ఇవ్వడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

**భారీగా తరలివచ్చిన ప్రజలు....**

పర్చూరు నియోజకవర్గం వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉదయం నుంచే శిబిర ప్రాంగణం జనసందోహంతో కిక్కిరిసిపోయింది. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం విశేషం.

**ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ...**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ... సినీ రంగంలో మహానటుడిగా, రాజకీయాల్లో ప్రజానాయకుడిగా ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల ఆరోగ్య సంక్షేమమే లక్ష్యంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

# పసుపు పండగను విజయవంతం చేద్దాం

**●హాజరుకానున్న పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



పుట్టపర్తి (చైతన్యరథం): నియోజకవర్గంలో ఈనెల 27, 28న వర్చువల్‌గా నిర్వహించే పసుపు పండగ మహానాడును విజయవంతం చేద్దామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నియోజవర్గంలోని ఆయా క్లస్టర్‌లో బుధవారం, గురువారం జరిగే మహానాడు సభకు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అతిథిగా హాజరుకానున్నారు. నియోజవర్గంలో మంగళవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొత్త చెరువులో మాణిక్యం బాబా కళ్యాణమండపం, షాధిఖనా, బుక్కపట్నం సాధిఖనా, ఎస్ ఎం ఎస్ ఫంక్షన్ హాల్, పుట్టపర్తి రూరల్‌లో టీడీపీ కార్యాలయం, అర్బన్‌లో సాయి ఆరామంలో, నల్లమాడ షాది ఖానాలో, ఓడి చెరువు ఐటీఐ ఆవరణంలో, కొండక మార్ల, ఆమడ గూరు మండలంలో ఆయా క్లస్టర్ పరిధిలో మహానాడు వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి చోట ఎల్ ఈడి స్క్రీన్, మైక్ సెట్లను, వేదిక పైన ఎన్టీఆర్ విగ్రహం, టీడీపీ జెండా దిమ్మె, హాజరైన టీడీపీ కార్యకర్తలకు మంచి భోజనం, తేనీరు, స్నాక్స్, త్రాగునీరు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి టీడీపీ కన్వీనర్లకు సూచించారు. అదే విధంగా పుట్టపర్తి ఆర్టీసీ డిపో వద్ద నిర్మాణం చేపట్టిన చిల్డన్ పార్కును మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరిశీలించారు. కొత్త చెరువు మండలం నారేపల్లిలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. మైలసముద్రంలో గంగమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



అనంతపురం (చైతన్యరథం): పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ నాయకులకు అనంతపురం - హిందూపురం పార్లమెంటరీ నియోజకవర్గాల జోనల్ కో ఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. జోనల్ కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి అనంతపురం జిల్లా పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పార్టీ భవిష్యత్తుపై చర్చించారు. ఈ సందర్భంగా రెడ్డప్పగారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలన్నారు. పార్టీలోని విభేదాలను చక్కదిద్దుతామని నేటి నుంచి రెండు రోజుల పాటు నిర్వహించనున్న అన్‌లైన్ మహానాడు పండుగకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ADC బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి, ద్విసభ్య కమిటీఆలం నరసానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు



రామాపురం (చైతన్యరథం): రామాపురం మండలం రాచపల్లి గ్రామ పొలిమేర పల్లెకి చెందిన వైసీపీ నాయకులు టీడీపీ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్, మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై ఆయన ఆధ్వర్యంలో ఫోకస్ బూత్‌లు 59,60,61లకు చెందిన 40 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి. వారికి మంత్రి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రాచపల్లి గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గుత్తిలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా

గుత్తి (చైతన్యరథం): అనంతపురం జిల్లా గుత్తి మండలం వన్నెదొడ్డి వద్ద 44వ జాతీయ రహదారిపై ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో బస్సులో ఉన్న 30 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. మెరుగైన వైద్యం కోసం వారిని అనంతపురం జిల్లా ఆసుపత్రికి తరలించినట్టు తెలుస్తోంది. ప్రైవేటు ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి అనంతపురం వెళ్తుండగా.. ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి అదుపుతప్పి బస్సు బోల్తాపడినట్టు ప్రయాణికులు తెలిపారు. బస్సు 3 పల్టీలు కొట్టి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి దూసుకెళ్లినట్టు వివరించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అన్నదాతలకు 'తానా' అండ

**'తానా' ట్రెజరర్ కసుకుర్తి రాజా సౌజన్యం, గుడివాడ ఎమ్మెల్యే రాము సహకారంతో రైతులకు చేయూత**

**రూ.25లక్షలతో 700 టార్పాలిన్లు, 100 చార్జింగ్ స్ప్రేయర్ల పంపిణీ**




**గుడివాడ (చైతన్యరథం):** ప్రవాసాంధ్రుల దాతృత్వానికి 'తానా'నే నిదర్శనమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. వేలాది మంది రైతులకు చేయూతనిస్తున్న ప్రవాసాంధ్రు లను ఆయన కొనియాడారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అధ్యక్షుడు నరేన్ కొడాలి, 'తానా' ఈవీపీ శ్రీనివాస్ లావు నాయకత్వంలో "రైతు కోసం" కార్యక్రమంలో భాగంగా ట్రెజరర్ కసుకుర్తి రాజా సౌజన్యంతో, ఎమ్మెల్యే రాము సహకారంతో గుడివాడ నియోజకవర్గ రైతులకు స్ప్రేయర్లు, టార్పాలిన్ల పంపిణీ కార్యక్రమం గుడివాడ మార్కెట్ యార్డు ఆవరణలో సోమవారం ఘనంగా జరిగింది. రూ.25లక్షల వ్యయంతో సమకూర్చిన 700 టార్పాలిన్లు, 100 చార్జింగ్ స్ప్రేయర్లను వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రైతులకు అందజేశారు. ముందుగా రైతులకు అందించే స్ప్రేయర్లు, టార్పాలిన్లను రైతులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ దేశం మీద ప్రేమతో ప్రవాసాంధ్రులు గొప్ప కార్యక్రమాలు చేసే సంస్థ 'తానా' అని కొనియాడారు. రైతు కుటుంబంలో పుట్టి వేలాది మంది రైతులకు సహాయం అందిస్తున్న రాజా గొప్ప వ్యక్తి అన్నారు. రైతన్నలకు మేలు చేసే కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని, రైతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. వరదల సమయంలో రైతులకు అండగా నిలిచామని, కాలువల అభివృద్ధి, డ్రైనేజీల్లో సిల్టు తొలగింపు పనులు పెద్ద ఎత్తున చేసి రైతుల సుదీర్ఘ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. పనిచేసే ప్రభుత్వానికి, మనందరం అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

'తానా' మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి మాట్లాడుతూ రైతు కోసం 'తానా' కాన్సెప్ట్, పి.4లో భాగంగా రైతులకు సహాయం చేయాలనే లక్ష్యంతో తానా తరపున రాజా, ఎమ్మెల్యే రాము ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటివరకు మూడు నియోజకవర్గాల్లో రూ.1.03 కోట్లతో సహాయ కార్యక్రమాలు చేశామని, ఎమ్మెల్యే రాము కృషి ఫలితంగా ఈరోజు గుడివాడలో ఈ కార్యక్రమం చేసినట్టు చెప్పారు. ప్రతి రైతుకూ టార్పలిన్లు అవసరమని, ఖరీదైన స్ప్రేయర్లను కూడా ఉచితంగా ఇవ్వడం పట్ల రైతులు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీతో ఇచ్చేవి ఉచితంగా అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే రాముకు, దాతృత్వంతో అందిస్తున్న 'తానా' రాజాకు కృతజ్ఞతలు చెప్పారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ, గుడ్లవల్లేరు మార్కెట్ యార్డుల చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ గుడివాడ టౌన్, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, పోలవరపు వెంకట్రావు, జనసేన గుడ్లవల్లేరు మండల శాఖ అధ్యక్షుడు తోట చిన్నారి, కళింగ కార్పొరేషన్ చైర్మన్ మజ్జాడ నాగరాజు, టీడీపీ సీనియర్ నాయకులు లింగం ప్రసాద్, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్‌రావు, జనసేన జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, టీడీపీ గుడివాడ నియోజకవర్గ నాయకులు వెనిగళ్ళ నాగేశ్వరరావు, వల్లభనేని రంగబాబు, వలూరుపల్లి వెంకటేశ్వరరావు, పులవర్తి డేవిడ్, అంజిరెడ్డి, పెద్ది వీరభద్రరావు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, తోట వెంకటేశ్వరరావు, బుర్ర నాగేశ్వరరావు, గొర్ల శ్రీలక్ష్మి, మాదాల సునీత, అమర్‌బాబు, దేవేంద్రుడు, బొప్పన శివప్రసాద్, రాజు, వంశీకృష్ణ, తోకల క్రాంతి, పిల్ల సాల్మన్, తోట సాయిగంగరాజు, రెడ్డిఅప్పరావు, దరపురెడ్డి శేషు, పామర్తి సత్తిబాబు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.








# చంద్రబాబు బ్రాండ్‌తోనే ఏపీలో అభివృద్ధి పరుగులు

**పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయం**

**ఆత్మీయ సమావేశంలో అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర**

**కాలిఫోర్నియా:** రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషికి ప్రవాసాంధ్రులంతా చేయూతనివ్వాలని అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు పిలుపునిచ్చారు. యూఎస్‌ఏలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించే మినీ మహానాడు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వీరాంజనేయులుతో పాటు ఎమ్మెల్సీ బీద రవిచంద్రయాదవ్ కాలిఫోర్నియా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారి గౌరవార్థం మిల్పిటాస్‌లో నార్త్ అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం నేతృత్వంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అప్కాబ్ చైర్మన్ వీరాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 23 నెలల్లో 23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్, యువ నేత లోకేష్ సామర్థ్యం వల్లే ఏపీకి వెల్లువలా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, రిలయన్స్ వంటి సంస్థలు భారీ పెట్టుబడులు పెడుతున్నాయని చెప్పారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ మాట్లాడుతూ... ప్రవాసాంధ్రులు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇది సరైన సమయమన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్‌ను తలదన్నే రీతిలో అమరావతి అభివృద్ధి చెందబోతోందని చెప్పారు. ప్రస్తుతం రాజధానిలో సుమారు రూ.70వేల కోట్ల పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. నార్త్ అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం మాట్లాడుతూ... ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే ఎన్‌ఆర్‌ఐలకు అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు.



ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ టీడీపీ నాయకులు వెంకట్ కోగంటి, శ్రీనివాస్ తడపనేని, విజయ్ గుమ్మడి, జగదీష్ గింజుపల్లి, విజయ్‌రెడ్డి జెట్టి, శ్రీనివాస్ వల్లూరిపల్లి, మోహన్ మల్లెంపాటి, భరత్ ముప్పిరాల, రామ్ తోట, నరేంద్రరెడ్డి యెన్నంరెడ్డి, సుబ్బు ఎంట్ర, రమేష్ మల్లారపు, హరి సన్నిధి, రజనీకాంత్ కాకర్ల, భాస్కర్ వల్లభనేని, కిషోర్ తాడికొండ, బిర్యానీ జంక్షన్ వెంకట్, శ్రీకాంత్ పచ్చవ, రవి ఆలేటి, రాంబాబు, అనిల్, భాస్కర్ అన్నే, వెంకట్ కొల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు

**మంత్రి పార్థసారథికి దోహాలో ఐసీసీ ఆత్మీయ సత్కారం**

**ఖతార్ (దోహా):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. దోహాలో ఇండియన్ కల్చరల్ సెంటర్ (ICC) అధ్యక్షుడు ఏపీ మణికంఠన్, ఆయన బృందం మంత్రి పార్థసారథికి అత్యున్నత గౌరవం అందజేశారు. భారతదేశం, ఖతార్ జాతీయ పతాకాల సమక్షంలో అధికార ప్రోటోకాల్‌కు అనుగుణంగా ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఐసీసీ టీమ్ ఇచ్చిన ఆతిథ్యం, గౌరవానికి మంత్రి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ... ఏపీలో పారిశ్రామిక రంగం, ఐటీ, మౌలిక వసతులు, సెజ్, స్టార్టప్‌లు, తయారీ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. గల్ఫ్‌లోని వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, ప్రవాస భారతీయులు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆయన ఆహ్వానించారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులకు పారదర్శక విధానాలు, వేగవంతమైన అనుమతులు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు.

"ఖతార్‌లో భారతీయ సంస్కృతి, తెలుగు సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్తున్న ఐసీసీ అధ్యక్షుడు ఏపీ మణికంఠన్, వారి బృందానికి మంత్రి పార్థసారథి అభినందనలు తెలిపారు. భారతదేశం, ఖతార్ మధ్య స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ఐసీసీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. దోహాలో ఐసీసీ ఆధ్వర్యంలో



నిర్వహించిన 'ఈద్ బజార్' కార్యక్రమంలో కూడా మంత్రి పాల్గొన్నారు. వివిధ భారతీయ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆహార పదార్థాలు, వ్యాపార ప్రదర్శనలను ఆయన సందర్శించి నిర్వాహకులను అభినందించారు. భారతీయ సమాజ ఐక్యతను ప్రతిబింబించేలా ఐసీసీ నిర్వహించిన ఈ కార్యక్రమం తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిందని మంత్రి కొనియాడారు. వివిధ రాష్ట్రాలకు చెందిన భారతీయ సంఘాల ప్రతినిధులు, ఎన్నారై నాయకులు, వ్యాపారవేత్తలు, పలువురు ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ టీడీపీ ఖతార్ నాయకులు మద్దిపోటి నరేష్, రవి పొనుగుమాటి, గోపాలకృష్ణ చౌదరి, విక్రమ్ సుఖవాసి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఐసీసీ వైస్ ప్రెసిడెంట్ శంతను దేశ్‌పాండే, జనరల్ సెక్రటరీ అబ్రహాం జోసెఫ్, హెడ్ ఆఫ్ అఫిలియేషన్ రవీంద్ర ప్రసాద్, హెడ్ ఆఫ్ ఇన్-హౌస్ యాక్టివిటీస్ వెంకప్ప భగవతుల, హెడ్ ఆఫ్ కల్చరల్ నందిని అబ్బగౌని, హెడ్ ఆఫ్ ఎక్స్‌టర్నల్ యాక్టివిటీస్ పూరవి షరాఫ్ తదితరులు హాజరయ్యారు.







## డబ్బు కోసం డ్రగ్స్ దందా

**సింగర్ కారులో 5 కిలోల హెరాయిన్ లభ్యం..**

పంజాబ్: డ్రగ్స్ కేసులో పంజాబీ సింగర్ హర్భీర్ సింగ్‌సోహాల్ అరెస్టయ్యాడు. కారులో హెరాయిన్ తరలి స్తుండగా పోలీసులు అతడిని పట్టుకున్నారు. కారు నుంచి 5.1కిలోల హెరాయిన్, రూ.1.50 లక్షల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఖన్నా ఎస్ఎస్పీ దర్పన్ అహ్లువాలియా తెలిపిన వివరాల మేరకు.. డ్రగ్స్ సప్లై రాకెట్‌లో హర్భీర్‌కొరియర్‌గా వ్యవహరిస్తున్నాడు. హ్యాం డ్లర్‌ల ద్వారా ఆస్ట్రేలియా,కెనడా నుంచి వచ్చిన డ్రగ్స్‌ను లోకల్ సప్లయర్స్‌కు చేరవేస్తున్నాడు. మే 7వ తేదీన 22 ఏళ్ల అక్షయ్ కుమార్ అనే వ్యక్తి డ్రగ్ ట్రాఫికింగ్ కేసులో అరెస్టయ్యాడు. పోలీసులు అతడి ఇంట్లో పెద్దమొత్తంలో డ్రగ్స్ గుర్తించారు. 301గ్రాముల హెరాయిన్‌ను స్వాధీ నం చేసుకున్నారు. అతడిని విచారించగా.. లుథియానా లోని షిమ్లపురికి చెందిన విశాల్, సంజీవ్ కుమార్‌ల నుంచి తాను డ్రగ్స్ కొనుగోలు చేశానని చెప్పాడు. పోలీ సులు సంజీవ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా హర్భీర్ సోహల్ పేరు బయటకు వచ్చింది. హర్భీర్‌పై గతంలో కూడా పలుకేసులు ఉన్నాయి.2022లో అతడు ఎక్స్‌టార్షన్ రాకెట్ కేసులో అరెస్టయ్యాడు.కొన్ని నెలల పాటు జైలులో ఉన్నాడు. బెయిల్‌పై బయటకు వచ్చాడు. ఇప్పుడు డ్రగ్స్ రాకెట్ కేసులో అరెస్ట్ అయ్యాడు.

## ప్రతి పౌరుడికి వైఫై లక్ష్యం

**కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశం**

**పీఎం వాణి అమలుపై సమీక్షలో కీలక నిర్ణయాలు**

న్యూఢిల్లీ: ప్రతి పౌరుడికి వైఫై లక్ష్యంగా పీఎం వాణి సేవలు అందించాలని అధికారులను కేంద్ర కమ్యూని కేషన్ల శాఖసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆదే శించారు. 15,30,60 నిమిషాల ఇంటర్నెట్ వినియోగ ప్లాన్లు అందుబాటులోకి తీసుకురావాలని వారికి స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో పీఎం వాణి అమలు పై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగాపై నిర్ణయాలు తీసుకున్నారు. దేశవ్యాప్తంగా నెట్ వర్క్ పెంచడంతోపాటు ప్రతి పౌరుడికి వైఫై సేవలు విస్తృతంగా అందేలా చూడాలని నిర్ణయించారు. అందరి కీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండేలనే నినాదంతో పాటు ప్రజా మౌలికవసతులను మరింత పటిష్టం చేసేం దుకు సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పీఎం వాణి ద్వారా పబ్లిక్ వైఫై సేవలను మరింత సులభతరం చేయడంతో పాటు వినియోగదారుల అను భవాన్ని మెరుగుపరచడంపై ఈ మంత్రిత్వ శాఖ దృష్టి పెట్టింది. ప్రతి భారతీయుడికి సరసమైన, సులభమైన, వేగవంతమైన ఇంటర్నెట్ కనెక్టివిటీని అందుబాటులోకి తీసుకురావడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. పీఎం వాణి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఉచిత లేదా స్వల్ప ధరకే ఇంటర్నెట్ లభ్యత పెరుగుతుంది.

### కొడైకెనాల్ పర్యాటక ప్రాంతాలకు ఉచిత ప్రవేశం

చెన్నై: తమిళనాడు రాష్ట్రం కొడైకెనాల్‌లోని పర్యాటక ప్రాంతాలను ఉచితంగా సందర్శించవచ్చని జిల్లా యంత్రాంగం తెలిపింది. ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన దిండుగల్ జిల్లా కొడైకెనాల్‌కు పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. ముఖ్యంగా, వేసవిలో పర్యాట కుల రద్దీ అధికంగా ఉంటోంది. వేసవిలో పర్యాటకుల ను ఆకట్టుకునేలా ఉద్యానవన, వ్యవసాయ శాఖలు ప్రత్యేకంగా పూలు, పండ్ల ప్రదర్శనలు ఏర్పాటు చేస్తుం టారు. ఈ క్రమంలో ప్రస్తుతం పర్యాటకులు క్యూఆర్ విధానంలో టిక్కెట్లు కొనుగోలులో జాప్యం ఏర్పడడం తో కొడైకెనాల్ రోడ్లపై పర్యాటకుల వాహనాలు బారు లు తీరుతున్నాయి. ఈ విషయమై దృష్టి సారించిన జిల్లా యంత్రాంగం,కొడైకెనాల్‌లోని పర్యాటక ప్రాంతా లైన పిల్లర్ రాక్స్, గుణ గుహలు, పైన్ ఫారెస్ట్, మోయర్ పాయింట్ తదితరాలను సోమవారం నుంచి ఈ నెల 31వ తేదీ వరకు ఉచితంగా సందర్శించ వచ్చని ప్రకటన విడుదల చేసింది.



# అదిరిపోయే ఫీచర్స్‌తో ఆధార్ కొత్త యాప్

ఢిల్లీ: యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు ప్రజలు వినియోగిస్తున్న పాత 'mAadhaar' యాప్‌ను త్వరలో పూర్తిగా నిలిపివేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీనికి బదులుగా మరింత భద్రత, గోప్యత, స్మార్ట్ ఫీచర్లతో కూడిన కొత్త ఆధార్ యాప్‌ను అందుబా టులోకి తెచ్చినట్లు తెలిపింది. ఈ విషయాన్ని ఆధార్ అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించింది. 'mAadhaar' త్వరలో డిస్కంటిన్యూ అవుతుంది. కొత్త ఆధార్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వేగవంతమైన సేవలు, స్మార్ట్ ఫీచర్లు పొందండి' అని పేర్కొంది.




### కొత్త ఆధార్ యాప్ ప్రత్యేకతలు..

కొత్త యాప్‌ను కేవలం డిజైన్ మార్పులతో మాత్రమే కాకుండా ఆధార్ వినియోగ విధానాన్ని పూర్తిగా మార్చేలా రూపొందించారు. ముఖ్యంగా వ్యక్తిగత సమాచారం భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

### క్యూఆర్ ఆధారిత ఆధార్ షేరింగ్

కొత్త యాప్‌లో 'సెక్యూర్ క్యూఆర్ కోడ్ షేరింగ్' అనే అత్యంత కీలకమైన ఫీచర్‌ని తీసుకొచ్చారు. హోటళ్లు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి చోట్ల ఆధార్ చూపించాల్సి వచ్చినప్పుడు ఇక పూర్తి వివరాలు ఇవ్వాల్సిన అవసరం లేదు. అవసరమైన సమాచారాన్ని మాత్రమే క్యూఆర్ కోడ్ ద్వారా సురక్షితంగా షేర్ చేయవచ్చు.

### ఫేస్ అథెంటికేషన్..

ఇప్పటివరకూ ఆధార్ యాక్సెస్ కోసం ప్రధానంగా ఓటీపీల పైనే ఆధారపడాల్సి వచ్చేది. కానీ, కొత్త యాప్‌లో ఓటీపీతో పాటు ఫేస్ అథెంటికేషన్, క్యూఆర్ వెరిఫికేషన్ వంటి అదనపు భద్రతా వ్యవస్థలను ప్రవేశపెట్టారు. దీంతో ఆధార్ దుర్వినియోగం తగ్గు తుందని యూఐడీఏఐ భావిస్తోంది.

### యూజర్‌కే పూర్తి నియంత్రణ..


కొత్త ఆధార్ యాప్ ద్వారా వినియోగదారులు తమ ఫింగర్ ప్రింట్, ఫేస్, ఐరిస్ బయోమెట్రిక్ వివరాలను నేరుగా లాక్ చేయడం లేదా నిర్వహించడం చేయవచ్చు. ముఖ్యంగా పబ్లిక్ లేదా షేర్డ్ డివైస్‌లలో అక్రమ యాక్సెస్‌ను తగ్గించేందుకు ఈ ఫీచర్ ఉపయోగపడుతుంది.

### కొత్త ఆధార్ యాప్ ఎలా సెటప్ చేయాలి?

1. గూగుల్ ప్లే స్టోర్ లేదా అధికారిక యాప్ స్టోర్ నుంచి ఆధార్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి.
2. యాప్ ఓపెన్ చేసిన తర్వాత భాషను ఎంచుకోవాలి.
3. ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ నమోదు చేయాలి.
4. ఓటీపీ ద్వారా వెరిఫికేషన్ పూర్తి చేయాలి.
5. అవసరమైతే ఫేస్ అథెంటికేషన్ వంటి అదనపు వెరిఫికేషన్ పూర్తి చేయాల్సి ఉంటుంది.

దేశవ్యాప్తంగా డిజిటల్ ఐడెంటిటీ సేవలను మరింత సురక్షితంగా, సులభంగా మార్చేందుకు యూఐడీఏఐ ఈ నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా వ్యక్తిగత డేటా రక్షణ, ఆధార్ వినియో గంలో పారదర్శకత, మోసాలను తగ్గించడం లక్ష్యంగా కొత్త యాప్‌ను రూపొందించారు.

# ఘనంగా 'అప్నాపన్ పుస్తకావిష్కరణ




ఢిల్లీ: కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ రచించిన 'అప్నాపన్: మై ఎక్స్‌పీరియన్స్ విత్ నరేంద్ర మోదీ' పుస్తకావిష్కరణ కార్యక్రమం దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా జరిగింది. అప్నాపన్ పుస్తకాన్ని మాజీ ప్రధాని హెచ్.డి.దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశానికి అప్నాపన్ పుస్తకాన్ని శివరాజ్ సింగ్ అంకితం చేశారు.

దేశాభివృద్ధికి నరేంద్ర మోదీ చేస్తున్న కృషి, ఆయనతో తన అనుభవాలను ఈ పుస్తకంలో కేంద్ర మంత్రి పొందుపరిచారు. పుస్తకావిష్కరణ అనంతరం మాజీ ఉపరాష్ట్రప తి వెంకయ్యనాయుడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'రైతు కుటుంబం నుంచి శివరాజ్‌సింగ్ చౌహాన్ వచ్చారు. 17 ఏళ్ల పాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యత లు నిర్వహించారు. దేశంలో ప్రముఖ ముఖ్యమంత్రిగా శివరాజ్ సింగ్ పేరు తెచ్చుకున్నారు. ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం. రాష్ట్రాలు తమ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలి. ప్రజలకు విద్య, ఆరోగ్యం అందించాలి. మోదీ అంటే 'మేకింగ్ ఆఫ్ ఇండియా డెవలప్‌మెంట్' అని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు టీడీపీ ఎంపీలు, ఎన్డీఏ నేతలు హాజర య్యారు.

# వెళ్లగొట్టక ముందే పారిపోండి..

**బంగ్లా చొరబాటుదారులకు సువేందు వార్నింగ్**

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో ఉంటున్న బంగ్లాదేశ్ అక్రమ వలసదారులపై చర్యలను సువేందు అధికారి ప్రభుత్వం ముమ్మరం చేసింది. అక్రమవలసదారులను వారి స్వదేశానికి పంపేందుకు చర్యలు తీసుకుంటోంది. 'ప్రభుత్వం చర్యలు తీసుకోకముందే పారిపోండి' అంటూ ముఖ్యమంత్రి తాజాగా హెచ్చరించారు. బంగ్లాదేశ్ అక్రమ వలసదారుల అంశంపై మాట్లాడుతూ, కొత్త చట్టంతో కాకుండా ప్రస్తుతం ఉన్న విదేశీయుల చట్టం కిందే ఈ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణం అక్రమవలసదారులు ఈ ప్రదేశాన్ని వదిలివెళ్లిపోవాలని అన్నారు. తమ పౌరులను వెనక్కి తీసుకునే బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్టు బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని తెలిపారు. బంగ్లా అక్రమ చొరబాటు దారులను



జైళ్లకు పంపవద్దని తాను పోలీసులకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. 'వారికి మనమెందుకు ఆతిథ్యం ఇవ్వాలి? దేశ వనరులను మనం ఎందుకు దుర్వినియోగం చేయాలి. చొరబాటుదారులు ఏమైనా మన అల్లుళ్లా?' అని ప్రశ్నించారు. బంగ్లా పౌరులు స్వచ్ఛందంగా, శీఘ్రంగా వెళ్లకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### సరిహద్దు సమీపంలో బంగ్లాదేశీయులు

కాగా, అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశీ యులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హకింపూర్ సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్దఎత్తున వారు గుమిగూడారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సమయంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి.

### సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగి ఆరుగురి మృతి

ఒడిశా: ఒడిశాలో విషాదకర ఘటన చోటుచేసు కుంది. కళహండి జిల్లాలో నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగిన ఆరుగురు వ్యక్తులు మృతిచెందారు. ఊపిరాడకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కళహండి జిల్లాలోని గౌడ కర్లాంకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లో సెంట్రింగ్ తీయడానికి మేస్త్రి దిగాడు. సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగి సెంట్రింగ్ తీస్తున్న సమయం లో అది కూలిపోయింది. దీంతో మేస్త్రి అందులో చిక్కుకుపోయాడు. మేస్త్రిని కాపాడేందుకు మరో ఐదుగురు సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగారు. లోపలికి దిగిన ఆ ఐదుగురు కూడా ఊపిరాడక ప్రాణాలు కోల్పోయా రు. గ్రామస్థులు వెంటనేస్పందించి మొత్తం ఆరుగురిని వెలికి తీశారు.హాస్పిటల్‌కు తరలించారు. హాస్పిటల్‌కు తరలించే సమయానికే వారు ప్రాణాలు కోల్పోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. చనిపోయిన వారిలో ముగ్గురు మేస్త్రిలు, ఒక కార్మికుడు, ఇంటి యజమాని, అతడి కుమారుడు ఉన్నారు.ఈ ఘటనపై కేసు నమో దు చేసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు.



# అమెరికా ఎంక్యూ-9ను కూల్చేశాం



## టెహ్రాన్‌పై దాడులకు కౌంటర్ అన్న ఇరాన్

అమెరికాకు చెందిన ఎంక్యూ-9 రీపర్ డ్రోన్‌ను కూల్చివేసినట్టు ఇరాన్ వెల్లడించింది. తమ గగనతలంలోకి ప్రవేశించిన అమెరికా ఆర్క్యూ-4 డ్రోన్, ఫీ-35 యుద్ధ విమానంపై కూడా కాల్పులు జరిపినట్టు తెలిపింది. టెహ్రాన్‌లోని పలు ప్రాంతాలపై అమెరికా తీవ్రమైన దాడులు చేసిన నేపథ్యంలో ఈ తరహాలో తిప్పికొట్టినట్టు పేర్కొంది. అమెరికా చేసే ఏ కాల్పుల విరమణ ఉల్లంఘనకైనా ప్రతీకారం తీర్చుకునే చట్టబద్ధమైన హక్కు తమకు ఉందని ఐఆర్‌జీసీ వెల్లడించింది. ట్రంప్ సైనిక చర్యను తిరిగి ప్రారంభిస్తే.. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలు, సైనిక బలగాలపై మరిన్ని ఆశ్చర్యకరమైన దాడులు చేస్తామని హెచ్చరించింది.

**అమెరికాకు ఇక ఏ ప్రదేశమూ సురక్షితం కాదు: మొజ్తాబా**

ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ అమెరికాకు తీవ్ర హెచ్చరికలు చేశారు. శాంతి ఒప్పందంపై చర్చలు జరుగుతుండగా.. అమెరికా దాడులు చేయడాన్ని ఏమాత్రం సహించబోమని అన్నారు. దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని.. ఇకపై పశ్చిమాసియాలో అమెరికా బేస్‌లకు ఎక్కడా సురక్షిత ప్రదేశం ఉండదని హెచ్చరించారు. అమెరికా, ఇజ్రాయెల్‌ను నాశనం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. తన తండ్రి, ఇరాన్ సర్వోన్నత నాయకుడు అయతుల్లా ఖమేనీ మరణం తర్వాత కూడా తాము ఏమాత్రం వెనక్కి తగ్గకుండా దేశం కోసం పోరాడుతున్నామని పేర్కొన్నారు.

**ఆత్మరక్షణ కోసమే..**

ఇరాన్‌పై తాము ఉద్దేశపూర్వకంగా దాడి చేయలేదని.. ఆత్మరక్షణ కోసమే దాడులు చేశామని అమెరికా అధికారులు పేర్కొన్నారు. సముద్రంలో మందుపాతరలు పరిచేందుకు యత్నిస్తున్న బోట్లను, ఇరాన్ క్షిపణి ప్రయోగ ల్యాంచ్‌ప్యాడ్లను లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని తెలిపారు. తమ దాడిలో బందర్ అబ్బాస్ పోర్టులోని నేవీ బేస్ కూడా ధ్వంసమైనట్టు వెల్లడించారు.

# ఇరాన్‌పై విరుచుకుపడిన అమెరికా

**చర్చలవేళ కీలక పరిణామం**

నేడో, రేపో ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదరొచ్చని ప్రచారం జరుగుతున్నవేళ అమెరికా మరోసారి తన ఆయుధాలకు పని చెప్పింది. ఇరాన్‌లోని దక్షిణ ప్రాంతాలపై తీవ్రమైన దాడులు చేసింది. బందర్ అబ్బాస్ సహా పలు ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను ధ్వంసం చేసింది. ఆత్మరక్షణ కోసమే తాము ఇరాన్ క్షిపణి ప్రయోగ ల్యాంచ్‌ప్యాడ్లు, సముద్రంలో మందుపాతరలు పరిచే బోట్లను ధ్వంసం చేసినట్టు ప్రకటించింది. ఈమేరకు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రతినిధి టిమోతీ హాకిన్స్ పేర్కొన్నారు. సముద్రంలో మందుపాతరలు పరిచేందుకు యత్నిస్తున్న బోట్లను ధ్వంసం చేసినట్టు వెల్లడించారు. తమ దేశానికి చెందిన రెండు విమాన వాహకనౌకలు, రెండు డజన్లకు పైగా యుద్ధ నౌకలకు తీరంవెంట ఉన్న ఇరాన్ క్షిపణి స్థావరాలు ముప్పుగా పరిణమించినట్టు వెల్లడించారు. తమ దాడిలో బందర్ అబ్బాస్ పోర్టులోని నేవీ బేస్ కూడా ధ్వంసమైనట్టు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఇజ్రాయెల్ కూడా పాల్గొన్నట్టు సమాచారం. ఇరాన్‌వైపు లర్క్ ద్వీపంలో కనీసం నలుగురు ప్రాణాలు కోల్పోయినట్టు తెలుస్తోంది.

**నేడు ఖతార్‌లో చర్చలు..**

యుద్ధం ముగింపుపై నేడు ఖతార్ రాజధాని దోహాలో ఇరాన్-అమెరికా దూతలు చర్చలు జరపనున్నారు. కొన్నాళ్లక్రితం ఇరాన్ తమ క్షిపణి ప్రయోగకేంద్రాలు, అండర్‌గ్రౌండ్ ఫెసిలిటీలను పునరుద్ధరించిందని అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు తమ నాయకులకు వెల్లడించాయి. మొత్తం 33 మిసైల్



సైట్లలో 30 వరకు తిరిగి పనిచేయడం మొదలుపెట్టినట్లు గుర్తించాయి. దీంతోపాటు దేశవ్యాప్తంగా 70శాతం మొబైల్ మిసైల్ లాంచర్లను మోహరించినట్టు గుర్తించాయి. అమెరికాతో పరోక్ష చర్చల్లో భాగంగా పార్లమెంటు స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘాలిబఫ్ నేతృత్వంలోని ఇరాన్ బృందం సోమవారం ఖతార్‌కు వెళ్లింది. అక్కడ కీలక సంప్రదింపులు జరిపింది. ఇరాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి విలేకర్లతో మాట్లాడుతూ.. అమెరికాతో అత్యధిక అంశాలపై అవగాహన కుదిరిందన్నారు. అయితే చేయాల్సిన పని ఇంకొంత మిగిలేఉందని పేర్కొన్నారు. చర్చల్లో యుద్ధాన్ని పూర్తిగా (లెబనాన్‌లోనూ) ముగించడంపైనే తాము దృష్టిపెట్టినట్లు చెప్పారు. అణ్వస్త్రాల గురించి ప్రస్తుతం మాట్లాడటం లేదన్నారు. యుద్ధం ముగింపుపై అవగాహన ఒప్పందం కుదిరితే.. ఆపై 60 రోజుల వ్యవధిలో అణు సంబంధిత అంశాలపై చర్చలు జరుపుతామని చెప్పారు.

## అరుదైన ఖనిజాల కోసం

# చేతులు కలిపిన భారత్-అమెరికా

అరుదైన ఖనిజాలు, వ్యూహాత్మక లోహాల సరఫరా విషయంలో ఇండియా, అమెరికాల మధ్య కీలక అవగాహన కుదిరింది. క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేసుకునే దిశగా రెండు దేశాలూ ఒక ఉమ్మడి ఫ్రేమ్‌వర్క్‌పై చర్చలు పూర్తి చేశాయి. భవిష్యత్తులో ఈ రంగంలో ఎలా కలిసి అడుగులు వేయాలి, ఏ రూపంలో సహకారం అందించుకోవాలి అనే అంశాలపై ఒక స్పష్టమైన మార్గరేఖను ఇరు పక్షాలూ నిర్దేశించుకున్నాయి. ప్రస్తుతం ఢిల్లీ వేదికగా క్వాడ్ కూటమి దేశాల విదేశాంగ మంత్రుల భేటీ జరుగుతోంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్‌తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలోనే క్రిటికల్ మినరల్స్‌కు సంబంధించి ఒక ప్రాథమిక ఒప్పందానికి తుదిరూపు లభించింది. వాస్తవానికి ఈ తరహా ఖనిజాల సరఫరా కోసం ప్రపంచ దేశాలు ఇప్పటివరకూ చైనాపైనే ఎక్కువగా ఆధారపడుతూ వస్తున్నాయి. తాజా ఒప్పందం అమల్లోకి వస్తే, ఆ ఆధారపడే పరిస్థితి నుంచి భారత్, అమెరికా రెండూ క్రమంగా బయటపడే వీలు కలుగుతుంది.



ఈ రంగంలో పరస్పరం చేయూతనిచ్చుకుంటే రెండు దేశాలూ లాభపడతాయన్నది ఈ ఒప్పందం వెనుకున్న ప్రధాన ఆలోచన. ఆధునిక సాంకేతిక పరికరాలు, క్లీన్ ఎనర్జీ సాధనాలు, రక్షణరంగ ఉత్పత్తుల తయారీకి అత్యవసరమైన ముడిసరుకు కోసం ఇకపై చైనావైపు చూడాల్సిన అవసరం తగ్గుతుంది. ఈ ఒప్పందం పరిధిలో మైనింగ్, ప్రాసెసింగ్, పెట్టుబడులు, రీసైక్లింగ్ వంటి కీలక విభాగాల్లో ఇరు దేశాలూ సంయుక్తంగా పనిచేస్తాయి. అంతేకాదు, అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా పంచుకోనున్నాయి.

అసలు ఈ క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ అంటే ఏమిటి? భూమిలో చాలా అరుదుగా దొరికే ఖనిజాలు, ప్రత్యేకమైన ముడి పదార్థాలనే ఈ పేర్లతో పిలుస్తారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో ఉపయోగించే సెమీకండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహనాల్లోని బ్యాటరీలు, సోలార్ ప్యానెళ్లు, టెలికమ్యూనికేషన్ పరికరాలు, ఫైటర్ జెట్లు, కృత్రిమ మేధ (ఏఐ) నిర్మాణ సామగ్రి వంటి ఎన్నో అత్యాధునిక ఉత్పత్తుల తయారీకి ఈ ముడిసరుకే మూలాధారం. నేటి ప్రపంచం పూర్తిగా సాంకేతికత చుట్టూ తిరుగుతున్న తరుణంలో ఈ ఖనిజాల ప్రాధాన్యం మరింత పెరిగింది. వీటి ఉత్పత్తి, లభ్యతలో చైనా చాలా ముందంజలో ఉండటంతో, ప్రపంచ మార్కెట్‌పై ఆ దేశం పట్టు కొనసాగుతోంది. ఈ ఆధిపత్యానికి అడ్డుకట్ట వేయాలంటే భారత్, అమెరికా చేతులు కలపడం తప్పనిసరి అన్న అభిప్రాయం ఇప్పుడు మరింత బలపడుతోంది. ఆ దిశగా పడిన తొలి అడుగే ఈ తాజా ఒప్పందం.

# అమెరికాకు ఇస్తారా? నాశనం చేస్తారా?

**ఇరాన్ యురేనియంపై ట్రంప్ ట్రూత్ పోస్ట్**



*అమెరికా-ఇరాన్ మధ్య శాంతిఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చల్లో కీలకాంశం యురేనియం. ఇరాన్ శుద్ధి చేసిన ఆ యురేనియాన్ని అమెరికాకు అప్పగించాలని లేకపోతే నాశనం చేయాలని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ట్రూత్‌లో పోస్ట్ పెట్టారు. "శుద్ధి చేసిన యురేనియంను నిర్వీర్యం చేసేందుకు అమెరికాకు అప్పగించాలి. లేకపోతే అటామిక్ ఎనర్జీ కమిషన్ లేక దాని సమానస్థాయి సంస్థ ఇరాన్‌తో సమన్వయం చేసుకొని.. ఒక ఆమోదయోగ్యమైన ప్రదేశంలో దానిని నాశనం చేయాలి" అని ట్రంప్ రాసుకొచ్చారు. తనవద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడానికి ఇరాన్ సూత్రప్రాయంగా అంగీకరించిందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తాము అణ్వాయుధం కోసం వెంపర్లాడటం లేదని ప్రపంచానికి భరోసా ఇచ్చేందుకు సిద్ధమంటూ ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ వ్యాఖ్యానించారు. ఇదిలాఉంటే.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. 70కి పైగా హిజ్బుల్లా స్థావరాలను టార్గెట్ చేసింది. 10 కమాండ్ సెంటర్లు సహా ఆయుధ డిపోలను ధ్వంసం చేసినట్లు ఆ దేశ సైన్యం వెల్లడించింది.*

# విదేశీయులు కీవ్‌ను వీడండి రష్యా హెచ్చరికలు జారీ



*రష్యా-ఉక్రెయిన్ మధ్య నాలుగేళ్లుగా యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇటీవల ఉక్రెయిన్‌పై శక్తిమంతమైన హైపర్ సోనిక్ బాలిస్టిక్ క్షిపణి 'ఒరెష్నిక్' సహా పలు క్షిపణులు, వందల డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా.. రాజధాని నగరం కీవ్‌పై మున్ముందు భారీ దాడులు ఉంటాయని సంకేతాలిచ్చింది. అధ్యక్షుడు జెలెన్‌స్కీ విధాన నిర్ణయాల్లో కీలకమైన భవనాలు, రక్షణరంగ పరిశ్రమలు, కమాండ్ సెంటర్లు, డ్రోన్ తయారీ కేంద్రాలు లక్ష్యంగా దాడులు ఉధృతం చేస్తామని హెచ్చరించింది. వెంటనే విదేశీ దౌత్యవేత్తలు, పౌరులు నగరాన్ని వీడాలని రష్యా తన హెచ్చరికల్లో పేర్కొంది. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సోమవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని దాడులకు అవకాశం ఉన్నందున కీవ్‌లోని అమెరికా దౌత్య సిబ్బందిని ఖాళీ చేయించాలని రూబియోకు లావ్రోవ్ సూచించారు. "దౌత్యవేత్తలు, పలు అంతర్జాతీయ సంస్థల సిబ్బంది, విదేశీయులు సాధ్యమైనంత త్వరగా కీవ్‌ను వీడండి. మిలిటరీ, పరిపాలనా భవనాలకు సాధారణ పౌరులు దూరంగా ఉండాలి" అని రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ తన ప్రకటనలో పేర్కొంది. అయితే రష్యా ఈ తరహా ప్రకటన చేయడం ఇదే తొలిసారి కాదు. తమ రెడ్ స్క్వేర్ వద్ద మిలిటరీ పరేడ్‌కు ఏవైనా అంతరాయాలు కలిగించాలని యత్నిస్తే.. కీవ్‌పై భారీ దాడులు ఉంటాయని మే నెల ప్రారంభంలోనూ పుతిన్ ప్రభుత్వం హెచ్చరించింది. ఇలాంటి బెదిరింపులకు తాము తలొగ్గబోమని ఉక్రెయిన్ ఆ ప్రకటనలను ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతోంది.*

# పద్మశ్రీ అందుకున్న హర్మన్‌ప్రీత్ కౌర్



ఢిల్లీ: భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారం లభించింది. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా హర్మన్ ఈ పురస్కారాన్ని అందుకుంది. ఈ పౌర పురస్కారాల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి రెండు పద్మ విభూషణ్‌లు, ఆరు పద్మ భూషణ్‌లు, 58 పద్మశ్రీ అవార్డులను అందించారు. 2026 సంవత్సరానికి మొత్తం 131 పద్మ పురస్కారాలకు కేంద్రం ఆమోదం లభించింది. వీటిలో ఐదు పద్మ విభూషణ్‌లు, 13 పద్మ భూషణ్‌లు, 113 పద్మశ్రీలు ఉన్నా యి. మిగిలిన గ్రహీతలను రెండో విడతలో సత్కరించనున్నారు. 2025లో స్వదేశంలో జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచ కప్‌లో భారత జట్టును విజేతగా నిలిపిన హర్మన్‌ప్రీత్ చరిత్ర సృష్టించింది. నవీ ముంబై వేదికగా సౌతాఫ్రికాపై టీమిండియా ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. భారత మహిళా జట్టుకు తొలి ప్రపంచ కప్ అందించిన మొట్టమొదటి కెప్టెన్‌గా హర్మన్ నిలిచింది. అలాగే స్వదేశంలో ప్రపంచ కప్‌ను గెలిపించి న భారత కెప్టెన్లలో ఎంఎస్ ధోని తర్వాత రెండో స్థానంలో నిలిచింది. కాగా 2011 వన్డే ప్రపంచ కప్‌ను ధోని నాయకత్వం లోనే టీమిండియా అందుకున్న సంగతి తెలిసిందే. హర్మన్‌ప్రీత్ తన కెరీర్‌లో 164 వన్డేల్లో 4,541 పరుగులు చేసింది. ఇందులో 7 సెంచరీలు, 24 అర్ధ శతకాలు ఉన్నాయి. టీ20ల్లో 195 మ్యాచ్‌ల్లో 3,991 పరుగులు సాధించింది. ఇందులో ఒక సెంచరీ, 16 అర్ధ శతకాలు ఉన్నాయి. టెస్టు ఫార్మాట్‌లో కూడా తనదైన ముద్ర వేసింది.

## ఆర్సీబీ నుంచి తప్పుకోవడం

### నా నిర్ణయం కాదు: యశ్ దయాల్



బెంగళూరు: ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఛాంపియన్స్‌గా నిలవడంలో స్టార్ పేసర్ యశ్ దయాల్‌ది కీలక పాత్ర. అయితే ఈ సీజన్‌కు యశ్ దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్సీబీ నుంచి తప్పు కోవడంపై యశ్ తొలిసారి స్పందించాడు. అది తన వ్యక్తిగత నిర్ణయం కాదని స్పష్టం చేశాడు. ఈ మేరకు ఓ పాడ్‌కాస్ట్‌లో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'టీవీలో ఆర్సీబీ మ్యాచ్‌లు చూస్తూ కొన్నిసార్లు భావోద్వేగానికి గురవుతుంటాను. వారు నన్ను జట్టు నుంచి తొలగించలేదు. రిటైన్ కూడా చేశారు. నా స్థానంలో మరొకరిని తీసుకోలేదు. అంటే నన్ను కీలక ఆట గాడిగా భావిస్తున్నారనే కదా అర్థం. కానీ ఈ సీజన్‌కు దూరంగా ఉండటం మాత్రం నా నిర్ణయం కాదు. ఈ వ్యాఖ్య వివాదాస్పదం కావొచ్చు. అయితే నిర్ణయాలు ఎప్పుడూ అధికారుల చేతుల్లోనే ఉంటాయి. ఏదేమైనా ఆర్సీబీతో నా అనుబంధం కొనసాగు తోంది. కోచ్‌లు, మేనేజ్‌మెంట్ సభ్యులతో ఇప్పటికీ మాట్లాడుతు న్నాను' అని దయాల్ వెల్లడించాడు. ఇదిలా ఉంటే యశ్ ప్రస్తుతం వ్యక్తిగత కారణాల వల్ల క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. అతడిపై లైంగిక వేధింపుల ఆరోపణలతో పాటు పోక్సో చట్టం కింద కేసు నమోదైనట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు యశ్ దయాల్ జట్టుతో చేరబోడని ఆర్సీబీ క్రికెట్ డైరెక్టర్ మో బాబత్ ధ్రువీకరించారు. అయితే అతడు ఆర్సీబీ కాంట్రాక్ట్‌లోనే ఉంటా డని తెలిపాడు.

# ఐపీఎల్ ఫైనల్‌కు బెంగళూరు



ధర్మశాల: ఐపీఎల్ 2026లో రాయల్స్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్‌కు దూసుకెళ్లింది. క్వాలిఫయర్-1లో గుజరాత్ టైటాన్స్‌ను ఆ జట్టు 92 పరుగుల తేడాతో చిత్తుచేసింది. ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 254 పరుగులు చేసింది. బెంగళూరు కెప్టెన్ రజత్ పాటీదార్ విశ్వరూపం ప్రదర్శించాడు. ఆర్సీబీ బ్యాటర్లలో రజత్ పాటీదార్ (99, 33 బంతుల్లో, 5 ఫోర్లు, 9 సిక్స్) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. విరాట్ కోహ్లి (43; 25 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), కృనాల్ పాండ్య (43; 28 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు) రాణించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ 19.3 ఓవర్లలో 162 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో రాహుల్ తెవాతియా (68; 43 బంతుల్లో 8 ఫోర్లు 4 సిక్సులు) టాప్ స్కోరర్. జోస్ బట్లర్ (29) ఫర్వాలేదనిపించాడు. సాయి సుదర్శన్ (14), శుభ్‌మన్ గిల్ (2), నిశాంత్ సింధు (5), వాషింగ్టన్ సుందర్ (8) బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమయ్యారు. ఆర్సీబీ బౌలర్లలో జాకబ్ డఫీ 3, భువనేశ్వర్ కుమార్, రసిఖ్ సలామ్ దార్, కృనాల్ పాండ్య తలో 2, హేజిల్ వుడ్ ఒక వికెట్ తీశారు.

### అసభ్యకరంగా మాట్లాడుతున్నారు..

# ట్రోల్స్‌పై శ్రేయస్ అయ్యర్ సోదరి ఆవేదన



పంజాబ్: ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్ ప్రయాణం లీగ్ స్టేజ్‌లోనే ముగిసింది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో తొలి ఏడు మ్యాచుల్లో వరుస విజయాలు సాధించిన పంజాబ్.. అనూ హ్యంగా గాడి తప్పి టోర్నీ నుంచి ఎలిమినేట్ అయింది. అయితే జట్టు ప్రదర్శనతో పాటు శ్రేయస్ సోదరి శ్రేష్ఠ అయ్యర్ కేకేఆర్‌ను ఉద్దే శించి చేసిన ఓ వీడియో సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాం శమైన సంగతి తెలిసిందే. ఆ వీడియో కారణంగా ఆమె తీవ్ర ట్రోలింగ్‌కు గురైంది. తనపై వస్తోన్న ట్రోల్స్‌ను ఉద్దేశించి శ్రేష్ఠ స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేసింది. 'ఆ వీడియో కేవలం సరదాగా చేసింది. నాకు ఎవ్వరినీ అవమానించాలనే ఉద్దేశం లేదు. ప్రతి క్రికెటర్‌పై నాకు గౌరవం ఉంది. ఎందుకంటే నా సోదరుడు కూడా క్రికెటరే. నేనే చేసిన వీడియోను తప్పుగా అర్థం చేసుకుని ట్రోల్స్ చేస్తున్నారు. అవి ఇప్పుడు హద్దులు దాటాయి. నేను పని చేసే చోటుకు ఫోన్లు చేసి వేధిస్తున్నారు. నా కుటుంబ సభ్యుల ను, స్నేహితులను దూషిస్తున్నారు. ఇది సరైంది కాదు. ఇకనైనా ట్రోలింగ్ ఆపండి' అని శ్రేష్ఠ అయ్యర్ వెల్లడించింది.

#### ఇంతకీ ఏమైందంటే?

లీగ్ స్టేజ్‌లో పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయిన సంగతి తెలిసిందే. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ వచ్చింది. ఈ క్రమంలో శ్రేయస్ అయ్యర్ సోదరి శ్రేష్ఠ.. పంజాబ్ జెర్సీ ధరించి ఓ సరదా వీడియో పోస్ట్ చేసింది. 'పంజా బీల మనసు చాలా గొప్పది.. ఇదిగో అందుకే మీకు ఒక పాయింట్ ఇచ్చేశాం..' అంటూ ఆ వీడియోలో కేకేఆర్‌ను ఉద్దేశించి సరదాగా ట్రోల్ చేసింది. ఆ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే కొందరు దీనిని తప్పుగా అర్థం చేసుకుని ఆమెపై విమర్శలు చేశారు. పరిస్థితి తీవ్రంగా మారడంతో ఆ వీడియోను శ్రేష్ఠ తొలగించింది. అయినప్పటికీ ట్రోలింగ్ ఆపకపో వడంతో తాజాగా స్పందించింది.

# కోహ్లీ-ట్రావిస్ మధ్య వివాదంలో మూడో వ్యక్తి!



బెంగళూరు: స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, ట్రావిస్ హెడ్ మధ్య మైదానంలో చెలరేగిన వివాదం రోజురోజుకీ కొత్త మలు పులు తీసుకుంటోంది. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ సందర్భంగా సరదాగా మొదలైన ఈ వివాదం, ఆట ముగిసిన తర్వాత హెడ్‌తో కరచాలనం చేయడానికి కోహ్లీ నిరాకరించడంతో ఒక్కసారిగా ముదిరింది. పలువురు అభిమానులు హెడ్ భార్య జెస్సికాను ఈ వివాదంలోకి లాగి ఆమెను ట్రోల్ చేయడంతో వివాదం మరింత పెద్దదైంది. కోహ్లీ, హెడ్ వివాదంలో తాజాగా మరో వ్యక్తి చిక్కుకున్నాడు. కొందరు అభిమానులు ఆస్ట్రేలియా క్రికెటర్ ట్రావిస్ హెడ్‌కు అమెరికన్ రాపర్ ట్రావిస్ స్కాట్‌కు మధ్య తేడా తెలియక కన్ఫ్యూజ్ అయ్యారు. దీంతో వాళ్లు పొరపాటున హెడ్ అనుకుని రాపర్ ట్రావిస్ స్కాట్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌కు వెళ్లి ఆయన ఫొటోల కింద కోపంతో నెగిటివ్ కామెంట్లు పెట్టడం ప్రారంభిం చారు. ఆ పోస్ట్‌లు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. 'కోహ్లీ, హెడ్ గొడవ పడితే మధ్యలో నేనేం చేశాను' అని ట్రావిస్ స్కాట్ ఫీల్ అవుతున్నట్లు అతడి ఫొటోలు కూడా నెట్టింట వైరల్ అవుతున్నాయి.

#### హెడ్ సతీమణి ఆవేదన

మరోవైపు హెడ్ సతీమణి జెస్సికా ఈ వేధింపులపై స్పందిస్తూ తన బాధను పంచుకుంది. కోహ్లీకి తన భర్తకు గొడవ జరిగితే మధ్యలో తనను టార్గెట్ చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసిం ది. గతంలో వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్‌లో రోహిత్ శర్మను ఔట్ చేయడానికి ట్రావిస్ హెడ్ అద్భుతమైన క్యాచ్ పట్టినప్పుడు కూడా జెస్సికా ఇలాంటి దుర్భాషలనే ఎదుర్కొన్నారు. ఇప్పుడు జరు గుతున్న వివాదం ఆమెకు ఆ చేదు జ్ఞాపకాలను మళ్లీ గుర్తుచేసిం దని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం తాము బాగానే ఉన్నప్పటికీ సోషల్ మీడియా మొత్తం చెడు వ్యాఖ్యలతో నిండిపోయిందని, తననే కాకుండా తన స్నేహితుల కుటుంబాలను కూడా వేధిస్తున్నారని జెస్సికా ఆస్ట్రేలియన్ మీడియా సంస్థ 'ది అడ్వర్టైజర్'తో చెప్పింది. క్రీడల్లో కోపతాపాలు సహజమే అయి నప్పటికీ ఆటగాళ్లకు కూడా కుటుంబాలు ఉంటాయని గుర్తుంచు కోవాలని జెస్సికా తెలిపింది. ప్రతీ ఆటలోనూ ప్లేయర్స్ మానసిక ఆరోగ్యానికి ఒకరికొకరు ఇచ్చుకునే గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వా లని కోరింది. అలాగే ఫ్యాన్స్ కూడా ఆటగాళ్ల విషయంలో పాజిటీవ్‌గా ఉండి మంచి మద్దతు ఇవ్వాలని పేర్కొంది.



# ఇన్‌స్టాలో పోస్టులు డిలీట్ చేసిన అర్ష్‌దీప్ సింగ్!

పంజాబ్: ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్ అనూహ్యంగా టోర్నీ నుంచి ఎలిమినేట్ అయింది. ఈ క్రమంలో పంజాబ్ స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌కు సంబంధించిన ఓ వార్త తీవ్ర చర్చనీ యాంశంగా మారింది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే అతడు.. తాజాగా ఓ నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్ 2026 నుంచి పంజాబ్ కింగ్స్ నిష్క్రమించిన తర్వాత.. ఇన్‌స్టా గ్రామ్‌లో అర్ష్‌దీప్ సింగ్ అనేక పోస్టులు తొలగించినట్లు తెలుస్తోం ది. ప్రస్తుతం అతడి ఖాతాలో 44 పోస్టులు మాత్రమే ఉన్నాయి. విరాట్ కోహ్లీతో చేసిన రీల్ కూడా అతడి ప్రొఫైల్‌లో కనపడక పోవడంతో.. అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

చైతన్య రథం
సినిమా
బుధవారం 27 మే 2026 IX

# డిప్యూటీ సీఎంతో నిర్మాతల భేటీ



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవనకల్యాణ్‌ను తెలుగు సినీ నిర్మాతలు కలిశారు. రాజమహేంద్రవరం పర్యటనలో ఉన్న ఆయనతో సినీ నిర్మాతలు రవిశంకర్, సతీశ్, నాగవంశీ, సాహు గారపాటి తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పవన్ దృష్టికి తీసుకొచ్చారు.ముఖ్యంగా సింగిల్ స్క్రీన్ థియేటర్లు నష్టాల్లో నడుస్తున్నాయని, వాటి యజమానుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. మల్టీప్లెక్స్ తరహాలోనే వచ్చిన లాభాల్లో నిర్మాతల నుంచి కొంతపర్సంటేజీ ఇస్తే, థియేటర్లు నిలదొక్కుకుంటాయన్నారు. ప్రభుత్వ పరంగా చొరవ తీసుకుని ఒక నిర్దిష్టమైన పాలసీని రూపొందించాలని కోరారు. గత కొంతకాలంగా థియేటర్ల నిర్వహణ వ్యయం పెరిగిందని, నెల వారీ ఖర్చులు కూడా అధికమయ్యాయని వివరించారు. విద్యుత్ ఛార్జీల్లో రాయితీ ఇవ్వడం ద్వారా థియేటర్ యజమానులపై భారం తగ్గుతుందని పవన్ దృష్టికి తెచ్చారు. నిర్మాతలు చెప్పిన సమస్యలు విన్న డిప్యూటీ సీఎం పవన్ సానుకూలంగా స్పందించారు. సినీరంగ సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని అభయమిచ్చారు. నిర్మాతలు చేసిన ప్రతిపాదనలను పరిశీలించాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ను ఆదేశించారు.

# కథ మూలాలతో కనెక్టైవున్నా..



టాలీవుడ్ టాలెంటెడ్ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ఇప్పుడు పాన్ ఇండియా లెవెల్లో సంగీతం అందిస్తూ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఒక్క సంగీత దర్శకునిగానే కాకుండా సినిమా హీరోగానూ తాను ఇప్పుడు ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. బలగం దర్శకుడు వేణు యెల్దండితో చేస్తున్న విలేజ్, డివోషనల్ డ్రామా'ఎల్లమ్మ' సినిమాతో దేవిశ్రీ ప్రసాద్ వెండితెరకు హీరోగా పరిచయం కాబోతున్నారు. అయితే అనేక డిస్కషన్స్‌తో హీరోగా మారాలని డిసైడ్ అయ్యిన దేవిశ్రీ ప్రసాద్ అసలు ఎల్లమ్మ అనే సినిమా ఎందుకు ఓకే చేశారు అనేది బలమైన కారణం ఇప్పుడు రివీల్ చేశారు. తనతండ్రి సత్యమూర్తి పుట్టిన ఊరు వెదురుపాక. అక్కడి మూలాలు, సంస్కృతులు కారణంగానే ఎల్లమ్మ అనే సినిమాకి ఎస్ చెప్పడానికి ప్రధాన కారణం అని రివీల్ చేశారు. ఇక దీనిపై రిలీజ్ చేసిన ఇంట్రెస్టింగ్ గ్లింప్స్ కూడా ఇప్పుడు అదిరింది. ఇక ఈ సాలిడ్ సబ్జెక్టులో తాను హీరోగా నటిస్తుండడమే కాకుండా సంగీతం కూడా అందిస్తున్నారు. అలాగే దిల్ రాజు ఈ సినిమాని నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# మా అమ్మకు అంకితం!

తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్న యువనటి శ్రీ గౌరి ప్రియ మరోసారి వార్తల్లో నిలిచింది. వరుసగా విభిన్న పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ తెలుగమ్మాయి ప్రస్తుతం హీరో కిరణ్ అబ్బవరంతో కలిసి 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రంలో నటిస్తోంది. తాజాగా ఈ సినిమానుంచి విడుదలైన 'వదలనే' పాట లాంచ్ ఈవెంట్‌లో శ్రీ గౌరి ప్రియ చేసిన వ్యాఖ్యలు అందరినీ భావోద్వేగానికి గురి చేశాయి. హైదరాబాద్‌లో సోమవారం రాత్రి నిర్వహించిన 'వదలనే' సాంగ్ లాంఛ్ ఈవెంట్లో చిత్ర బృందం పాల్గొంది. కార్యక్రమంలో యాంకర్ స్రవంతి చొక్కారపు అక్కడికి వచ్చిన నటీనటులను ఒక ఆసక్తికరమైన ప్రశ్న అడిగింది. "ఈ పాటలోని లిరిక్స్‌ను ఎవరికి అంకితం చేస్తారు?" అని ప్రశ్నించగా.. శ్రీ గౌరిప్రియ సమాధానమిస్తూ భావోద్వేగానికి లోనైంది. శ్రీ గౌరిప్రియ మాట్లాడుతూ.. "నిజం చెప్పాలంటే మా అమ్మ నన్ను వదిలేసి మూడేళ్లు అయింది. కానీ తను నన్ను అసలు వదల్లేదు. నేను కూడా తనను ఎప్పటికీ వదలను. ఈ విషయం తనకు తెలుసు, నాకు తెలుసు. ఈ పాటలోని లైన్స్‌ను మా అమ్మకే అంకితం చేస్తున్నాను" అని చెప్పింది. ఆమె మాటలు విన్న వెంటనే కార్యక్రమంలో ఉన్నవారు కొద్దిసేపు నిశ్శబ్దంగా మారిపోయారు. సోషల్ మీడియాలో ఈ వీడియో వేగంగా వైరల్ అవుతోంది. అభిమానులు, నెటిజన్లు శ్రీ గౌరి ప్రియ ధైర్యాన్ని ప్రశంసిస్తూ కామెంట్లు చేస్తున్నారు. కాగా, హీరో కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటిస్తున్న 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. సంగీత దర్శకుడు మణిశర్మ స్వరాలు అందిస్తున్నారు.



# ఆయనకోసమైనా 'పెద్ది' చేయాలనుకున్నా



'పెద్ది' డైరెక్టర్ బుచ్చిబాబుపై ప్రశంసలు కురిపించారు బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ. ఆయన కోసమైనా 'పెద్ది' చేయాలని అనుకున్నట్టు చెప్పారు. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కించిన చిత్రం 'పెద్ది'. ఇందులో దివ్యేందు శర్మ కీలకపాత్రలో నటించారు. జూన్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందు కురానుంది. ఈ నేపథ్యంలో ప్రచారంలో భాగంగా దివ్యేందు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. ఈ సినిమా అంగీకరించడానికి కారణం వెల్లడించారు. "నేను ఉత్తరాఖండ్‌లో షూటింగ్‌లో ఉన్నప్పుడు ఈ చిత్ర బృందంనుంచి ఫోన్ వచ్చింది. వీలున్నప్పుడు వస్తాను అని చెప్పా. తర్వాత 'మిమ్మల్ని కలవాలి' అని బుచ్చిబాబు చాలా మెసేజ్‌లు పెట్టారు. దీంతో నేను ఆ షూట్ మధ్యలోనే ఆపేసి ఎంతోసేపు ప్రయాణించి చాలా కష్టపడి అక్కడినుంచి ఇక్కడికి వచ్చాను. బుచ్చిబాబును చూసి ఆశ్చర్యపోయాను. ఎంతో ప్రేమతో వ్యవహరించారు. కళకు ఎంత గౌరవం ఇస్తారో చూశాను. నా పాత్రను వివరించేటప్పుడే నిర్ణయించుకున్నా. ఈ సినిమా ఎలా ఉన్నా బుచ్చిబాబు కోసం చేయాలి అని. వెంటనే ఓకే చేశా. ఆయన నన్ను అంత ప్రభావితం చేశారు" అని దివ్యేందు పేర్కొన్నారు. ఇక పెద్ది కథ గురించి మాట్లాడుతూ.. "స్టోరీ చూసి షాక్ అయ్యాను. ఎంత గొప్పగా రాశారో అనుకున్నా. ఎన్నో ట్విస్టు, గొప్ప గొప్ప పాత్రలున్నాయి. గుర్తింపు కోసం ఎంత యుద్ధమైనా చేయొచ్చని ఈ సినిమా చూశాక అర్థం అవుతుంది. 'పెద్ది' తన గుర్తింపు కోసం ఎంతో పోరాడతాడు. ఆ అంశం నాకు చాలా నచ్చింది" అని చెప్పారు.

# చాముండేశ్వరిని దర్శించుకున్న రణ్‌వీర్

ఓ అవార్డుల వేడుకలో బాలీవుడ్ రణ్‌వీర్ సింగ్ 'కాంతార'లోని పంజుర్లి హావభావాలను ప్రదర్శించడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. కర్ణాటక హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఇప్పటికే పశ్చాత్తాపం వ్యక్తం చేసిన ఆయన.. తాజాగా మైసూరులోని చాముండేశ్వరి దేవి ఆలయాన్ని మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం అక్కడ పూజలు నిర్వహించారు. 'డాన్-3' విషయంలో 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్' తనపై బ్యాన్ విధించిన మరుసటి రోజు రణ్వీర్ ఈ ఆలయాన్ని సందర్శించడం గమనార్హం. గోవాలో గతేడాది జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా వేడుకలో రణ్‌వీర్ ఇమిటేట్ చేశారు. దీనిపై వివాదం తలెత్తిన సమయంలోనే.. సోషల్ మీడియా వేదికగా కన్నడిగులకు క్షమాపణలు చెప్పారు. అయితే, ఆయన క్షమాపణల్లో నిజాయతీ లేదంటూ ఓ న్యాయవాది కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 'కాంతార'లోని పంజుర్లి, గులిగ వ్యక్తీకరణలను రణ్‌వీర్ అసభ్య రీతిలో అనుకరించారని, చాముండి అమ్మవారిని భూతంగా పేర్కొన్నారంటూ ఆరోపించారు. మరోవైపు, తనపై నమోదైన ఎస్ఆర్‌ను కొట్టివేయాలంటూ రణ్‌వీర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఎవరినీ బాధపెట్టాలని అలా చేయలేదంటూ బేషరతుగా క్షమాపణలు చెప్పారు. ఆయన క్షమాపణలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం.. దానికి ప్రాయశ్చిత్తంగా నాలుగు వారాల్లోగా మైసూరు చాముండేశ్వరి దేవిని దర్శించుకోవాలని ఆదేశించింది. గడువు పూర్తయ్యే సమయంలో రణ్‌వీర్ ఆలయాన్ని సందర్శించారు.



### 'డాన్-3'.. బ్యాన్ ఎందుకు..?

'డాన్-3' నుంచి వైదొలిగినందుకు రణ్‌వీర్ సింగ్‌పై నిషేధం విధించినట్లు ఎఫ్‌డబ్ల్యూఐసీఈ సోమవారం ప్రకటించింది. రణ్‌వీర్ చర్చలకు సహకరించలేదని, నిర్మాతలు నష్టపోయిన రూ.45 కోట్ల ప్రీ ప్రొడక్షన్ నష్టపరిహారం విషయంలో నిర్మాణ సంస్థతో ఉన్న వివాదాన్ని పరిష్కరించుకునే వరకూ ఆయనతో కలిసి పనిచేయవద్దని పరిశ్రమని ఆదేశిస్తూ ప్రకటన జారీ చేసింది.

# ఈ సక్సెస్ ఊహించలేదు

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కెరీర్‌లో సూపర్ హిట్‌గా నిలిచిన చిత్రం 'కరుప్పు' బాక్సాఫీస్ వద్ద సంచలన రికార్డులు సృష్టిస్తోంది. సూర్య, త్రిష ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రానికి ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించగా, విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులనుంచి భారీ స్పందన లభించింది. మే 15న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ యాక్షన్-ఎమోషనల్ డ్రామా ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వసూళ్ల పరంగా దూసుకుపోతోంది. ఇప్పటికే భారీ కలెక్షన్లు నమోదు చేసిన ఈ సినిమా ఇప్పుడు రూ.300 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టే దిశగా పరుగులు పెడుతోంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించి తమ ఆనందాన్ని అభిమానులతో పంచుకుంది. సక్సెస్ మీట్‌లో మాట్లాడిన హీరో సూర్య.. ఈ ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు.



దర్శకుడు ఆర్జే బాలాజీ చెప్పిన కథ తనను మొదటి వినిపించిన క్షణంనుంచే ఆకట్టుకుందని అన్నారు. ఆర్జే బాలాజీ విజన్‌పై నాకు పూర్తినమ్మకం వచ్చింది. ఆయన కథ చెప్పిన గంటలోపే నేను ఈ సినిమాకు ఓకే చెప్పాను. ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైన మొదటి రోజునుంచే అన్నీ చాలా పాజిటివ్‌గా జరిగాయి. సినిమా మంచి విజయం సాధిస్తుందని అనుకున్నాం. కానీ ఇంత పెద్దస్థాయిలో ప్రేక్షకులు ఆదరిస్తారని మాత్రం ఊహించలేదు అంటూ సూర్య ఆనందం వ్యక్తం చేశారు. ఈ సక్సెస్ ఈవెంట్‌లో అభిమానులు ఎక్కువగా ఎదురు చూసిన అంశం 'కరుప్పు' సీక్వెల్ గురించే. ఇప్పటికే సోషల్ మీడియా లో రెండో భాగం వస్తుందా? అనే చర్చలు జరుగుతున్న వేళ సూర్య చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. సీక్వెల్ గురించి ప్రశ్నించగా సూర్య నవ్వుతూ.. "రెండోభాగం రావాలని నేను కూడా అభిమానుల్లాగే ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. దీనికి సంబంధించిన అప్‌డేట్స్ త్వరలోనే వస్తాయి" అని చెప్పడంతో అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది.




# అప్పలసూరి.. అలా అంకితమయ్యాడు

రామ్‌చరణ్ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం పెద్ది ఇప్పుడు గ్రాండ్ రిలీజ్‌కి రానుంది. అయితే సినిమాలో దర్శకుడు బుచ్చిబాబు సానా సాలిడ్ తారాగణం ఎంచుకుని అందరినీ ఆశ్చర్యపరిచిన సంగతి తెలిసిందే. విజయనగరం మాండలికంలో ప్లాన్ చేసుకున్న ఈ సాలిడ్ సబ్జెక్టులో ఒక్కొక్కరికి ఒకో పవర్ఫుల్ పాత్రని బుచ్చిబాబు డిజైన్ చేశారు. అయితే వారిలో నటుడు జగపతి బాబు పోషించిన అప్పలసూరి కూడా ఒకటి. షాకింగ్ మేకోవర్ సినిమాలో పవర్ఫుల్‌గా కనిపిస్తున్న ఈ పాత్ర పెద్దికి అంకితం అయ్యిపోయింది అని జగపతి బాబు ఇంట్రెస్టింగ్ పోస్ట్ చేశారు. ఈ సినిమాకి తన డబ్బింగ్ పనులు పూర్తి చేస్తున్నట్టుగా డబ్బింగ్ స్టూడియో నుంచి దర్శకుడు బుచ్చిబాబు సానా పర్యవేక్షణలో సాగిన వీడియోని పోస్ట్ చేసి ఇంట్రెస్టింగ్ లీక్ అందించారు. దీనితో తన వీడియో పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందించగా వృద్ధి సినిమాస్ నిర్మాణం వహించారు. అలాగే ఈ జూన్ 4న పాన్ ఇండియా లెవెల్లో సినిమా విడుదల కాబోతుంది.